
కుప్పం నియోజకవర్గానికి
కృష్ణా జలాలు..
అనంత వెంకటరెడ్డి హంద్రీ-నీవా సుజల స్రవంతిలో భాగంగా రూ. 560.29 కోట్ల వ్యయంతో చేపట్టిన కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేసి, కుప్పం నియోజకవర్గానికి నేడు చిత్తూరు జిల్లా రాజుపేట వద్ద కృష్ణా జలాలు విడుదల చేసి, గుండుశెట్టిపల్లె వద్ద బహిరంగ సభలో పాల్గొననున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM




కుప్పం నియోజకవర్గానికి
కృష్ణా జలాలు..
ఈ 57 నెలల్లో కుప్పం నియోజకవర్గంలోని లబ్ధిదారులకు (ఒక్కొక్కరు ఒకటికన్నా ఎక్కువ పథకాల ద్వారా లబ్ధి పొందిన నేపథ్యంలో) డీబీటీ ద్వారా రూ. 1,400 కోట్లు.. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ. 1,889 కోట్ల లబ్ధి అందించిన జగనన్న ప్రభుత్వం..



విశాఖపట్నం : fb.com/vaartha

Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 26 పేజీలు: 16 వెల: 6.50



తాగు, సాగునీటి కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కుప్పం ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ...
కరువు తాండవమాడిన కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలను తరలిస్తానన్న మాట నిలబెట్టుకుంటూ..



# కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు..

కుప్పం నియోజకవర్గంలోని 110 మైనర్ ఇరిగేషన్ చెరువుల ద్వారా 6,300ఎకరాల ఆయకట్టుకు సాగునీరు, కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని 4.02 లక్షల జనాభాకు తాగు నీరు అందిస్తూ.. అనంత వెంకటరెడ్డి హంద్రీ-నీవా సుజల స్రవంతిలో భాగంగా రూ. 560.29 కోట్ల వ్యయంతో చేపట్టిన కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేసి, కుప్పం నియోజకవర్గానికి నేడు చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం రాజుపేట వద్ద కృష్ణా జలాలు విడుదల చేసి, శాంతిపురం మండలం గుండుశెట్టిపల్లె వద్ద బహిరంగ సభలో పాల్గొననున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

## కుప్పం బ్రాంచ్ కెనాల్ ప్రత్యేకతలు

- పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 207.80 కి.మీ వద్ద (చిత్తూరు జిల్లా పెద్ద పంజాణీ మండలం అప్పినపల్లె చెరువు వద్ద) కుప్పం బ్రాంచ్ కెనాల్ ప్రారంభం..
- నీటి సామర్థ్యం : 6.130 క్యూమెక్స్ (216 క్యూసెక్కులు)
- కాలువ పొడవు : 123.641 కి.మీ
- వ్యయం : రూ. 560.29 కోట్లు
- కట్టడాలు : 330
- లిఫ్ట్ లు : 3
- ఆయకట్టు : 110 చెరువుల క్రింద 6,300 ఎకరాలు
- త్రాగునీరు : పలమనేరు, కుప్పం నియోజకవర్గాలకు చెందిన 4.02 లక్షల మంది ప్రజలకు..

## 'కుప్పం' అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు

- కుప్పంకు మున్సిపాలిటీ హెూదా.. రెవెన్యూ డివిజన్, పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు..
- రూ. 66 కోట్లతో కుప్పం మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు..
- నియోజకవర్గంలోని 4 మండలాల అభివృద్ధికి మరో రూ.100 కోట్లు మంజూరు..
- కుప్పం జలప్రదాయిని పాలారు ప్రాజెక్టులో భాగంగా రూ. 215 కోట్ల వ్యయంతో 0.6 టిఎంసి సామర్థ్యం గల రిజర్వాయర్ నిర్మాణానికి పరిపాలనా అనుమతుల మంజూరు..
- శాంతిపురం మండలం మాదనపల్లె వద్ద, గుడిపల్లె మండలం యామిగానిపల్లె వద్ద రూ.535 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రెండు జలాశయాలకు పరిపాలన అనుమతుల మంజూరు
- కుప్పం పట్టణంలో ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్, కుప్పం నియోజకవర్గంలో మరో 2 విద్యుత్ సబ్‌స్టేషన్ల నిర్మాణం పూర్తి..
- "వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూరక్ష" ద్వారా ఇప్పటివరకు 104 గ్రామాల్లోని 53,718 ఎకరాల్లో రీసర్వే చేపట్టి 16,676 మంది లబ్ధిదారులకు భూహక్కు పత్రాలు జారీ..


ఈ 57 నెలల్లో కుప్పం నియోజకవర్గంలోని లబ్ధిదారులకు (ఒక్కొక్కరు ఒకటికన్నా ఎక్కువ పథకాల ద్వారా లబ్ధి పొందిన నేపథ్యంలో) డీబీటీ ద్వారా రూ. 1,400 కోట్లు.. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ. 1,889 కోట్ల లబ్ధి అందించిన జగనన్న ప్రభుత్వం..


## కుప్పం నియోజకవర్గం పరిధిలో వివిధ సంక్షేమ పథకాల అమలులో తేడా గమనించండి

| పథకం పేరు | లబ్ధి పొందిన విధానం | గత 5 ఏళ్ల పాలనలో (2014-2018) | ప్రస్తుత పాలనలో (2019 - నేటి వరకు) |
|---|---|---|---|
| జగనన్న అమ్మఒడి | లబ్ధిదారులు | లేదు | 35,951 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | | 154.93 Cr |
| వైఎస్సార్ చేయూత | లబ్ధిదారులు | లేదు | 19,921 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | | 84.96 Cr |
| వైఎస్సార్ ఆసరా | లబ్ధిదారులు | లేదు | 44,888 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | | 171.69 Cr |
| ఆరోగ్యశ్రీ | లబ్ధిదారులు | 7,002 | 33,795 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | 28,20,00,000 | 76,99,00,000 |
| ఆరోగ్య ఆసరా | లబ్ధిదారులు | లేదు | 21,286 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | | 9,98,00,000 |
| పెన్షన్లు | లబ్ధిదారులు | 31,252 | 38,162 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | 203.01 Cr | 507.40 Cr |
| సున్నావడ్డీ (మహిళలు) | లబ్ధిదారులు | 29,355 | 59,662 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | 15,49,00,000 | 30,30,00,000 |
| ఇళ్లు | మంజూరు చేసిన ఇళ్లు | 3,547 | 7898 |
| | పూర్తయిన ఇళ్లు | 2,968 | 4,871 |
| ఇళ్ల పట్టాలు | మంజూరైన ఇళ్లపట్టాలు | సున్నా | 14,898 (మరో 15,000 త్వరలో ) |
| సంపూర్ణ పోషణ | నమోదు చేసుకున్న తల్లులు | 10,156 | 21,020 |
| | నమోదు చేసుకున్న పిల్లలు | 24,367 | 58,541 |
| | చేసిన వ్యయం | 3,51,00,000 | 7,94,00,000 |
| రైతు భరోసా-PM Kisan | లబ్ధిదారులు | లేదు | 39,168 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | | 1,41,22,17,000 |
| విద్యా దీవెన | లబ్ధిదారులు | 8,459 | 12,093 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | 27,87,15,417 | 41,12,04,004 |
| వసతి దీవెన | లబ్ధిదారులు | 7,384 | 11,504 |
| | లబ్ధి మొత్తం (రూ.లలో) | 5,84,68,646 | 20,20,38,691 |



## కుప్పం బ్రాంచ్ కెనాల్ రూట్ మ్యాప్




శ్రీ. అంబటి రాంబాబు,
జలవనరుల శాఖామాత్యులు

గమనిక : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి " కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు" విడుదల చేసే కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా రాజుపేట వద్ద 26 ఫిబ్రవరి, 2024 నాడు ఉదయం 10 గంటలకు ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు ..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

26-2pg2exHMNWJQE.qxd:26-2pg2exHMNWJQE.qxd 1/1/02 6:12 AM Page 1





గుజరాత్‌లోని ద్వారకా ద్వీపాన్ని కలుపుతూ నిర్మించిన సుదర్శన్ సేతును ఆదివారం ప్రధాని మోదీ ప్రారంభించిన దృశ్యం

# ద్వారకలో ప్రధాని ప్రత్యేక పూజలు

>> (ద్వా)రంలో ప్రధాని మోదీ మరోసారి డైవింగ్ చేశారు. ఆయన ఆదివారం హిందువుల పురాతన ఆధ్యాత్మిక నగరమైన ద్వారక వద్ద ప్రార్థనలు నిర్వహించారు. ఇందుకోసం ఆయన స్కూబా డైవింగ్ ద్వారా సముద్రజలాల్లోకి వెళ్లారు. ఒకప్పుడు శ్రీకృష్ణుడు ఈ నగరాన్ని పాలించినట్లు హిందువులు బలంగా విశ్వసిస్తారు. బెట్‌ద్వారకా ద్వీపంవద్ద ప్రధాని మోదీ ఆదివారం స్కూబా డైవింగ్ చేశారు. ఇందుకు అవసరమైన పరికరాలను ధరించారు. అనంతరం నీటిలోకి దిగి పురాతన నగరం అవశేషాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తన అనుభవాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. 'సముద్ర గర్భాన ఉన్న ద్వారకలో పూజలుచేయడం ఓ దివ్యానుభవం. పురాతన యుగాల్లోని కాలాతీత భక్తిని అనుసంధానమైన అనుభూతిని పొందాను. శ్రీకృష్ణుడు అందరిని ఆశీర్వదించాలి' అని పోస్టులో పేర్కొన్నారు. దీనికి ఆ చిత్రాలను జతచేశారు. ప్రధాని కొన్ని నెలల క్రితం లక్షద్వీప్‌వద్ద స్కూబా డైవింగ్ చేసిన విషయం విదితమే. భారతీలోని సప్త మోక్షదాయక నగరాల్లో ద్వారక ఒకటిగా సంప్రదాయం చెబుతోంది. పశ్చిమ సముద్ర తీరంలో సౌరాష్ట్ర (నేటి గుజరాత్)లో ద్వారకా పట్టణం ఉంది. దాన్ని 'ద్వారావతి' అనే పేరుతోనూ వ్యవహరించేవారు. అనేక ద్వారాలు ఉండటం వల్ల ఈ పేర్లు వచ్చాయని భావిస్తున్నారు. ద్వారకలో నందన, చైత్రరథ, మిశ్రక, వైభ్రాజ అనే నాలుగు ఉద్యానవనాలుండేవి. వైష్ణవ సంప్రదాయంలోని 108 దివ్య దేశాల్లో ఇది ఒకటి. మహాభారం సభా, శాంతి పర్వాల్లో ద్వారకను గురించి అనేక విషయాల ప్రస్తావన ఉంది. జరాసంధుడు అనే రాక్షసుడి దాడుల నుంచి రక్షణ పొందేందుకు సురక్షితమైన ప్రాంతం కావాలన్న శ్రీకృష్ణుడి కోరికపై విశ్వకర్మ ద్వారకను నిర్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఈ సుందర నగరం అరేబియా సముద్రంలో మునగడంతో భక్తులెవరూ అక్కడికి వెళ్లలేకపోతున్నారు. ఈ ప్రాచీన నగరాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా గుజరాత్ ప్రభుత్వం జలాంతర్గామి సేవలను ప్రారంభించనుంది. ఇందు కోసం ముంబయికి చెందిన ప్రభుత్వరంగ నౌకా సంస్థ మజగావ్ డాక్‌యార్డ్‌తో ఇటీవలే ఒప్పందం కుదుర్చుకుంది. ఈ జలాంతర్గామికి 24 మంది యాత్రికులను తీసుకెళ్లే సామర్థ్యం ఉంది. పర్యాటకులతోపాటు ఇద్దరు పైలట్లు, ఇద్దరు డైవర్లు, టెక్నీషియన్, గైడ్ కూడాఉంటారు. ఇది భక్తులను అరేబియా సముద్రంలో 300 అడుగుల దిగువకుతీసుకెళ్తుంది. అక్కడినుంచి పురాతననగర శిథిలాలతోపాటు అరుదైన సముద్రజీవాలను చూడొచ్చు.

**దేశంలోనే అత్యంత పొడవైన తీగలవంతెన ప్రారంభం**

దేశంలోనే అత్యంత పొడవయిన తీగల వంతెనను ప్రధాని నరేంద్రమోదీ గుజరాత్‌లోని ద్వారకలో ప్రారంభించారు. 2.3 కిలోమీటర్ల పొడవున్న దీనికి సుదర్శన్‌సేతు అని పేరు పెట్టారు. ఇది ఓఖా ప్రాంతాన్ని బెట్ ద్వారకతో అనుసంధానిస్తుంది. ద్వారకాధీశ్ ఆలయ సందర్శనకు వచ్చే యాత్రికులకు ఇది చాలాప్రయోజనకరంగా ఉంటుంది. మొత్తం 979 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు. మొత్తం 27.20 మీటర్ల వెడల్పుతో నాలుగు వరుసల్లో నిర్మించిన ఈ బ్రిడ్జిపై 2.5 మీటర్ల వెడల్పు ఉన్న ఫుట్‌పాత్‌కూడా ఉంది. దీనిపై రెండు వైపులా భగవద్గీత శ్లోకాలు, శ్రీకృష్ణుడి చిత్రాలు ఉంచారు. ఈ వంతెనపై పలుచోట్ల సోలార్ ప్యానెళ్లు ఏర్పాటుచేసి ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తిచేయనున్నారు.




ఆదివారం మంగళగిరిలో 'ఎయిమ్స్'ను వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్ జ్యోతిప్రజ్వలన చేస్తున్న చిత్రం

# మంగళగిరి ఎయిమ్స్ జాతికి అంకితం

## వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోదీ, హాజరైన గవర్నర్ నజీర్

**అమరావతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) మంగళగిరిలో ఆదివారం సాయంత్రం ప్రధాని మోదీ రాజ్‌కోట్ నుంచి వర్చువల్‌గా జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనులు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్, రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యాశాఖ మంత్రి విడదల రజనీ, వైద్యఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సిఎస్ ఎం.టి. కృష్ణబాబు, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహం, సిఎం రమేష్, పార్లమెంట్ సభ్యులు సత్యవతి, ఎయిమ్స్ డైరెక్టర్, సిఇఒ డాక్టర్ మధుబానందకర్, భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. మంగళగిరిలో 183.11 ఎకరాల్లో 960 పడకలు, అనుబంధ, 125 సీట్ల వైద్య కళాశాలతో ఏర్పాటు చేసిన ఎయిమ్స్‌ను ప్రధాని నరేంద్ర మోడీ రాజ్‌కోట్ నుంచి వర్చువల్‌గా జాతికి అంకితం చేస్తూ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.. దీంతోపాటు ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్‌హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌లో భాగంగా రాష్ట్రంలో కడప, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ నెల్లూరు, ఎసిఎస్సార్ గవర్నమెంట్ మెడికల్‌కాలేజీ, శ్రీకాకుళం, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, తిరుపతి, శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజీ, రాజమహేంద్రవరం (తూర్పుగోదావరి జిల్లా) గవర్నమెంట్ మెడికల్ కాలేజీ, కర్నూలు, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ విజయనగరం, గవర్నమెంట్ మెడికల్ కాలేజీ తెనాలి (గుంటూరుజిల్లా), జిల్లా ఆసుపత్రి హిందూపూర్ (శ్రీ సత్యసాయి జిల్లా) ఆసుపత్రుల్లో 9 క్రిటికల్ కేర్ బ్లాకుల నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాలు, పెదవాల్తేరు (విశాఖపట్నం)లోని స్టేట్ ఫుడ్ ల్యాబ్ క్యాంపస్‌లో నిర్మించిన మైక్రో బయాలజీ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్, నాలుగు మొబైల్ ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌ల ప్రారంభోత్సవ శిలాఫలకాలను ప్రధానిమోదీ వర్చువల్‌గా ఆవిష్కరించారు.

# లారీని ఢీకొన్న స్కార్పియో

## మదనపల్లె-బెంగళూరు జాతీయ రహదారిపై ఘోరప్రమాదం



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనం

**మదనపల్లెటౌన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** మదనపల్లె - బెంగళూరు జాతీయ రహదారిపై ఘోరరోడ్డు ప్రమాదం జరిగింది. జాతీయ రహదారి రక్తంతో తడిసిన విషాదకర సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. స్కార్పియో వాహనం లారీని ఢీకొట్టడంతో పాటు, నడిచి వెళ్తున్న ఇద్దరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో మదనపల్లె పట్టణం చెందిన తిలక్ (19), శ్రీనాథ్ (25), విక్రమ్ (30), బార్ల పల్లికి చెందిన చంద్ర (50), సుబ్రమణ్యం ఆచారి (60)లు దుర్మరణం చెందగా, వరుణ్‌కుమార్ (25), మహేష్ (39), హరీష్ (30)లు గాయపడ్డారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మదనపల్లె పట్టణం జగన్‌కాలనీకి చెందిన మల్లికార్జున, భార్యమ్మ దంపతుల కుమారుడు తిలక్ డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. తట్టివారిపల్లికి చెందిన శ్రీనాథ్ ఉద్యోగి వెళ్లటంకోసం శిక్షణలో వుండగా, లేట్ చలపతి కుమారుడు విక్రమ్ అమెరికా ఉద్యోగం చేస్తూ ఇటీవలే వెకేషన్ పిరియడ్‌లో మదనపల్లెకు విచ్చేశాడు. మరో వారం రోజుల్లో విక్రమ్ తిరిగి అమెరికాకు వెళ్లాల్సి వుంది. ఈ ముగ్గురు పట్టణంకు చెందిన వరుణ్‌కుమార్, మహేష్, హరీష్‌లతో కలిసి స్కార్పియోలో బార్లపల్లికి వెళ్లి తిరిగి మదనపల్లెకు వస్తుండగా, బార్లపల్లె సమీపంలోనే లారీనిఢీకొంది. అదే సమయంలో పొలంపిక్కయిందుకుకుని ఇంటికి నడిచి వెళ్తున్న చంద్ర, సుబ్రమణ్యం ఆచారిలను కూడా ఈ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో తిలక్, శ్రీనాథ్, విక్రమ్‌లతోపాటు, నడిచివెళ్తున్న రైతులు చంద్ర, సుబ్రమణ్యం ఆచారిలు అక్కడి కక్కడే మృతి చెందగా, మహేష్, హరీష్, వరుణ్‌కుమార్‌లు గాయపడ్డారు. గాయ పడిన వీరిని 108 వాహనంలో మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించగా, వీరిలో మహేష్, హరీష్‌ల పరిస్థితి విషమంగా వుండని వైద్యులు తిరుపతి రెఫర్ చేశారు. సంఘటనా జరిగిన విషయం తెలుసుకున్న తాలుకా సిఐ ఎన్.శేఖర్ సిబ్బందితో సంఘటనాస్థలంకు చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను శవపరీక్షల నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

**రోడ్డుపై ధర్నా నిర్వహించిన బార్లపల్లి గ్రామస్తులు...**

నడిచి వెళ్తున్న ఇద్దరు రైతులు చంద్ర, సుబ్రమణ్యం ఆచారిలో రోడ్డు ప్రమాదంలో చనిపోవటంతో ఆ గ్రామ ప్రజలు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడపటంతోనే తమ గ్రామస్తులు చనిపోయారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వహిస్తుండటంతోనే వాహనదారులు కల్లాలకొద్దు సరిహద్దులో మద్యంసేవించి వస్తున్నారన్నారు. పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించని కేసులు పెడితే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదన్నారు. ఇకపై రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని పోలీసులు హామీ ఇవ్వటంతో వారు ధర్నా విరమించారు.

# గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతం

## 889 పోస్టులకు 4.43 లక్షలమంది హాజరు: చైర్మన్ గౌతం సవాంగ్



**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిసాయి.889 గ్రూప్-2 పోస్టులకు ఈపరీక్షలు జరిగాయి.రాష్ట్ర వ్యాప్తంగా 1327 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. ఉదయం 10.30గంటలు నుంచి 1గంట వరకు ఎగ్జామ్స్ నిర్వహించారు ఈ పరీక్షా కేంద్రాల్లో కొన్నింటిని ఏపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్‌సవాంగ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 4.63లక్షల మంది ఈ పరీక్షలు రాసారని తెలిపారు.ఈ పరీక్షలు సజావుగా జరిగేందుకు నిరంతర పర్యవేక్షణకై 24 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు 450మంది రూట్ అధికారులు,1330 మంది లైజనింగ్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 24వేల 142మంది ఇన్విజిలేటర్లు, మరో 8500 ఇతర సిబ్బందిని ఆయా పరీక్షా కేంద్రాల్లో నియమించడం జరిగిందన్నారు.విస్తృత బందోబస్తు చర్యల్లో భాగంగా 3971 మంది పోలీసు సిబ్బందిని నియమించడంతో పాటు పరీక్షా పత్రాలు, జవాబు పత్రాలు తరలింపు కొరకు డెన్షియల్ మెటీరియల్ నిర్దేశిత ప్రాంతాలకు సురక్షితంగా తరలించేందుకు వీలుగా 900 మంది ఎస్కార్ట్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.ఈ పరీక్షల కారణంగా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని తెలిపారు. చిత్తూరు జిల్లా నకిలీ అడ్మిట్ కార్డుతో వచ్చిన వ్యక్తిని పట్టుకున్నా మన్నారు. నకిలీ హాల్ టిక్కెట్లు తయారుచేసిన వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు. జూన్ లేదా జూలై నెల్లో గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షా ఫలితాలు ఉంచాయన్నారు. మార్చి17న గ్రూప్-1 పరీక్ష ఉంటుందన్నారు. వాయిదా వదంతులు నమ్మకుండా పరీక్షలకు సిద్ధం కావాలన్నారు.

# గ్రామీణ రోడ్ల నిర్మాణం పూర్తి

>> శ్రద్దను పెట్టాలన్నారు.ఈ బీచ్ కారిడర్ ప్రపంచంలోనే అత్యుత్తమైనదిగా నిలవాలన్నారు. విశాఖ నగరం నుంచి బోగాపురం ఎయిర్‌పోర్టుకు వీలైనంత త్వరగా చేరుకోవాలన్నారు.అదే విధంగా ఎయిర్‌పోర్టు నుంచి కుడా నగరానికి వీటైనంత త్వరగా రావాలన్నారు.దీంతో పాటుగా రహదారిని అనుకుని పర్యాటక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయన్నారు.దీని వలన రోడ్డుకు అత్యంత ప్రాధాన్యత పెరుగుతుందన్నారు.ఇప్పుడున్న విమానాశ్రయంలో పౌర విమానాల రాకపోకలపై నిరంతరం ఆంక్షలు ఉంటున్నాయన్నారు. రాత్రి పూట ల్యాండింగ్ కుడా నేవి ఆంక్షలు కారణంగా కష్టం అవుతొందన్నారు. ఇటువంటి నేపథ్యంలో బీచ్ కారిడార్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.108 సర్వీసులు మరింత సమర్ధవంతంగా పని చేయాలన్నారు.ప్రమాదాలకు గురైన వారి ప్రాణాలు కాపాడటం,నిర్ణీత సమయంలో ఆస్పత్రులకు చేర్చడంలో 108 కీలక పాత్రను పోషిస్తోందని అధికారులు సమావేశంలో అధికారులు సీఎం జగన్మోహనరెడ్డికి తెలిపారు. గోల్డెన్ అవర్‌లోగా వారిని ఆస్పత్రులకు చేర్చడంతో చాలా మంది ప్రాణాలు నిలబడుతున్నాయన్నారు. అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా 1190 బ్లాక్‌స్పాట్స్‌ను గుర్తించామన్నారు. ఇందులో 520 స్పాట్స్‌రు రెక్టిపై చేసామన్నారు.ఆర్‌అండ్‌బీ నిర్వహిస్తున్న నేషనల్ హైవేల్లోను 78 బ్లాక్‌స్పాట్స్‌ను రెక్టిపై చేసినట్లు అధికారులు తెలిపారు.రోడ్డు ప్రమాదాలకు అధికారులు పలు కారణాలు సమావేశంలో వెల్లడించారు.

ప్రమాదాలను నివారించేందుకు రోడ్డుపై లేన్‌మార్కింగ్ చాలా స్పష్టంగా ఉండే విధంగా చూడాలన్నారు.బైక్‌లకు ప్రత్యేక లేన్, నాలుగు చక్రాల వాహనాలకు ప్రత్యేక లేన్స్ ఏర్పాటు చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.రోడ్లు పక్కన డాబాల్లో మద్యం అమ్మకాలు జరుగకుండా చూస్తూ ప్రమాదాలు చాలా వరకు తగ్గుతాయన్నారు,ప్రధాన రహదారులు ముఖ్యమైన రోడ్లు పక్కన యాక్సెస్ బారియర్స్ ఉండాలన్నారు,ఈ మేరకు తక్షణం చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో విస్తారంగా పటిష్టంగా రహదారులను నిరి ్మస్తామని సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశించారు,రోడ్‌సెఫ్టీ కౌన్సిల్ (రహదారి భద్రతా మండలి) ద్వారా రహదారి రక్షణ ఏజెన్సీ ఏర్పాటు, ఫండ్ ఏర్పాటుకు సీఎం జగన్ అనుమతిని ఇచా ్చమన్నారు. ప్రతి పార్లమెంటరీ నియోజక వర్గానికి ఒక ఆర్టీసీ ప్రభుత్వ భాగస్వామ్యంతో డ్రైవింగ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సదుపాయాలను ఆర్టీసీ వినియోగించుకోవడంతో పాటుగా, ప్రస్తుతమున్న సిబ్బందికి డ్రైవింగ్‌లో మరిన్ని మెళుకులను ఇవ్వడానికి వినియోగించుకోవచ్చునన్నారు. ట్రామా కేర్ సెంటర్లును కొత్త జిల్లాలకు అనుసంధానంగా ప్రతి జిల్లాలోను ఏర్పాటు చేయాలన్నారు.కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 మెడికల్ కళాశాలల్లో కుడా ట్రామా కేర్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.దీని వలన రోడ్డు ప్రమాద బాధితులకు మేలు జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రోడ్డు నిర్మాణం ఎక ్కవగా జరగాలనే దిశలో ప్రభుత్వ అడుగడుగున చర్యలు చేపట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అభివృద్ధి చెందితే రవాణా వ్యవస్థకు మెరుగుపడుతుందన్నారు. రోడ్డుప్రమాదబాధితులకు చికిత్స కోసం క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అందే విధంగా ఆరోగ్యశ్రీనెట్‌వర్క్ ఆస్పత్రుల జాబితాలోకి ప్రోత్సహం ఇవ్వాలన్నారు. ఐరాడ్ యాప్ వినియోగించుకుని ప్రమాదాలపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలన్నారు.ఈ అప్డేట్స్‌ద్వారా బాధితులకు సహాయం అందాలన్నారు, రోడ్డు ప్రమాద బాధితులకు బీమా పరిహారం దక్కేవిధంగా ప్రత్యేకచర్యలు తీసుకోవాలన్నారు. పిపిపి పద్దతిలో రవాణాశాఖ ద్వారా ఆటోమేటెడ్ ఎఫ్‌సి టెస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖనగరానికి ప్రపంచంలోనే అత్యంత బీచ్ కారిడర్ నిర్మాణంతో గుర్తింపును తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఒక నిర్దిష్ట వ్యవధిలో రహదారులన్నింటిని పూర్తి స్థాయిలో రవాణాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో దశలవారిగా మొత్తంగా రూ.నాలుగువేల కోట్లకు పైగా నిధులను వ్యయం చేస్తూ గ్రామాలో రోడ్లకు మహార్దశను తీసుకుని వచ్చేందుకు చర్యలను నిర్మాణాత్మకంగా ప్రణాళికా యుతంగా అమలు చేస్తోందన్నారు. ఈ క్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని రహదారులను పిఎంజిఎస్‌వై నిధులతో ఆధునీకరిస్తున్నారు. ఇప్పటికే 2,684 కిలోమీటర్లు రోడ్లను ఆధునీకరించిన నేపథ్యంలో మరో 916.22 కిలో మీటర్లు పోడువు రోడ్లును ఆధునీకరించలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి నిధులతో 115 అధ్వాన్నంగా మారినపాత తారురోడ్డును పునిర్మిం చేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆమోదం తెలిపింది.ఈ రోడ్లతో పాటుగా 74 వంతెనలను కుడా నిర్మించేందుకు కార ్యచరణతో ముందుకు వెళ్ళాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

# దేశంలో కరోనా తాజా కేసులు -148

## మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 148 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,29,035కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,94,660 మంది కోలుకోగా 897 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,478కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 26-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
విదియ రా.11.17, ఉత్తర తె.4.30
వ.ఉ.9.31-11.20, దు.మ.12.52-1.39
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.6.00-7.00
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మనస్సును ప్రశాంతంగా ఉంచుకొనడానికి ప్రయత్నిస్తారు. రాజకీయంగా అనుకూలం.

**వృషభం :** మిత్రులు లేక బంధువులకు కొంత ధనాన్ని ఋణంగా ఇస్తారు. సభలలో పాల్గొంటారు.

**మిథునం :** కోర్టు వ్యవహారాలు మీకు అనుకూలంగా పరిణమించే సూచనలున్నాయి.

**కర్కాటకం :** సొంతవర్గాన్ని బలోపేతం చేసుకునే చర్యలను ముమ్మరం చేస్తారు.

**సింహం :** నిష్కారణమైన కలహాలను పరిష్కరించుకొనడానికి మౌనమే శరణ్యం.

**కన్య :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అండదండగా నిలుస్తాయి. వాహన యోగ సూచన.

**తుల :** మీలోని ప్రతిభాపాటవాలు వెలుగు చూస్తాయి. పేరు ప్రఖ్యాతలను కలిగి ఉంటారు.

**వృశ్చికం :** స్థిరాస్తుల తాలూకూ వ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి. సమావేశాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు :** వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు కలిసి వస్తాయి. చెల్లింపులను సకాలంలో చెల్లిస్తారు.

**మకరం :** చాలా వరకు అనేక విషయాలు మీ కనుసన్నలలో నడుస్తున్నట్లుగా భావిస్తారు.

**కుంభం :** ఆవేశానికన్నా ఆలోచనకు ప్రాధాన్యతనిస్తారు. చాలా విషయాలలో నష్టపోతారు.

**మీనం :** ఎవరినీ నొప్పించకుండా జాగ్రత్తగా మసలుకుంటారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:25/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 715256
2nd Prize Rs.7000/- 99360
3rd Prize Rs.3500/-
23623 39682 42511 49110 65376
65405 69234 85227 87750 94447
4th Prize Rs.200/-
1481 1605 1795 2497 2688 4632 5971
7378 8328 8789
5th Prize Rs.100/-
1998 2997 3923 4637 5275 7303 7402
7586 8006 8127
6th Prize Rs.50/-
0252 1581 2594 4731 6014 7421 9108
0349 1666 2709 4788 6017 7584 9242
0383 1699 2734 4817 6041 7664 9338
0540 1757 2825 4955 6148 7982 9605
0637 2094 2875 5134 6330 8194 9654
0710 2134 2961 5164 6473 8278 9711
0972 2144 3012 5336 6508 8371 9713
0988 2243 3193 5477 6564 8416 9895
1009 2253 3587 5478 6722 8503 9913
1014 2348 3887 5558 6840 8583 9969
1112 2380 4029 5668 6983 8625
1228 2417 4141 5847 7121 8795
1258 2498 4392 5853 7135 8818
1281 2551 4529 5880 7302 8975
1401 2577 4721 5946 7394 9066

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 813773
2nd Prize Rs.7000/- 17592
3rd Prize Rs.3500/-
04099 04594 13033 26395 35545
36121 42887 52830 82741 95220
4th Prize Rs.200/-
0089 1138 3148 3328 4600 5169 6035
6213 7602 9369
5th Prize Rs.100/-
0719 2379 4254 4463 4479 5855 6450
7436 8820 9969
6th Prize Rs.50/-
0032 1701 2907 4381 5939 7677 8807
0057 1775 3045 4423 6154 7704 9217
0335 1806 3194 4573 6163 7820 9232
0374 1909 3325 4701 6505 7965 9310
0432 1920 3385 4773 6589 8039 9374
0746 2073 3409 4806 6737 8196 9489
0960 2168 3621 4878 6753 8247 9611
1008 2423 3714 5003 6764 8248 9685
1077 2483 3735 5067 6788 8328 9697
1245 2492 3754 5164 6862 8504 9921
1378 2595 3768 5209 7148 8588
1435 2677 3909 5222 7311 8631
1598 2710 4119 5552 7356 8659
1631 2719 4276 5776 7411 8717
1676 2777 4316 5814 7578 8720

**ROSA DEAR SILVER SUNDAY**
DrawDate on:25/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 445497
2nd Prize Rs.7000/- 58651
3rd Prize Rs.3500/-
15956 21579 25438 42121 43097
72159 80891 92571 95638 99038
4th Prize Rs.200/-
0197 1330 1612 2354 4630 5814 8364
8394 8811 9726
5th Prize Rs.100/-
0638 1772 2519 4948 5733 5897 6283
7236 7734 9632
6th Prize Rs.50/-
0053 1564 2913 4306 5929 7305 9020
0202 1715 2915 4360 6087 7322 9141
0276 1796 3027 4364 6125 7607 9295
0293 1852 3056 4551 6192 7610 9380
0369 2135 3061 4649 6331 7685 9418
0475 2246 3102 4776 6483 7686 9447
0687 2316 3110 4856 6495 7804 9582
0918 2378 3184 4981 6515 7842 9757
1178 2395 3338 5212 6538 8001 9877
1200 2436 3428 5272 6638 8197 9909
1207 2462 3451 5440 6704 8382
1426 2569 3513 5441 6956 8414
1443 2598 3515 5588 7071 8604
1533 2690 3865 5798 7119 8646
1548 2691 3923 5873 7229 8954

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 264599
2nd Prize Rs.7000/- 07472
3rd Prize Rs.3500/-
01816 03607 09754 25206 32660
44368 48014 93908 96639 98784
4th Prize Rs.200/-
2263 2989 3314 5022 6586 7331 7350
7483 9525 9839
5th Prize Rs.100/-
0697 1251 1722 1830 2159 3555 6308
7097 9538 9625
6th Prize Rs.50/-
0006 2034 3878 4729 5920 7176 9093
0047 2136 3900 4732 5995 7304 9124
0223 2243 3938 4901 6052 7337 9191
0291 2437 4031 4957 6202 7772 9259
0300 2496 4195 5088 6335 8128 9288
0336 2575 4234 5242 6377 8136 9584
0705 2691 4244 5285 6385 8163 9610
0732 3326 4267 5410 6480 8260 9876
0930 3359 4325 5436 6572 8559 9893
1109 3398 4401 5439 6619 8611 9980
1138 3532 4435 5625 7001 8613
1150 3553 4447 5644 7054 8689
1545 3643 4495 5685 7121 8828
1870 3764 4573 5807 7145 8869
2018 3831 4589 5916 7167 8880

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:25/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 571965
2nd Prize Rs.7000/- 41377
3rd Prize Rs.3500/-
03185 06362 22616 28977 57590
58599 68466 71978 89198 92958
4th Prize Rs.200/-
1658 3495 4680 5140 6804 6813 7017
8366 8942 9877
5th Prize Rs.100/-
0196 0416 1309 1826 2288 3324 9164
9380 9450 9825
6th Prize Rs.50/-
0138 1823 2703 3991 5380 7972 9074
0252 1879 2840 4082 5391 8028 9200
0346 1892 2859 4150 5435 8065 9419
0348 1904 2921 4210 5752 8092 9671
0353 2025 2950 4352 6150 8174 9673
0411 2026 3066 4385 6197 8198 9693
0449 2184 3126 4418 6436 8271 9695
0593 2188 3344 4594 6650 8297 9802
0649 2202 3361 4643 6738 8390 9948
0698 2339 3417 4711 6821 8644 9998
0727 2370 3514 4742 7495 8679
1096 2415 3553 4926 7521 8785
1174 2577 3636 4998 7577 8930
1317 2581 3793 5270 7771 9008
1371 2676 3899 5325 7888 9047

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 135499
2nd Prize Rs.7000/- 48542
3rd Prize Rs.3500/-
11247 33138 40432 41052 48521
54672 63476 76743 88319 94418
4th Prize Rs.200/-
0348 1820 2098 2184 2359 3211 5019
5078 6781 8481
5th Prize Rs.100/-
0022 0151 1220 2383 3228 3564 4228
7116 7735 8903
6th Prize Rs.50/-
0068 1201 2416 4132 5771 6754 8448
0126 1283 2540 4316 5798 6804 8700
0212 1586 2558 4449 5820 7010 8961
0227 1665 2582 4465 5850 7077 9105
0266 1707 2688 4800 5969 7082 9135
0388 1735 2769 5085 6016 7156 9248
0423 1773 2928 5238 6100 7307 9439
0448 1926 2939 5267 6150 7404 9465
0602 1965 2994 5403 6226 7571 9946
0627 2078 3056 5453 6350 7623 9975
0769 2130 3077 5460 6364 7658
0856 2167 3290 5547 6551 7856
0878 2227 3489 5557 6636 7989
0901 2307 3672 5654 6669 8024
1028 2412 3990 5742 6696 8350

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:25/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 354327
2nd Prize Rs.7000/- 79957
3rd Prize Rs.3500/-
16239 27970 39084 39426 47169
49979 56974 58315 62062 79781
4th Prize Rs.200/-
2595 3945 4708 5664 6212 7095 8140
8277 8737 9844
5th Prize Rs.100/-
0915 3492 4388 4616 5372 6036 6939
7741 9522 9759
6th Prize Rs.50/-
0042 0953 2302 3924 5844 7526 9554
0082 1078 2477 4010 5866 7554 9565
0110 1288 2536 4213 5958 7673 9596
0166 1303 2708 4387 6078 7912 9598
0209 1401 3012 4753 6140 8107 9657
0284 1554 3114 4784 6173 8209 9835
0295 1565 3177 4977 6386 8470 9886
0338 1594 3313 5079 6441 8618 9898
0364 1713 3425 5155 6668 8696 9939
0369 1741 3518 5444 6783 8893 9958
0384 1757 3528 5457 7028 8955
0505 1873 3574 5642 7223 9077
0705 2085 3658 5751 7305 9315
0768 2109 3693 5776 7404 9488
0937 2284 3739 5828 7485 9537

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 965854
2nd Prize Rs.7000/- 53663
3rd Prize Rs.3500/-
10129 12955 15395 18835 33614
39860 51473 61238 70123 70227
4th Prize Rs.200/-
0066 4779 5041 6113 6596 7974 8492
9489 9608 9881
5th Prize Rs.100/-
1562 2027 2845 2883 3468 3755 4448
7156 7650 8346
6th Prize Rs.50/-
0007 1799 3296 4734 6127 7316 8259
0108 1804 3483 4833 6135 7327 8374
0200 1980 3575 4922 6241 7463 8635
0234 2145 3643 5080 6260 7477 8715
0250 2149 3652 5090 6309 7493 9359
0614 2294 3685 5104 6355 7552 9406
1282 2677 3849 5342 6367 7608 9481
1376 2960 4098 5426 6674 7717 9516
1398 2974 4122 5502 6685 7774 9672
1446 2991 4148 5592 6695 7786 9679
1467 3135 4434 5731 6725 7822
1581 3150 4437 5871 6763 7952
1609 3165 4456 5897 7030 8103
1715 3206 4489 5900 7097 8162
1775 3215 4596 6107 7312 8240

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:25/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 658985
2nd Prize Rs.7000/- 27897
3rd Prize Rs.3500/-
10003 12003 15068 36470 40170
52480 53432 57194 70668 78291
4th Prize Rs.200/-
1035 1626 1782 2434 3595 3961 4444
7959 7971 9258
5th Prize Rs.100/-
0619 3414 5838 6627 8121 8514 8602
8634 8678 9694
6th Prize Rs.50/-
0192 1934 3546 6110 7323 8490 9215
0328 2009 3601 6210 7433 8531 9286
0454 2098 3659 6247 7581 8547 9347
0734 2405 3830 6298 7912 8548 9449
0755 2536 4333 6301 7939 8578 9472
0828 2760 4580 6325 7949 8676 9541
0880 2802 4603 6356 7997 8732 9636
0905 2821 4664 6479 8015 8743 9754
1040 2856 4720 6503 8027 8854 9824
1353 2884 5023 6509 8067 8886 9937
1446 2994 5103 6656 8081 8898
1819 3003 5425 6817 8176 8963
1849 3020 5723 7024 8207 9033
1868 3218 5910 7104 8247 9089
1873 3457 6008 7306 8294 9096

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 934598
2nd Prize Rs.7000/- 56285
3rd Prize Rs.3500/-
13254 20027 35126 49358 63301
70816 73401 89940 92383 98000
4th Prize Rs.200/-
0066 0347 0875 0915 1324 2138 3141
3733 7396 7608
5th Prize Rs.100/-
0156 0674 3867 4393 5144 6270 6853
7319 8347 9663
6th Prize Rs.50/-
0031 0994 2668 5325 6272 7758 8991
0058 1151 2806 5448 6304 7816 9087
0335 1206 2905 5451 6416 7844 9335
0344 1349 3095 5522 6639 7926 9478
0353 1502 3308 5524 6704 7961 9489
0439 1512 3390 5589 6775 8031 9572
0536 1571 3646 5706 6805 8113 9631
0540 1621 3824 5883 6878 8306 9705
0566 1706 3831 5920 6910 8348 9805
0586 1761 4241 6011 7007 8362 9884
0613 2328 4517 6053 7080 8375
0899 2347 4977 6084 7231 8513
0977 2444 5057 6096 7359 8517
0978 2496 5251 6187 7440 8525
0991 2573 5289 6252 7630 8568

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:25/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 347926
2nd Prize Rs.7000/- 71610
3rd Prize Rs.3500/-
14980 25426 25876 36857 47336
58303 69178 69822 82162 82956
4th Prize Rs.200/-
0095 0912 1356 3975 4888 5588 5650
6411 7717 8260
5th Prize Rs.100/-
1771 1933 2150 2195 2824 5321 6699
7207 7714 9934
6th Prize Rs.50/-
0027 1522 2752 4493 6166 8013 9599
0094 1538 2979 4501 6200 8252 9611
0097 1739 2982 4613 6249 8317 9675
0119 1818 3076 4785 6373 8385 9786
0272 1951 3292 4845 6401 8483 9861
0644 1952 3511 4905 6802 8557 9869
0723 2108 3634 4943 6830 8589 9930
0737 2185 3711 4999 6848 8642 9952
0877 2254 3777 5159 7183 8706 9959
1141 2334 3976 5203 7348 8717 9981
1305 2511 4038 5325 7368 8779
1391 2573 4228 5352 7419 9228
1447 2618 4382 5582 7690 9280
1470 2648 4397 5625 7807 9518
1478 2714 4438 5930 7818 9521

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 824509
2nd Prize Rs.7000/- 46838
3rd Prize Rs.3500/-
13311 24856 35996 46125 57191
68315 68644 79683 81935 92729
4th Prize Rs.200/-
1522 3096 3167 3815 4649 5094 6756
6921 8024 9592
5th Prize Rs.100/-
0041 1426 4006 4757 4923 7079 7226
7621 9257 9737
6th Prize Rs.50/-
0055 2732 4063 5260 6601 7400 8584
0082 2978 4066 5406 6671 7434 8680
0557 3055 4082 5551 6689 7464 8698
0608 3139 4353 5640 6731 7574 8867
0926 3174 4492 5675 6769 7743 9089
1303 3440 4538 5761 6777 7883 9276
1312 3450 4565 5975 6795 7956 9420
1329 3471 4606 6015 6966 7975 9464
1388 3669 4756 6087 7118 8122 9537
1393 3755 4823 6127 7158 8173 9567
2177 3859 4840 6193 7173 8352
2203 3875 4893 6284 7195 8430
2336 3886 4924 6521 7341 8458
2402 3922 4937 6527 7352 8512
2692 4028 4962 6572 7383 8549

26-2Pg3fV.qxd:26-2Pg3fV.qxd 1/1/02 6:54 AM Page 1

మాసపత్రిక ... (మ్యాగజైన్)

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం


: fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

26-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 26 పేజీలు: 16 వెల: 6.50

మంగళగిరి ఎయిమ్స్ జాతికి అంకితం 2లో

బాణాసంచా ఫ్యాక్టరీలో పేలుడు: 8 మంది మృతి 5లో






ఆదివారం సముద్రగర్భంలోని ద్వారక వద్దకు వెళ్లి తిరిగి పైకి వచ్చిన ప్రధాని మోడీ

## సముద్ర గర్భంలోని ద్వారకలో ప్రధాని ప్రత్యేక పూజలు

**దేవభూమి ద్వారకా, ఫిబ్రవరి 25:** పురాతన ఆధ్యాత్మిక నగరం ద్వారకాను వీక్షించేందుకు ప్రధాని మోడీ స్కూబా డైవింగ్ చేశారు. సముద్ర గర్భాన నిక్షిప్తమైన ఆ మహానగరాన్ని దర్శించుకుని పూజలు చేశారు. కొన్ని నెలల వ్యవధిలోనే అరేబియా సము >>2

## లారీని ఢీకొన్న స్కార్పియో

### మదనపల్లె-బెంగళూరు జాతీయ రహదారిపై ఘోరప్రమాదం

ఐదుగురి మృతి, ముగ్గురికి గాయాలు

## హంద్రీ-నీవా కాలువల నుంచి

# జలజలా కృష్ణా జలాలు

### నేడు విడుదల చేయనున్న సిఎం జగన్

### కుప్పం నియోకవర్గంలో ముఖ్యమంత్రి పర్యటన

**కుప్పం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కుప్పం నియోజకవర్గ ప్రజలు నలభై యేళ్లుగా ఎదురుచూసిన కలను సాకారం చేయనున్నారు. అలాగే కుప్పం ప్రజలు,రైతుల చిరకాల వాంఛకు శ్రీకారం చుట్టనున్నారు. సిఎం జగన్ సోమవారం కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం, రామకుప్పం మండలాల్లో పర్యటించను న్నారు. తొలుత రామకుప్పం మండలంలోని రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువల్లోకి చేరుకున్న కృష్ణాజలాలకు పూజలు నిర్వహించి కృష్ణా జలాలను కుప్పం ప్రజలకు విడుదల చేస్తారు. అనంతరం కుప్పం ప్రాంతరైతులు, ప్రజలచిరకాల వాంఛ అయిన పాలారు ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు 214.81కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద జరిగే బహిరంగ సభలో సిఎం వైఎస్ జగనో మ్హన్‌రెడ్డి ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు.

**తండ్రి తలచిన ప్రాజెక్టుకు తనయుడు శ్రీకారం :** కుప్పం నియోజకవర్గంలోని రైతులు, ప్రజల సాగు,తాగునీటి కష్టాలు తీర్చేందుకు గాను 2006లో అప్పటి సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుప్పం మండలం గణేష్‌పురం వద్ద పాలారు ప్రాజెక్టు నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకోసం అప్పట్లోనే 55కోట్ల నిధులు కేటాయించి టెండర్లు సైతం పిలిచారు. హైదరాబాదుకు చెందిన సంస్థ కాంట్రాక్టు దక్కించుకుంది. పాలారు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుప్పం వచ్చినా అప్పటికే తమిళనాడుప్రభుత్వం పాలారు ప్రాజెక్టు నిర్మాణంపై సుప్రీంకోర్టు తలుపుతట్టింది. దీంతో ఆనాటి నుంచి నేటి వరకు పాలారు ప్రాజెక్టు సుప్రీంకోర్టు పరిధిలోనే కొనసాగింది. అయితే తాజాగా పాలారు ప్రాజెక్టు నిర్మాణంకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం 214.81 కోట్ల నిధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. ఈనిధులతోనే అటవీ క్లియరెన్స్, భూములు కోల్పోయే రైతులకు పరిహారం, ప్రాజెక్టు నిర్మాణం పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తలచిన పాలారు ప్రాజెక్టు నిర్మాణంకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సోమవారం శ్రీకారం చుట్టనున్నారు.

2022లో కుప్పంలో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటించారు. మరలా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో 2024లో మరలా కుప్పంలో పర్యటించనుండడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది.

## మార్చి నాటికి గ్రామీణ రోడ్ల నిర్మాణం పూర్తి

### అనుసంధాన దారులు, వంతెనల నిర్మాణం కూడా సత్వరమే పూర్తి

### రోడ్ల నిర్మాణం, నిర్వహణకు రూ. 2205 కోట్లు ఇచ్చాం: సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా వ్యవస్థ సులభతరం చేసినట్లు సిఎం వైఎస్ జగన్ స్పష్టం చేసారు.రాష్ట్రంలో దాదాపు నిర్దేశిత గ్రామీణ రోడ్లు నిర్మాణం మార్చి నాటికి పూర్తి కావాలన్నారు. సమాచారశాఖ, సిఎంఒ, రోడ్లు భవనాల శాఖల ప్రగతి నివేదికలను అనుసరించి సిఎం జగన్ గ్రామీణ రహదారులు. అనుసంధాన దారులు, వంతెన నిర్మాణంపై సంబంధిత అధికారుల నుంచి ఎప్పటికప్పుడు అప్డేట్ సమాచారం తీసుకుంటు న్నారు. ఈ సందర్భంలోనే సిఎం జగన్ పలు విషయాలు వెల్లడిస్తున్నారు. నూతన రోడ్లు నిర్మాణం, పాడైన వాటికి మరమ్మత్తులు,నిర్వహణాంశాల్లో అత్యంత బాధ్యతగా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. రోడ్లు నిర్మాణ పురోగతిపై అధికారులను ఆరా తీసారు. రాష్ట్ర చరిత్రలో రోడ్లనిర్మాణ, నిర్వాహణ,మరమ్మత్తులకు రూ.2205కోట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు.అధికారులు వెల్లడించినట్లు ఈ ఏడాది మే చివరినాటికి రోడ్లు నిర్మాణ పనులు



పూర్తి చేయాలన్నారు. గత ప్రభుత్వ హయంలో నుంచి భీమిలి-భోగాపురం తిరిగి ఎన్‌హెచ్-16 అనుసంధానం అయ్యే బీచ్ కారిడార్ నిర్మాణం కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్‌కు సమావేశంలో అధికారులు వివరించారు, రోడ్డు నిర్మాణ రీతులు(డిజైన్)పై ప్రత్యేక >>2

గ్రూప్-2 ప్రిలిమినరీ పరీక్షలు ప్రశాంతం 2లో



వార్త


అనుభవించడం కంటే, అనుభవం కోసం ఎదురు చూడటంలోనే మనిషి జీవితం ఎక్కువ కాలం గడిచిపోతుంది.

-వోల్టేర్

# యుద్ధం అందరికీ అరిష్టమే!

ఏళ్లు గడుస్తున్నా ఐరోపా ఖండంలో రెండు దేశాల మధ్య రగిలిన చిచ్చుఆరడంలేదు.సరిగ్గా నేటికి రెండేళ్లు పూర్తయిన ఈ మారణ హోమంలో సాధించిందంటూ ఏదీలేదు.కానీ యుద్ధంఆగదు. దమనకాండకు ఫుల్‌స్టాప్ అంటూ లేదు. అదే తీరులో కొనసాగుతోంది. అదేయుద్ధం ఇప్పటికీ సాగుతోంది. యుద్ధంతో సాధించిందేమిటి? ఎవరు లాభపడ్డారు. ఎవరికి ఎంతమేర నష్టం వాటిల్లింది అనేకారణాలు అవలోకిస్తే సాధించింది మాత్రం కనిపించదు. ఎంతో అభివృద్ధి పథంలో నడిచిన ఉక్రెయిన్ ఇప్పుడు మరుభూమిని తలపిస్తోంది. ఆదేశంలో ఏ మూలకు వెళ్లినా క్షిపణిదాడుల్లో ధ్వంసం అయిన శిథిలభవనాలే కనిపిస్తున్నాయి. ఉక్రెయిన్ పైయుద్ధం ప్రకటించినప్పటి నుంచి గడచిన రెండేళ్లలో రష్యాలో జరిగిన పరిణామాలు పుతిన్‌కు పట్టుపెరిగిందనే తెలుస్తోంది. ఉక్రెయిన్ యుద్ధం నుంచి పుతిన్ వైఖరిలో కూడా మార్పు కనిపించింది. పాశ్చాత్య వ్యతిరేకవైఖరి మరింత బలపడుతున్నది. తనకు ఎదురునిలిచిన వ్యవస్థలను తొక్కేయడం అనేది పుతిన్‌కు అలవాటుగామారింది. ఈ యుద్ధంతో నష్టపోయింది మాత్రం ఉక్రెయిన్ అని నిస్సందేహంగా చెప్పాలి. ఒకవిధంగా ఇప్పుడు ఉక్రెయిన్ పరిస్థితిని చూస్తే మరణశయ్యపై చేరినట్లు తెలుస్తోంది. ఇరువైపులా భారీ నష్టాలు చవిచూసాయి. ఉక్రెయిన్‌లో రష్యా చేసిన విధ్వంసం చూస్తే కొన్ని లక్షలకోట్లు వ్యయం చేసినా పునరుద్ధరించడం కష్టం అని స్పష్టం అవుతోంది. పాత రష్యా కూటమిని ఏకీకృతం చేసే లక్ష్యంతో ఉన్న పుతిన్ పాత సామ్రాజ్యం సాధించుకునే తపనలోనే ఉన్నారు. అందులో భాగంగానే 2014లో ఉక్రెయిన్ అంతర్భాగంగా ఉన్న క్రిమియాను దండయాత్రతో స్వాధీనం చేసుకుంది. డాన్‌బాస్‌లో మొట్టమొదటిసారి రష్యా సైన్యం జోక్యం చేసుకుంది. వాస్తవానికి ఉక్రెయిన్‌పై దండయాత్రను రష్యాలోనే విపక్షం గళమెత్తింది.యుద్ధం వద్దని కూడా నినాదాలు చేసింది. ఎక్కడా విపక్షవాణి వినిపించకుండా చేయడంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ తనలక్ష్యాలు సాధించుకోగలిగారు. ఇంటా బయటా కూడా తనకు శత్రువులు కనిపించకూడదన్న లక్ష్యంతో పనిచేసినట్లుగానే ఇటీవలి పరిణామాలు స్పష్టంచేసాయి.అసలు ఉక్రెయిన్‌పై యుద్ధం దేనికి? అన్న ప్రశ్నలు వస్తుంటే కేవలం నాటో సభ్యత్వం కోరిందన్న కారణంగానే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రకటించిందా? లేక ఉక్రెయిన్‌పై ఎందుకంత కక్షకట్టిందిఅంటే ఒకప్పుడు కూటమిలో ఉన్నకాలంలో అతిపెద్ద అణువిద్యుత్ కర్మాగారం ఉక్రెయిన్‌లోనే ఉంది. దీనికితోడు వనరుల దృష్ట్యాకూడా ఇతర దేశాలతోపోలిస్తే ఉక్రెయిన్ ఎంతో మెరుగుపడింది.ఈసంపద ఒకప్పుడు రష్యా ఆధీనంలో ఉండేది. అటువంటిది స్వతంత్ర ప్రతిపత్తి కావాలని పట్టుబట్టడం, కూటమి దేశాలు చీలిపోయిన తర్వాత ఉక్రెయిన్ మొదటిసారిగా స్వతంత్ర దేశంగా ప్రకటించుకోవడం వంటి పరిణామాలే రష్యా పుతిన్‌కు మింగుడు పడనివిగా ఉన్నాయి. వాస్తవానికి 59శాతం మంది రష్యన్లు ఐరోపా కూటమిలోనే రష్యాఉండాలని కోరుతున్నారు. ప్రపంచ శాంతికి నాటో,రష్యా ముప్పు ఎంతమాత్రం లేదని కూడా ప్రజల నాడి తెలియజేసింది. అయినా కూడా సామ్రాజ్య విస్తరణకోసమే అన్నట్లుగా పుతిన్ ఈదండయాత్రను కొనసాగించారు. ఉక్రెయిన్‌తోపాటు,ఫిన్‌ల్యాండ్, ఎస్తోనియా, లాత్వియా, బెలారస్,నార్వే,ఉక్రెయిన్ దేశాలు సరిహద్దులుగా ఉన్నాయి. వీటికితోడు ఒకప్పటి కూటమి దేశాలు కజకిస్తాన్, అజర్‌బైజాన్, జార్జియాలుకూడా ఉన్నాయి. ఉత్తరకొరియా, చైనా, మంగోలియాలతోకూడా పుతిన్ దేశానికి సరిహద్దులు ఉన్నాయి. ఈ సరిహద్దులను పరిరక్షించుకోవడం ఇప్పుడు ఈ దేశాలకు పుతిన్‌వైఖరి వల్ల సమస్యాత్మకంగా మారుతున్నదనే చెప్పాలి. నాటో విస్తరణను పూర్తిగా వ్యతిరేకిస్తున్న పుతిన్ ఉక్రెయిన్ సభ్యదేశంగా చేరితే నాటో స్థావరాలన్నీ అక్కడకు మారతాయన్న భావన ఆయనలో బలంగా నాటుకుంది. అదే జరిగితే రష్యాకు పెనుముప్పు తప్పదని,ప్రత్యేకించి తనకు భద్రత కూడా సవాల్‌గా మారుతుందని భావించినందువల్లనే ముందు ఉక్రెయిన్‌నే లక్ష్యంగా చేసుకుని రెండేళ్లుగా యుద్ధం కొనసాగిస్తున్నారు. కొందరు అంతర్జాతీయ పరిశీలకుల అంచనాలనుచూస్తే ఆశ్చర్యకర అంశాలు బయటపడుతున్నాయి.పుతిన్‌లో అధికార దాహం పెరిగిందని చెపుతున్నారు. ఒకప్పుడు ఉక్రెయిన్ సార్వభౌమ స్వతంత్ర దేశమని తన భద్రత నిర్ణయాలు సొంతంగానే తీసుకుంటుందని చెప్పిన పుతిన్ ఇప్పుడు ఎంతమాత్రం కాదని, రష్యాలో అంతర్భాగమని ప్రకటించడం చూసి ముక్కున వేలేసుకుంటున్నారు.ఒకనాడు సోవియట్ యూనియన్ ప్రపంచంలో రెండో సూపర్‌పవర్‌గా కొనసాగింది.అలాంటి రష్యా ఇప్పుడు అధికార దాహం,సామ్రాజ్య విస్తరణకాంక్షతో రగిలిపోతోందని అంతర్జాతీయ నిపుణులు చెపుతున్న భాష్యం కూడా కాదనలేం. ఇందుకు ఉక్రెయిన్‌పై రెండేళ్లుగా కొనసాగిస్తున్న యుద్ధమే ప్రత్యక్ష ఉదాహరణ అని చెప్పాలి.పాశ్చాత్య దేశాల్లో ఉన్న బలహీనతలు, కవ్వింపు చర్యలతో ఇప్పుడు పుతిన్‌లో అహం పెరగడానికి కారణాలని కూడా పుతిన్ మిత్రులే చెపుతున్నారు. ఒకప్పుడు నాటోకు పూర్తి సహకారం ఇస్తామని చెప్పిన పుతిన్‌కు ఇప్పుడు నాటో ఒక పెద్ద ముప్పు అని చెప్పడం వింతగా ఉందని నాటోకూటమి నేతల విశ్లేషణలను పరిగణనలోనికి తీసుకుంటేఅగ్రరాజ్యంగా రష్యాను తీర్చిదిద్దాలన్న ఏకైక కాంక్ష ఒక్కటే పుతిన్‌కు ఉన్నట్లు స్పష్టంఅవుతోంది. వీటన్నింటినీ నిశితంగా పరిశీలిస్తే యుద్ధకాంక్ష బలపడటం, పాత రష్యా యూనియన్‌ను కొనసాగించాలన్న తపన పుతిన్‌లో కనిపిస్తున్నాయి.అదే జరిగితే మళ్లీ యూరోపియన్ యూనియన్‌కు భద్రత ముప్పు,నాటో కూటమికి సైతం సవాళ్లు తప్పవని నిస్సంకోచంగా చెప్పవచ్చు.

“ పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టే కాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

“ సమాజానికి సంఖ్యాబలం ఒక్కటే చాలదు.వారు అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.



అంబేద్కర్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న మందుబాబుల ఆగడాలు

**బహిరంగ** ప్రదేశాల్లో మద్యం ప్రియుల ఆగడాలు శృతి మించిపోతూఉన్నాయి.బహిరంగ మద్యపానం చేస్తే చర్యలు తప్పవు. ఎవరూ ఆరుబయట ప్రదేశాల్లో తాగొద్దు. మద్యంమత్తులో వాహనాలు నడపొద్దనిఅధికారులుహెచ్చరిస్తూనేఉన్నారు.అయినా క్షేత్రస్థాయిలో ఎలాంటి ఫలితం కనిపించడం లేదు. దీనికితోడు అధికారుల తనిఖీలు అంతంత మాత్రమే. దీంతో మందుబాబులకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. కాస్త చీకటిపడితే జనావాసాల్లోనే మద్యం తాగుతున్నారు. జనసంచారం తక్కువగా ఉండే ప్రదేశాల్లో అయితే ఇక చెప్పనక్కర్లేదు. మద్యం మత్తులో ఏం చేస్తున్నామో తెలియక మందుబాబులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా రహదారులను సైతం అడ్డాగా మార్చుకొని మరీతాగుతున్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో రాత్రిపూట తాగిసీసాలు పగులగొడుతున్నారు.పాఠశాలల వాతావరణంకలుషితం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పరిస్థితి అన్ని జిల్లా, మండల కేంద్రంలోని మద్యంషాపులవద్ద ఉంది. అధికారులు స్పందించి మద్యం షాపుల వద్ద వారి ఆగడాలను అరికట్టాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### పర్యాటకాన్ని అభివృద్ధి చేయండి

**తెలంగాణ** రాష్ట్రరాజధానిహైదరాబాద్ నగరంఎంతో మంది నవాబులు,రాజులు పరిపాలించిన చారిత్రకనేపథ్యం కలిగిన నగరం మన భాగ్యనగరం.చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం,గోల్కొండకోట, పబ్లిక్‌గార్డెన్, మక్కామసీద్, టూమ్స్, ట్యాంక్‌బండ్ ఇలాఎన్నో పర్యాటక స్థలాలు ఉన్నాయి. దేవాలయాలు ఉన్నాయి. హైదరాబాద్‌కు దేశ, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఇంకా పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేయాలి. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయాన్ని గమనించి పర్యాటక అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి.

- ఎస్.రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### అతిక్రమిస్తున్న రూల్స్

**ట్రాఫిక్ రూల్స్** చాలా మంది ఎందుకు పాటించడం లేదు అంటే అది మళ్లీ సరిగ్గా పోలీసు శాఖ వారు దాన్ని కచ్చితంగా అమలు పరచలేకపోతున్నారు.ప్రతిచోట అనవసర యూటర్న్‌లుపెట్టేసిచేతులు దులుపేసుకుంటున్నారు. ముఖ్యంగా మాల్స్ దగ్గర పార్కింగ్ వరెస్ట్‌గా తయారైంది.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

### మానవత్వమే మనిషి కులం

**వందలఏళ్ల** క్రితం ఆదిమానవుడి ఆకారం నుండి మనిషిగా రూపాంతరం చెందిన తర్వాత నాడు కళ్లతోనూ, నోటితోనే భావాన్ని పలికించిన మనిషికి ఏ భాషా, ఏ కులం తెలియదు. ఏ మాయామర్మం తెలియదు. కొంచెం కొంచెం ఏదో ఒక భాషను పలకడం మొదలయ్యాక మనసుల్లోని భావాలకు బాహ్యరూపమిచ్చి ముందుగా జంతువులకు, మనుషులకు తర్వాత ఆడ, మగ, తేడాలతో మొదలై ఒక్కొక్కరు పొట్టకూటికోసం ఒక్కో పని చేసుకుంటూ వృత్తిపరంగా వివిధ పేర్లతో పిలవడినవే కులాలైతే, వాటి మూలాలు మరచి సంస్కారాన్ని విడిచి ఎవరికి వారే గొప్పగా చెప్పుకుని ఎదుటివారిని తక్కువగా చూసే సంస్కృతి విషబీజాలు నాటుకుని, మొక్కలుగా మానులుగా వేళ్లూనుకుంది. ఇది కొంతవరకు బాగానే అందరికీ సాధ్యం కాకపోయినా తనకులాన్ని,మతాన్నిఎంత ఉన్నతంగా భావిస్తారో ఇంకో కులాన్ని మతాన్నికూడా అంతే ఉన్నతంగా భావించి మానవత్వమే మతమనుకుంటే ప్రపంచమంతా వసుధైక కుటుంబం.

-జోస్యుల వేణుగోపాల్,హైదరాబాద్

### మొక్కలు పెంచాలి

**ఆదాయ** వనరులుగా పల్లెప్రకృతివనాలను తీర్చిదిద్దే ప్రయత్నం చేయాలి. కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద పండ్ల మొక్కలు పెంచి వాటిని ఆదాయ వనరుగా మార్చాలి. అంతేకాదు ఇప్పటికే పెంచిన కొనోకార్పస్ చెట్లను తొలగించి వాటిస్థానంలో గ్రామ పంచాయతీకి ఉపయోగపడే వేప చింత ఎర్ర చెందనం మొక్కలు పెంచాలి. ఇలా చేయడం మూలంగా ముఖ్యంగా చిన్న గ్రామ పంచాయతీలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆ దిశగా అడుగులు పడాలి.

–భారత అవినాష్, జనగామ

### ఉచిత కరెంటు అందరికి అందాలి

**తెలంగాణ** రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమపార్టీ మేనిఫెస్టోలో తాము అధికారంలోకి వస్తే గృహజ్యోతి పథకం కింద నెలకు 200 యూనిట్లు అందచేస్తామని తెలిపింది. తీరా ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చాక ప్రజాపాలన కింద దరఖాస్తులు స్వీకరించి తెల్లరేషన్ కార్డు కలిగిన వారికే వర్తించేట్లు వివిధ షరతులు, నిబంధనలు విధించాలని చూస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రతి ఇంటికి, ప్రతి సర్వీస్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి. తద్వారా మాది చేతల ప్రభుత్వం అని నిరూపించుకోవాలి.

-కె. శ్రీనివాస్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సహేతుకమైన పన్నుల విధానం అవసరం

**కోటీశ్వరుల పై ఒకే ఒక్కమారు మూడుశాతం పన్నువేస్తే ఐదు సంవ్సతరాల పాటు హెల్త్‌మిషన్‌ను నిరాఘాటంగానిర్వహించవచ్చు. రెండు శాతం పన్ను వేస్తే రానున్న మూడు సంవత్సరాల వరకు పౌష్టికాహారం అందించడానికి నిధులు కొరత వుండ దు.2017-2021 మధ్య గాలివాటంగా, అప్పనంగా లాభాలు సంపాదించిన కంపెనీలపై 20శాతం పన్నువేస్తే రూ.1.79 లక్షలు కోట్లు వస్తుంది. దీంతో దేశంలోని ప్రాథమిక పాఠశాల టీచర్లలో 50లక్షల మందికి సంవత్సరానికి సరిపడే వేతనాలు ఇవ్వవచ్చు. పేరుమోసిన బడా కంపెనీలపై ఒకటి, రెండుశాతం పన్నువేసినా దేశంలో చాలా సమస్యలను పరిష్కరించవచ్చునని రకరకాల మార్గాలను ఆక్స్ఫామ్ నివేదిక సూచించింది. కానీ ప్రభుత్వం అవేమీ పట్టించుకోవడం లేదు.**

పి.సతీష్

దేశంలో వసూలు అయ్యే పన్నుల శాతం అంతకంతకూ పెరుగుతోందని, 2022-23లో దేశ ప్రత్యక్ష పన్నుల స్థూల వసూళ్లు రూ.19.72 లక్షల కోట్లకు చేరుకున్నాయని, ఇది దేశ ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుందని పాలకపక్ష పెద్దలు ఊదరగొడుతున్నారు.అయితే, వసూళ్లలో ప్రత్యక్ష పన్నుల కన్నా పరోక్ష పన్నుల వాటా ఎక్కువగా ఉంటోందనేది తిరుగులేని వాస్తవం.ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతి నెలా జి.ఎస్‌టీ వసూళ్ల మొత్తం వివరాలు తెలియ జేస్తూ ట్వీట్‌లు పెడుతున్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న పన్ను విధానాల వల్ల దేశంలో నెలకు సగటున రూ.1,60,000 కోట్లు జిఎస్‌టి వసూళ్లు అవుతున్నాయని, ఈ విషయాన్ని కేంద్రప్రభుత్వ ఘనతగా అభివర్ణిస్తున్నారు. పరోక్ష పన్నుల వసూళ్లను లోతుగా పరిశీలిస్తే అనేక వాస్తవాలు మనకు తెలుస్తాయి.కేంద్రం వసూలు చేస్తున్న పరోక్ష పన్నులు 2020-21 నుంచి 50% పెరిగాయి. అంటే పరోక్ష పన్నులు పెరగడం అంటే, సామాన్యుల నడ్డి విరవడమే. ఇటీవలి సంవత్సరాలలో పరోక్ష పన్నులు పెరుగుతున్నందున మొత్తం పన్నుల వాటాలో ప్రత్యక్ష పన్నుల వాటా క్షీణత కనబడుతుంది. పరోక్ష పన్నులు పెరగడం అంటే, ప్రజలు చేసే వ్యయం పెరిగిందని, కనుక ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతున్నాయని అనుకోవాలని ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. కానీ, ఇది సత్యదూరం. నిజానికి పరోక్ష పన్నులు పెరగడం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బ తింటాయి. ఏదైనా ఉత్పత్తిని కొనుగోలు చేస్తే, ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా, పరోక్ష పన్నులు ప్రతి ఒక్కరూ చెల్లించవలసి ఉంటుంది. పేద, ధనికులు ఇద్దరూ ఒకే రేటుతో చెల్లిస్తారు. ప్రత్యేక్ష పన్నులు అంత్యంత ప్రగతిశీల పన్ను విధానాలుగా పరిగణించబడతాయి. ఎందుకంటే అవి ప్రజల ఆదాయస్థాయిలను బట్టి ఉంటాయి. సాధారణంగా, ఆదాయం పెరిగిన పన్ను చెల్లింపుదారులు అధిక రేటుతో చెల్లిస్తారు. జీఎస్టీ వల్ల పేదలు, సంపన్నుల కంటే ఎక్కువ పన్ను చెల్లిస్తారు. పరోక్ష పన్నుల వసూళ్ల ఇబ్బడి ముబ్బడిగా పెరగడం దేనికి సంకేతం? ప్రజలపై పడుతున్న భారాలకి ఇది నిదర్శనం కాదా అని ప్రజానుకూల ఆర్థిక వేత్తలు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం పరోక్ష పన్నుల మోత మోగిపోతోంది. ఒక రొట్టే తిని ఆకలి తీర్చుకునే బిచ్చగాడు సైతం ఈపన్నుల భారంనుండి తప్పించుకోలేకపోతున్నాడు.మనదేశంలో వసూలు అయ్యే ప్రత్యక్ష పన్నుల వాటా క్రమేపీ తగ్గిపోతోంది.2013-14లో మన దేశం మొత్తం పన్నుల్లో 56.32% వాటాగా ఉన్న ప్రత్యక్ష పన్నులు 2020-21లో 46.84%కి,2019-20లో 52.42%కి, 2018-19లో 54.83కి తగ్గాయి. 2022-23లో ఇది 54.62 గా ఉంది. ఒక అధ్యయనం ప్రకారం 5సంవత్సరాలలో, వ్యక్తుల నుండి ప్రభుత్వ పన్ను వసూళ్ల 26%, కార్పొరేట్ల నుండి 24% మాత్రమే. 2018- 19, 2022-23 మధ్య భారతదేశంలో వ్యక్తిగత పన్ను వసూళ్ల 76% పెరిగాయి.కానీ వసూలు చేసిన పన్నులో కార్పొరేట్ వాటా కేవలం 24.45 మాత్రమే ఉంది. సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్‌తోసహా వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్ల 2018-19 లో రూ.4,73,173 కోట్లుగా ఉన్నాయి. ఇది 2022-23లో రూ.8,33, 307కోట్లకు పెరిగిందనిసెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెని ఉటంకిస్తూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదించింది. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు గత ఐదేళ్ల నుండి ఏ మాత్రం ఉపశమనం ఇవ్వట్లేదు.మరోవైపు కార్పొరేట్‌లకు పన్నుతగ్గింపుతోబాటు, వారు బ్యాంకులకు చెల్లించాల్సిన రుణాలు కూడా(దాదాపు రూ15లక్షల కోట్లు) ఈ 10ఏళ్లలో మాఫీచేశాయి. ప్రత్యక్ష పన్నుల భారం మధ్య తరగతి ప్రజల నడ్డివిరుస్తోంది. ఈ ఏడాది మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాలు చూస్తే, కార్పొరేట్‌ల కన్నా వ్యక్తిగత పన్నుకట్టే వారి పన్నుల శాతం




పెరుగుతోందని మనకు అర్థంఅవుతోంది. 2013-24 సంవత్సరంలో కార్పొరేట్ టాక్స్ రూపంలో రూ.9.23 లక్షల కోట్లు వసూలు అవుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇది దేశ జిడిపిలో 3.11%గా ఉంది.అదే సమయంలో వ్యక్తిగత ఆదాయపు పన్ను కట్టేవారి నుంచి రూ.10.22 లక్షలకోట్లు వసూలు అవుతాయని అంచనా.ఇది దేశ జిడిపిలో 3.45% ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో కార్పొరేట్ టాక్స్‌ద్వారా రూ.10.43లక్షల కోట్లు, వ్యక్తిగత పన్ను ఆదాయం ద్వారా రూ.11.56లక్షల కోట్లు సమీకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.దీని అర్థం ఏమిటి? కార్పొరేట్ కంపెనీలు నష్టాల్లోఉన్నాయా,లేదా తక్కువ లాభాలు ఆర్జిస్తున్నాయా? వివరాల్లోకి వెళ్తే వాస్తవాలు దిగ్భ్రాంతి గొలుపుతున్నాయి. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ వారి నివేదిక ప్రకారం 2018-19నుండి 2012-22 మధ్యలో 35,000 కంపెనీల పన్నులు చెల్లించక ముందు లాభాలు 144%పెరిగితే,పన్ను చెల్లించాక లాభాలు 244% పెరిగాయి. సెప్టెంబర్, 2019 నుంచి కార్పొరేట్ పన్ను 22%నికి తగ్గించడం (కొన్నిస్టార్‌ఆప్,ఇతర కంపెనీలకు 15% మాత్రమే)దీనికి ప్రధాన కారణం.ఈ మధ్య కాలంలో లిస్టింగ్ అయిన 5000 కంపెనీల వివరాలు 2018-19 నుండి 2022-23 మధ్యకాలంలో పరిశీలిస్తే, పన్ను చెల్లింపు ముందు ఆ కంపెనీల లాభాలు 128%పెరిగితే, పన్ను చెల్లించాక లాభాలు 186% పెరిగాయి. కార్పొరేట్ టాక్స్ చెల్లింపులు మాత్రంకేవలం 35% పెరిగింది. దీనర్థం కార్పొరేట్ కంపెనీలు లాభాలు జుర్రుకుంటున్నా, పన్నుల చెల్లింపు (15%నుంచి 22%) సాధారణ స్థాయిలో ఉంది. మధ్య తరగతి ప్రజల ఆదాయంలో 31.2 ఆదాయపు పన్ను (సర్చార్జితో సహా) ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. ఇంతకనిష్ట స్థాయిలో కార్పొరేట్ పన్నులు వసూలు చేస్తున్నా, ఈకార్పొరేట్ కంపెనీలు ఏడాపెడా లాభాలు అప్పనంగా వెనకేస్తున్నారు తప్ప,ఉద్యోగ,ఉపాధి కల్పన ఏమాత్రం చేయడంలేదు. ఇది ఆందోళనకరం. సామాన్య మధ్యతరగతి పై ధరాభారం కొనసాగుతున్నా, ద్రవ్యోల్బణం నివారణకు ఎలాంటి నివారణ చర్యలులేవు. పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించే పరిస్థితి ఉన్నా, దాన్నుంచి సామాన్యులకు ఊరట నిచ్చే ఎలాంటి చర్యను బడ్జెట్‌లో ప్రతిపాదించలేదు. ధరల స్థిరీకరణ నిధి ప్రస్తావన లేదు. అసంఘటిత రంగ కార్మికుల రక్షణకు,కోట్లాదిమంది నిరుద్యోగ యువత ఉపాధి కల్పనకు ఎలాంటి కేటాయింపులు లేవు.వీటన్నింటి మూలంగా దేశంలో ఆదాయఅసమానతలు ప్రజ్వరిల్లుతున్నాయి. ఆర్‌బిఐ తాజాగా నిర్వహించిన వినియోగదారుల సర్వే90% భారతీయులు రూ.25వేల కంటే తక్కువ సంపాదిస్తున్నారని, వారి జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయని పేర్కొంది. 32 కోట్ల మంది కార్మికులు రోజులకు 375 కనీస వేతనం కూడా పొందడం లేదు. 52% కార్మికుల స్వయం ఉపాధిలో ఉన్నారు. వీరిలో మెజారిటీ వీధుల్లో అమ్ముకునే చిన్నచిన్న వ్యాపారులు,కూరగాయలు అమ్ముకునే వారు. వీరికి ఎటువంటి సామాజిక భద్రత లేదు. మొత్తం కార్మికులలో 9.7% కార్మికులు మాత్రమే శాశ్వత స్వభావం ఉన్న ఉద్యోగాలలో ఉన్నారు.మొత్తంగా చూస్తే 93% కార్మికులకు ఎటువంటి సామాజిక భద్రత లేదు. దేశంలోని వంద మంది సంపన్నుల దగ్గరి రూ.60లక్షల కోట్లు పైబడి పోగడి ఉంది.అందులో ఎగువున వున్న పది మంది శత కోటీశ్వరుల దగ్గర రూ.27.52 లక్షల కోట్లు పోగుబడ్డాయి. కోటీశ్వరుల పై ఒకే ఒక్కమారు మూడుశాతం పన్నువేస్తే ఐదు సంవత్సరాల పాటు హెల్త్‌మిషన్‌ను నిరాఘాటంగా నిర్వహించవచ్చు. రెండు శాతం పన్ను వేస్తే రానున్న మూడు సంవత్సరాల వరకు పౌష్టికాహారం అందించడానికి నిధులు కొరత వుండదు. 2017-2021 మధ్య గాలివాటంగా, అప్పనంగా లాభాలు సంపాదించిన కంపెనీలపై 20 శాతం పన్నువేస్తే రూ. 1.79 లక్షలు కోట్లు వస్తుంది. దీంతో దేశంలోని ప్రాథ మిక పాఠశాల టీచర్లలో 50 లక్షల మందికి సంవత్సరానికి సరిపడే వేతనాలు ఇవ్వవచ్చు. పేరుమోసిన బడా కంపెనీలపై ఒకటి, రెండుశాతం పన్ను వేసినా దేశంలో చాలా సమస్యలను పరిష్కరించవచ్చునని రకరకాల మార్గాలను ఆక్స్ఫామ్ నివేదిక సూచించింది. కానీ ప్రభుత్వం అవేమీ పట్టించుకోవడంలేదు. సంపద కేంద్రీకృతం కాకుండా చూడాలంటే, సహేతుకమైన పన్నుల విధానం అమలు తప్పనిసరి అవుతుంది. ●

# భద్రతా మండలిని సంస్కరించాలి

కనుమ ఎల్లారెడ్డి

ఐక్యరాజ్యసమితి, భద్రతా మండలిలో ఎప్పటి నుంచో ఐదు దేశాలకే శాశ్వత హోదాఉంది. ఆరవ దేశం చేరికపై భారత్ పేరు అప్పుడప్పుడు వినిపించినా అదంతా ఓనాటకం. శాశ్వతహోదా ఉన్న దేశాలు అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ మొదలగు దేశాలు ఏనాడైనా సమష్టిగా కూర్చొని మాటలాడుకున్నట్లు ఎక్కడా కనిపించదు.ఉట్టిగానే భారత్‌కు శాశ్వత హోదా ఇవ్వడం సముచితం అని ఆయాదేశాలు పలుకుతున్నా అది నెరవేరేది కాదు. చైనా ఏనాడు కూడా భారత్‌కు మద్దతు ఇవ్వదు. భారత్‌కు ఆరవ దేశంగా అవకాశం ఇవ్వదు. పైగా అడ్డుపుల్ల వేస్తుంది. అన్ని దేశాలు ఒకవేళ ఒప్పుకున్నా తన కున్న వీటో అధికారంతో తోసిపుచ్చుతుంది. అందుకే ఆయా రాజ్యాలు ఏక సమావేశం కావడం లేదు.ఇదంతా వీటో పవర్ తెస్తున్న చిక్కు. ముందు వీటో పవర్ రద్దు చేయాలి. ఈ పవర్‌రద్దు చేయాలి అంటే అదిఅగ్ర దేశంతోసహా అన్ని రాజ్యాలు పూనుకోవాలి. దానికి అవి సుముఖంగా ఉండవు. భద్రతా మండలిలో తలవని తలంపుగా భారత్ శాశ్వత హోదాలో చేరితే అటుచైనా, ఇటుపాక్ తాళలేవు. భారత్ చేరికను అవి ఎట్టి పరిస్థితుల్లో చేరానివ్వవు. ఇక్కడ పాక్‌కు ఆ అధికారం లేకపోయినా నక్కజిత్తులతో అది శాశ్వత రాజ్యాలతో రాయబారం నడుపుతుంది. ఫ్రాన్స్ దేశం భారత్‌కు సంపూర్ణ మద్దతు అంటుంది. కాని ఆచరణలో అది జరగదు. రష్యా అయితే ఒకే మాట మీద నిలబడుతుంది. భారత్‌కు అన్ని హంగులు, లక్షణాలు ఉన్నాయి అని చెబుతుంది. ఇలా నాలుగు శాశ్వత రాజ్యాలు చెప్పకనే చెబుతాయి. కాని చైనా మాట వరుసకు కూడా భారత్ పేరు ఎత్తదు. ఆరవ దేశంగా భారత్‌యే కాక సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, జర్మనీ ఇత్యాది దేశాలు కూడా భద్రతా మండలిలో శాశ్వత హోదాలో చేరాలి అని ఉవ్విళ్లూరుతున్నాయి. కాని అది నెరవేరే లక్ష్యం కనుచూపు మేరలోకనిపించడం లేదు. అసలు ఏ దేశాన్ని కూడా చేర్చుకోవాలని అనే ధ్యాస కూడా లేదు. మాదే జరగాలి. మేము మాత్రమే ఉండాలి అనే ధోరణి కనిపిస్తోంది. సంస్కరణలు ఎన్నో చేస్తున్నాయి. అటువంటప్పుడు భద్రతా మండలిలో ఎందుకు సంస్కరణలు తేలేకపోతున్నారు. శాశ్వత హోదాగల దేశాలు ఆలోచించాలి. ఊహు అటువంటివి ఆయా దేశాలు ఆలోచించవు. వివిధ దేశాల శిఖరాగ్ర సమావేశాలలో భద్రతా మండలిని సంస్కరిస్తాం అని ఊదరగొడుతుంటాయి. అప్పుడు మాత్రమే భారత్ పేరు గుర్తువస్తుంది. తర్వాత ఆ ఊసే ఉండదు. ఆ రాజ్యాలు వివిధ రాజకీయాలతోను, కార్యకలాపాలతోను మునిగి ఉంటాయి. వాస్తవంగా చొరవ తీసుకోవాలి.అంటే అమెరికానే ముందడుగు వేయాలి. క్యాలెంటరు ఇయర్‌లో భద్రతామండలి సమావేశం కేవలం శాశ్వత సభ్యదేశాలే పాల్గొనాలి అని ఒకతారీఖు కేటాయించాలి. ఆ సభ్య దేశాల సమావేశంలో ఒక ఆచరణాత్మక నిర్ణయాన్ని ఉమ్మడిగా ప్రకటించాలి.వీటో అధికారం రద్దు చేయాలి. ఒకవేళ సమావేశానికి ఏ దేశమైనా హాజరు కాకపోతే తొలగించి మరో దేశాన్ని చేర్చుకునే అంశాన్ని పరిశీలించాలి. ఇదంతా పారదర్శకంగా జరగాలి. సభ్య దేశాలు అన్ని ఒక మాటకు కట్టుబడిఉండాలి. అప్పుడు కాని భద్రతా మండలిలో ఆరవ దేశంకాదు. మరిన్ని దేశాలు చేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది. లేకపోతే భద్రతా మండలిలో సంస్కరణలు జరగవు. అంతా ఎండమావే. విస్తరణ అనే మాట ఉండదు. ●

# ఉక్కు ఉద్యమానికి ముగింపు లేదా?

రామ కిష్టయ్య సంగన భట్ల

విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో పెద్ద ఎత్తున ఉద్యమించి సాధించుకున్న విశాఖ ఉక్కుపరిశ్రమ ప్రైవేటీకరణకు సిద్ధమైన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వైఖరికి, ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా మరో ఉద్యమానికి తెరలేచి మూడేళ్లు అయింది. విశాఖపట్టణంలో ఉక్కుపరిశ్రమ కోసం జరిగిన ఉద్యమం. ఈ ఉద్యమాన్ని తెన్నేటి విశ్వనాథం నాయకుడై ముందుడి నడిపించారు. తాటికొండ ఎమ్మెల్యే టి. అమృతరావు, పత్తి శేషయ్యలాంటి నాయకులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. నాటి దేశ ప్రధాని ఇందిరా గాంధీ 1970 ఏప్రిల్ 10 విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పనున్నట్లు పార్లమెంటులో ప్రకటించింది. కర్మాగారం కోసం కురుపాం జమీందారులు 6000 ఎకరాలను 1970 లో దానం చేశారు. 1970 జూన్‌లో ఏర్పాటు చేసిన స్థల పరిశీలన కమిటీతో కర్మాగారపు ప్రణాళికలు మొదలయ్యాయి. 1971 జనవరి 20న ఇందిరాగాంధీ చేత కర్మాగారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. 26వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కర్మాగారం ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనికి 10 వేల కోట్ల రూపాయలతో 20 ఎకరాల భూమి నిచ్చి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకరించింది. 1977లో నిర్మాణం మొదలైంది. 1979లో రష్యాతో ఒప్పందం కుదుర్చుకున్నారు.రూ.3897.28 కోట్లఅంచనాతో 3.4 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగార నిర్మాణం ప్రారంభించారు. కానీ నిర్మాణంలో ఎన్నో అడ్డంకులు ఎదురు కావడం, ప్రభుత్వాలు మారడం వలన ఇది పూర్తికావడానికి 20 ఏళ్లు పట్టింది.పూర్వ సంయుక్త రష్యా సహకారంతో నివేదికలో అనేక మార్పులు చేర్పులు జరిగాయి. నాటి సిఎం బ్రహ్మానంద రెడ్డి కృషికి 1980లో ఇందిరాగాంధీ చొరవతోడై, ఫలితంగా 80నుండి 1983 వరకు విశాఖ ఉక్కుకర్మాగారం వేగం పుంజుకుంది. రష్యాతో సాంకేతిక ఒప్పందం చేశారు. 1980 నవంబరులో దస్తూర్-కో సమగ్ర నివేదిక సమర్పించింది.కోక్ ఒవెన్, సెగ కొలిమి, సింటర్ ప్లాంట్ల రూప కల్పనకై జరిగింది. 1982 ఫిబ్రవరి రాష్ట్రీయ ఇస్పాత్ నిగం లిమిటెడ్ ఏర్పడింది. 1982 ఏప్రిల్ నెలలో వైజాగ్ స్టీల్,భారతీయ ఉక్కు సంస్థ ఉండి విడివడిగా గుర్తింపు పొందినది. వైజాగ్‌స్టీల్‌గా ప్రసిద్ధమైన విశాఖ ఉక్కు కర్మాగారం భారతదేశంలోని అత్యాధునికమైన ప్రభుత్వరంగం ఉక్కు తయారీదారు. ఇది, విశాఖపట్టణం నగరానికి దాదాపు 26 కిలోమీటర్ల దూరంలో, జర్మనీ, సోవియట్ రష్యాల సాంకేతిక సహకారంతో నిర్మించబడింది.1987 డిసెంబరు నాటికి కర్మాగారం నిర్మాణం పూర్తయ్యింది.1990 సెప్టెంబరులో ఉత్పత్తి ప్రారంభమైంది. అప్పటికి నిర్మాణ వ్యయం రూ.9వేల కోట్లకు చేరుకుంది.1992 ఆగస్టు 8న అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు విశాఖ ఉక్కు కర్మాగారాన్ని జాతికి అంకితం చేశారు. మొదట్లో ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మొదటగా నిలిచింది. 1994లో మొదటిసారిగా రూ.50 కోట్ల నికర లాభాలను ఆర్జించింది. కానీ కర్మాగారం నిర్మాణం కోసం నిధులు లేకపోవడంతో ఇతర సంస్థలపై ఆధారపడటంతో 1998-



2000 సంవత్సరంలో ఖాయిలా పరిశ్రమలా మిగిలింది.ఈ సందర్భంగా ఉక్కు కార్మికసంఘాలు అనేక ఉద్యమాలు చేపట్టడంతో కేంద్రప్రభుత్వం దిగివచ్చి ఎక్కువ వడ్డీలను ఈక్విటీగా మార్చడం జరిగింది.ఆ తర్వాత ఉక్కు ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచ శ్రేణి ఉక్కు కర్మాగారంగా నిలబడింది. కర్మాగారం ఉత్పత్తులు మన్నిక కలిగినవిగా దేశ విదేశాలలో పేరుగన్నవి. సంస్థ రాబడిలో 80% జపాన్, జర్మనీ, అమెరికా సంయుక్త రాష్ట్రాలు,దుబాయ్, సింగపూర్, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా దేశాలకు చేయబడుతున్న ఎగుమతుల ద్వారానే వస్తున్నది. 33వేల ఎకరాలలో విస్తరించి ఉన్న వైజాగ్ స్టీల్,భారతదేశంలో తీరప్రాంతలో ఉన్న ఉక్కు కర్మాగారం 3.6ఎంటిగా ఉన్న ఉత్పత్తి సామర్థ్యాన్ని 6.3 ఎం.టికి పంపించే రూ.8,692 కోట్ల విస్తరణ ప్రాజెక్టును నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ 2009 మే 29న ప్రారంభించారు. మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిపాలనలో దాని ఉత్పత్తి సామర్థ్యం పెంచారు. 2010 నవంబరు 10న నవరత్న హోదా పొందినది. కర్మాగారం విస్తరించి ఉన్న ప్రాంతం భారదేశం, ఆసియా మైనర్‌లలోనే అతిపెద్దది. సంవత్సరానికి 21మిలియన్ టన్నుల సామర్థ్యం ఉన్నప్పటికీ, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ముడి పదార్థాల కొరత, కొవిడ్ 19మహమ్మారి, మార్కెట్ తిరోగమన కారణాల వల్లే 7.3మిలియన్ టన్నుల ఉత్పత్తిసామర్థ్యంకు తగ్గింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత ఇనుప ఖనిజం గనులు లేకపోవడం వల్ల యేటా విశాఖ స్టీల్ సుమారు మూడువేల కోట్లు ఇనుప ఖనిజం కోసం అదనంగా ఖర్చుచేస్తున్నది. టాటాస్టీల్, స్టీల్ ఆథారిటీ ఆఫ్ ఇండియా, జిందాల్ స్టీల్, ఇతర ప్లాంట్లకు స్వీయ ముడిసరుకు సమకూర్పులేకుండా, నేషనల్ మినరల్ కార్పొరేషన్ నిర్వహణలో బైలాదిలా గనులు,ఆస్ట్రియా నుండి ముడి బొగ్గు సరఫరాపై విశాఖ ప్లాంట్ ఆధారపడి ఉండడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి.ఇలా మరోరెండేళ్ల పాటు నష్టాలు రావడం తథ్యమనే భావనతో, కేంద్ర ప్రవేటీకరణ నిర్ణయం తీసుకుంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీమాంధ్ర, తెలంగాణకు చెందిన నేతలు పోరాటాలు, కొందరి ప్రాణత్యాగంతో పోరాడి సాధించకున్న విశాఖ ఉక్కుసంస్థ నేడు ప్రవేటుపరం కావడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చాయి.'విశాఖ ఉక్కువ ఆంధ్రప్రదేశ్ ప్రజలహక్కు' అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తోంది. వైజాగ్ స్టీల్‌ను ప్రవేటీకరణ చేయవద్దంటూ అధికార వైఎస్‌ఆర్సీపీతో పాటు టీడీపీ,వామపక్షాలు గళమెత్తాయి. సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్,ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్,ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌లతో కూడిన ఉమ్మడి కార్యాచరణ కమిటి (జెఏసి)పేరిట ఉద్యోగులు ప్రైవేటీకరణ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనను ఉధృతం చేసే కార్యాచరణ చేపట్టారు.విశాఖ స్టీలు కర్మాగారాన్ని అమ్మాలనే కేంద్రప్రభుత్వం ప్రయత్నాలను మూడేళ్ల కాలంగా ఎదిరిస్తూనే ఉన్నారు. నిరసన గళాలు ప్రకటిస్తూనే ఉన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవం పేరిట అన్ని ప్రాంతాలలో అఖిలపక్ష సమవేశాలు,కోటి సంతకాల సేకరణ ఉద్యమాల లాంటివి నానాటికి ఉధృతంఅవుతున్నాయి. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం పురుడు పోసుకుని మూడేళ్లు పూర్తి అయింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేటీకరణ నిర్ణయం మానుకోవాలి. ●

26-2pg5fBVGT.qxd:26-2pg5fBVGT.qxd 1/1/02 5:59 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
26-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 26 పేజీలు: 16 వెల: 6.50



## హౌతీలపై సంకీర్ణ సేనలు మళ్లీ వైమానిక దాడులు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారులు దాడులను ఆపకపోవడంతో సంకీర్ణ సేనలు నాలుగోసారి వైమానిక దాడులను చేపట్టాయి. ఈ విషయాన్ని పెంటగాన్ ధ్రువీకరించింది. అమెరికా, యుకె యుద్ధవిమానాలు మొత్తం ఎనిమిది ప్రదేశాల్లోని 18 లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. ముఖ్యంగా ఆయుధ నిల్వలు ఉన్న గోదాములు, డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, రాడార్లు, తిరుగుబాటుదారులు ఉపయోగించే హెలికాప్టర్‌ను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. మరోవైపు యుకె కూడా ఈ దాడులను ధ్రువీకరించింది.'కచ్చితమైన గురితో చేసిన ఈ దాడులు హౌతీల సామర్థ్యాలను దెబ్బతీస్తాయి. వారు ప్రపంచ వాణిజ్యాన్ని ఇబ్బంది పెట్టాలని చూడటమే కాకుండా.. అమాయకపు మెరైన్ల ప్రాణాలకు ప్రమాదంగా పరిణమించారు.

నవంబరు నుంచి వాణిజ్య నౌకలపై 45 దాడులు చేశారు. తాజా దాడులకు ఆస్ట్రేలియా, బహ్రెయిన్, కెనడా, డెన్మార్క్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్ సహకరించాయి' అని పెంటగాన్ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆ తర్వాత అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ మాట్లాడుతూ.. 'హౌతీలపై చర్యలకు అమెరికా ఏమాత్రం వెనుకాడదు. ప్రజలు ప్రాణాలను, స్వేచ్ఛా నౌకాయానం కొనసాగించి వాణిజ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకొంటుంది' అని అన్నారు. మరోవైపు హూతీలు తాజాగా అమెరికా పతాకంతో వెళుతున్న ఎంబి ట్రోన్ అనే చమురు ట్యాంకర్‌పై దాడి చేశారు. గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో ఈ దాడి జరిగింది. హౌతీ ప్రతినిధి యాహ్యా సారెయా ఆదివారం మాట్లాడుతూ.. 'పాలస్తీనాకు మద్దతుగా నౌకా మార్గంపై మా దాడులు కొనసాగుతాయి' అని పేర్కొన్నాడు.

## సీట్లసర్దుబాటులో మమతతోనే మడతపేచీ

### అసోం, మేఘాలయ ఆఫర్ ఇస్తున్న కాంగ్రెస్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 25:** ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్‌వాదిపార్టీలతో సీట్ల సర్దుబాటుచేసుకున్న కాంగ్రెస్ పార్టీకి ఇపుడు పశ్చిమబెంగాల్, మహారాష్ట్రల్లో సీట్ల సర్దుబాటు శిరోభారం కానున్నది. సమస్యలు, చిక్కులు సవాళ్లు ఎదురవుతున్నాయి. కొన్నినెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇండియా బ్లాక్ తన ప్రచారాన్ని బిజెపిని కట్టడిచేసేందుకు నిర్ణయించుకుంది. సీట్ల సర్దుబాటుపరంగా బెంగాల్‌లో మమతా బెనర్జీ టిఎంసి దిగిరావడం లేదు. ఎన్నికల్లో సోలోగానే వెళతామని ఇప్పటికే సీఎం మమతా బెనర్జీ ప్రకటించారు. మరోవైపు అస్సాం, మేఘాలయల్లోకూడా కొన్నిస్థానాలి స్తామని ఆఫర్ ఇస్తున్నా టిఎంసి పట్టించుకోడం లేదు. రాష్ట్ర కాంగ్రెస్ యూనిట్‌పరంగాచూస్తే చీఫ్ అధిర్‌రంజన్‌చౌదరి పదిస్థానాలు కావాలని కోరుతుంటే టిఎంసి మాత్రం కేవలం రెండే రెండుస్థానాలకు ఆఫర్‌ఇచ్చింది.

కాంగ్రెస్ పార్టీ తమ ప్రతిపాదనలన్నింటినీ తిరస్కరించిందని అందువల్లనే మేం సోలోగా వెళుతున్నామని బెనర్జీ వెల్లడించిన వెంటనే కాంగ్రెస్ చీఫ్ అధిర్‌రంజన్‌చౌదరి మమతా బెనర్జీ పచ్చి అవకాశవాది అంటూ ధ్వజమెత్తారు. ఈరెండుపార్టీలు బెంగాల్‌లో ఒక నిర్ణయానికి రాలేకపోతున్నాయి. దీనికితోడు ఆధిర్‌రంజన్ టిఎంసీని మరోసారి ఇరుకునపెడుతూ ఆపార్టీలోనే అంతర్గతంగా కాంగ్రెస్‌తో వెళ్లాలా వద్దా అని సతమతం అవుతున్నారని విమర్శించారు. వారు సందిగ్ధంలో ఉన్నారని, అధికారికంగా కూటమి ముగిసిందని కూడా చెప్పలేకపోతున్నారని, పార్టీలో ఒక వర్గం సోలోగానే వెళ్లాలని డిమాండ్‌చేస్తోందని, ఇండియా కూటమి కాకుండా వెళ్లాలని చెపుతున్నారని అయితే బెంగాల్‌లోని మైనార్టీల ఓట్లు వారికి దక్కవని ఆధిర్ అన్నారు. మరో వర్గం కాంగ్రెస్‌తో జతకలవాలని, కూటమితోను కలిసి వెళ్లాలనికోరుతుంటూ మూడో వర్గం ఎటూచెప్ప లేని స్థితిలో ఉందన్నారు. కూటమికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే మోడీప్రభుత్వం ఈడీ, సిబిఐ లను తమపైకి ఎక్కుపెడుతుందన్న భయాలు వ్యక్తంచేస్తున్నారని అందువల్లనే టిఎంసి సీట్ల సర్దుబాటుకు రాలేకపోతున్నదన్నారు. వీటన్నింటి క్రమంలో మమతా బెనర్జీ రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్రలో పాల్గొనలేదు. ఇందుకోసం ఇపుడు హడావిడిగా అయినా ఉమ్మడిప్రచారం కొనసాగించాలని ప్రముఖులు సూచిస్తున్నారు.

ఇక మహారాష్ట్రలో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. మహావికాస్ అగాడి, కాంగ్రెస్, శివసేన, శరద్ పవార్ ఎన్సీపీలతో చర్చలు తుదిదశలో ఉన్నాయి. ప్రతిష్టంభన తొలగించేందుకు రాహుల్ ఒకసారి థాకరేతో మాట్లాడారని సమాచారం. ముంబయిలో ఆరు లోక్‌షభ స్థానాలు అంటే ముంబయి సౌత్‌సెంట్రల్; ముంబయి నార్త్ సెంట్రల్, ముంబయి నార్త్‌వెస్ట్ స్థానాల్లో పోటీకి కోరుతోంది.

థాకరే 18 లోక్‌సభస్థానాల్లో పోటీచేయాలని వాటిలోముంబయి, ముంబయి సౌత్, ముంబయి నార్త్‌వెస్ట్, ముంబయి నార్త్ ఈస్ట్, ముంబయి సౌత్ సెంట్రల్ స్థానాలున్నాయి. ఇద్దరు నాయకులు గంటకుపైగా చర్చలుజరిపి ఈ అనిశ్చితిని తొలగించుకునేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కాంగ్రెస్ నుంచి ముగ్గురు సీనియర్ నాయకులు మిలింద్ దియోరా, అశోక్‌చవాన్, బాబా సిద్ధికీలు పార్టీని వీడి వెళ్లిపోయారు. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పాటోల్ మాట్లాడుతూ ఎలాంటి అసమ్మతి కూటమివైపునుంచి లేదని, వివాదాలుకూడా లేవని ఎంవిఎ మిత్రపక్షాలు సజావుగా కొనసాగిస్తున్నాయన్నారు. సమన్వయం లేకపోవడంవల్ల అధికారంలోని మహాయుతికే దిక్కుతోచడం లేదన్నారు.



## మూడునెలలపాటు మన్‌కీబాత్‌కు విరామం

### మార్చిలోనే ఎన్నికల నోటిఫికేషన్ సంకేతాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** సార్వత్రిక ఎన్నికలకు కోడ్ అమలులోకి రానున్న క్రమంలో మూడునెలల పాటు మన్‌కీబాత్ కార్యక్రమం ఉండదని ప్రధానిమోడీ వెల్లడించారు. మార్చినెలలోనే లోక్ సభకు ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్నట్లు ప్రధాని సంకేతాలిచ్చారు.ప్రతినెలా చివరి ఆది వారం దేశప్రజలనుద్దేశించి చేసే ప్రధాని రేడియో ప్రసంగం మన్‌కీబాత్ ఎంతోప్రజాదరణ పొందింది. వచ్చే రెండుమూడునెలల్లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా ఈ కార్యక్రమానికి మూడునెలలపాటు విరామం ఇస్తున్నట్లు ప్రధానిమోడీ వెల్లడించారు. తాజాగా 110వ ఎపిసోడ్‌లోప్రసంగించిన ఆయన గతంలో మాదిరిగానే ఈమార్చిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకూ నిర్వహించిన 110 ఎపిసోడ్‌లుప్రభుత్వంతో ఎటువంటిప్రమేయం లేకుండా నిర్వహించామని, దేశ సామూహికశక్తి విజయానికి ఈప్రసారం అంకితమని మోడీ అన్నారు. ఇదిప్రజల కార్యక్రమమని ప్రజలకోసం ప్రజలచే రూపుదిద్దుకుందన్నారు. తదుపరి నిర్వహించేది 111వ ఎపిసోడ్ అని ఈ సంఖ్యకు విశిష్టత ఉందన్నారు. ఇంతకంటే గొప్ప విషయం ఏముంటుందన్నారు. ఇదిలాఉంటే 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలోకూడా మన్‌కీబాత్ కార్యక్రమానికి విరామం ఇచ్చారు.

## బాణా సంచా ఫ్యాక్టరీలో పేలుడు ఎనిమిది మందిమృతి

లక్నో, ఫిబ్రవరి 25: రాష్ట్రంలోని కౌశాంబి జిల్లాలోని ఒక బాణాసంచాఫ్యాక్టరీలో సంభవించిన భారీ పేలుడులో ఎనిమిది మంది వ్యక్తులుమరణించారు. మరికొంతమంది తీవ్ర గాయాలపాలయ్యారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసి అగ్నిప్రమాదానికి గలకారణాలను అన్వేషిస్తున్నారు. ఇప్పటివరకూ ఫ్యాక్టరీలో చిక్కుకున్న పది మంది బాధితులను బయటికి తెచ్చారు. వీరిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

## జోడోన్యాయ్‌యాత్రలో రాహుల్‌తో నడిచిన అఖిలేష్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ నేత ఎంపి రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్రలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అగ్రామీదుగా వెళుతున్న యాత్రలో రాహుల్‌తోపాటు అఖిలేష్‌కూడా పాల్గొన్నారు. సమాజ్‌వాదిపార్టీ, కాంగ్రెస్ పార్టీలమధ్య సీట్ల పంపకాలపరంగా నెలకొన్న అనిశ్చితిని తొలగించేందుకు ప్రియాంక గాంధీ రంగంలోకి దిగడంతో మొత్తం సీట్లు ఖరారు కాగలిగాయని నేతలు చెపుతున్నారు. ఈక్రమంలోనే అఖిలేష్ రాహుల్ జోడోయాత్రలో పాల్గొన్నారని అంచనా. పశ్చిమవైపునుంచి తూర్పునకు సాగించిన జోడోయాత్రతో ప్రతిపక్షాలన్నీ ఇపుడు ఒకే వేదికపైకి రాగలవన్న అంచనాతో ఉన్నారు. టిఎంసి చీఫ్ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈ ర్యాలీకి దూరంగా ఉన్నారు. ఆమె రాష్ట్రంలో జరిగినప్పటినుంచి కూడా ఆమె దూరంగానే వ్యవహరించారు. సీట్ల పంపకాల సందర్భంగా నెలకొన్న అభిప్రాయభేధాలే ఇందుకు కారణమని తెలుస్తోంది. బెంగాల్‌లో తమకు ఎదురైన అనుభవంనుంచి బయటపడేందుకు కాంగ్రెస్ పార్టీ తృణమూల్ కాంగ్రెస్‌కు అస్సాం, మేఘాలయ రాష్ట్రాల్లోకూడా కొన్ని స్థానాలు ఇచ్చేందుకు ఆఫర్ ఇచ్చింది. ఈ రాష్ట్రాల్లో టిఎంసి ప్రధాన ప్రతిపక్షంగా ఉంది. కొన్ని చోట్ల కాంగ్రెస్‌ప్రతిపక్షంగా నిలిచింది. అఖిలేష్ యాదవ్‌ను కలుసుకోవడం ద్వారా ప్రియాంక గాంధీ వాద్రా జరిపిన విస్తృత చర్చలవల్లనే యుపిలో 17 స్థానాలకు కాంగ్రెస్ పోటీచేయనున్నట్లు తేలింది. ప్రతిగా కాంగ్రెస్ ఒక స్థానం మధ్యప్రదేశ్‌లోఎస్పీకి ఇస్తుంది. రాష్ట్రయూనిట్‌చీఫ్ కమల్‌నాథ్ ఉన్న స్థానాన్ని ఎస్పీకి ఇస్తోంది. యుపిలో కూడా రాయ్‌బరేలి, అమేథి వంటిస్థానాలతోపాటు వారణాసి స్థానంనుంచి కూడా కాంగ్రెస్ పోటీలో ఉంటుంది. ఇతర స్థానాల పరంగాచూస్తే కాన్పూర్‌నగర్; ఫతేపూర్‌సిక్రీ, బన్స్గాంవ్, షహారన్‌పూర్; ప్రయాగరాజ్; మహారాజ్‌గంజ్; అమ్రోహా, ఝాన్సీ, బులంద్‌షహర్, ఘజియాబాద్; మథురా, సీతాపూర్, బారాబంకి, డియోరియా స్థానాల్లో కాంగ్రెస్ పోటీలో ఉంటుంది. గత ఎన్నికల్లో బిజెపి 80 స్థానాల్లో 71స్థానాలు గెలిచింది. మిత్రపక్షం అప్నాదళ్ రెండుస్థానాల్లో గెలిచింది. 2019లో బిజెపి ఓట్లశాతం కూడా పెరిగింది. సంఖ్యాపరంగా స్థానాలు తగ్గాయి. పార్టీ 62 స్థానాల్లో గెలిచింది. సమాజ్‌వాదిపార్టీ ఐదుస్థానాలుగెలిచింది. మాయావతి బహుజన్‌సమాజ్‌పార్టీ పదిస్థానాల్లో గెలతిస్తే కాంగ్రెస్ కేవలం రాయ్ బరేలినుంచి మాత్రమే గెలిచింది.

## సమాధిలోనే దైవసన్నిధిచేరిన ఆచార్యచంద్రశేఖర్‌జీ



**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 25:** ప్రముఖ ఆధ్యాత్మిక జైనమతగురువు ఆచార్య విద్యాసాగర్ మహరాజ్ సజీవంగా సమాధిలోకి వెళ్లారు. సల్లేఖ్‌నా పేరిట చేసే ఈ ఆచార సాంప్రదాయంలో జైనగురువు స్వచ్ఛందంగా సమాధిలోకి వెళ్లి తుదిశ్వాస విడిచేందవరకూ దీక్ష నిర్వహిస్తారు. ఈ ప్రక్రియనే జైన మతస్తులు ఆధ్యాత్మిక స్వచ్ఛతగా చెపుతుంటారు. ఛత్తీస్‌ఘర్‌లోని రాజ్‌నందన్‌గాంవ్ జిల్లా చంద్రగిరితీర్థ్ క్షేత్రంలో ఆచార్య సల్లేఖ్‌నా తీసుకున్నట్లు మఠం ప్రకటన వెలువరించింది. ఉదయం 2.35 గంటలకు సమాధుల్లోకి వెళ్లారని గడచిన మూడురోజులుగా సల్లేఖ్‌నా కొనసాగిస్తున్నారని దీనివల్ల స్వచ్ఛదంగానే తుదిశ్వాస విడిచేందుకు దీక్ష తీసుకుంటారన్నారు. ఆహారం, కనీసం ద్రవపదార్థాలు కూడా తీసుకోలేదనని జైన మఠంప్రకటనలో వివరించింది. వాస్తవానికి మహరాజ్ గడచిన ఆరునెలలుగా డోంగార్‌ఘర్‌లోనే బసచేసారని, గత కొన్నిరోజులుగా అస్వస్థులయ్యారని మఠంప్రతినిధులు చెప్పారు. గడచిన మూడురోజులనుంచే దీక్షనుప్రారంభించారని అన్నారు. ఆదివారంరోజే భారీ ప్రదర్శనగా అంతిమయాత్రను నిర్వహించి తుదిక్రతువులు కూడా పూర్తిచేసారు. గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రధానిమోడీ డోంగార్‌ఘర్ తీర్థ్ సందర్శించి ఆచార్య ఆశీస్సులు తీసుకున్నారు. ఆచార్య దైవసన్నిధికి చేరుకున్నారన్న సమాచారంతో ప్రధానిమోడీ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి కూడా ఆచార్య మహామునిరాజ్ సమాధిలో దైవసన్నిధికి వెళ్లారని, దేశానికి ప్రత్యేకంగా జైనమతానికి ఆధ్యాత్మికతను చాటిచెప్పిన మహనీయుడని అన్నారు.

## ఐఎన్ఎల్డీ చీఫ్ నాఫేసింగ్‌రాఠీ కాల్చివేత

**ఛండీఘర్, ఫిబ్రవరి 25:** హర్యానాలో ఇండియన్‌నేషనల్ లోక్‌దళ్ రాష్ట్ర చీఫ్ నాఫేసింగ్ రాఠీని గుర్తుతెలియని దుండగులు కాల్చి చంపారు. పార్టీ సీనియర్‌నేతల సమాచారం ప్రకారం జజ్జర్ జిల్లాలో రాఠీ తన ఎస్‌యువి వెళుతున్న సమయంలోనే సమీపంలోకి వచ్చిన గుర్తుతెలీని దుండగులు అతి దగ్గరనుంచి కాల్పులు జరిపి హతమార్చారని చెపుతున్నారు. జజ్జర్‌లోని బహదూర్‌ఘర్ పట్టణంలో ఈసంఘటన చోటుచేసుకుంది. ఐఎన్ఎల్డీ నేత అభయ్ చౌతాలా తమ నాయకుడు రాఠీని దుండగులు కాల్చి చంపారని పోలీసులకు సమాచారం ఇచ్చారు. రాఠీకి సరైనభద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని, ఆతనికి ప్రాణ హాని ఉందని ముందునుంచే పలుపర్యాయాలు హెచ్చరించినా పట్టించుకోలేదన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రులు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్‌చేసారు.





# ఆధ్యాత్మిక నిలయాన్ని రాజకీయ వేదిక చేయొద్దు!

## 35 సంవత్సరాల్లో ఏనాడు గోపాలకృష్ణారెడ్డి మాట్లాడలేదు: ధర్మకర్తల మండలి ఆవేదన



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న చైర్మెన్,సభ్యులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** దివ్యక్షేత్రం ప్రతిష్టను దిగజార్చేలా శ్రీకాళహస్తి తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి వ్యవహారించటం శోచనీయం అని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు శ్రీనివాసులు వారి సహాచరులు అన్నారు. ఆదివారం శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలుగుదేశం నాయకుని తీరును నిశితంగా ఖండించారు. తెలిసి తెలుసుకోకుండా దేవస్థానం ఖ్యాతిని దిగజార్చేటట్లు వ్యవహారించటం తగదన్నారు. ఇటీవల తెలుగుదేశం నేత చేసిన ఆరోపణలను ఖండిస్తూ బహిరంగ విచారణకు తాము సిద్ధమన్నారు. సూక్ష్మనందికి సంబంధించి తొలగించారని గంటలు అమ్ముకున్నారని చేసిన ఆరోపణలను ఖండించారు. 35 సంవత్సరాలపాటు పరిపాలించిన సుధీర్ రెడ్డి తండ్రి ఏ నాడు దేవస్థానంను దిగజార్చే విధంగా మాట్లాడలేదన్నారు. మరి సుధీర్‌రెడ్డి ఎందుకు దేవస్థానం ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహారిస్తున్నారని శివమెత్తారు.

ఈ విలేకరుల సమా వేశంలో బోర్డు సభ్యులు బుల్లెట్ శ్యాం, మున్నా రాయల్,రమాప్రభ, కొండూరు సునీత, శ్రీలక్ష్మి, నీలా, చింతామణి పాండు, జూలుగంటి సుబ్బా రావు,పాలమంగళం రవి, నరసింహారాజు, భాస్కర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న కల్వకుంట్ల కవిత

## ఆమెకు ఘనస్వాగతం పలికిన ముంగండ ప్రజలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం ముంగండ గ్రామంలో 400 సంవత్సరాల చరిత్ర కలిగిన గ్రామ దేవత ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాన్ని కోనసీమలోని అత్యద్భుత ఆలయంగా పునం ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవిత విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో అర్చకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ముత్యాలమ్మ అమ్మవారి దయ ముంగండ గ్రామ స్థులపైన అలాగే ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల పైన ఖచ్చితంగా ఉంటుందని రెండు రాష్ట్రాలు అమ్మవారి దయ వల్ల అభివృద్ధి చెందుతాయని కవిత అన్నారు. ముంగండ గ్రామం ఎంతో ఘన



చరిత్ర కలిగిన గ్రామమని కవిత చెప్పారు.

# జగన్ పథకాలు కొన్ని బాగున్నాయి

## వాటిని కొనసాగిస్తూ కొత్తవాటిని అమలు చేస్తాం

## ఎన్నికల్లో చంద్రబాబు సిఎం కావడం ఖాయం

## టిడిపిలో అసంతృప్తులు పాలపొంగులాంటివి

## తెలంగాణ ఎన్నికలకు ముందే షర్మిల వచ్చి ఉంటే బాగుండేది

## ఉమ్మడి అనంతలో 14కు 12 సీట్లు గెలుస్తాం

## మాజీ ఎంపి జెసి దివాకర్ రెడ్డి

**అనంతపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త బ్యూరో :** రాష్ట్రంలో వైఎస్.జగన్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలలో కొన్ని బాగున్నాయి, నేనుకూడా ఒప్పుకుంటున్నా, టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత జగన్ పథకాలను కొనసాగిస్తూ కొత్త పథకాలు అమలు చేస్తామని సీనియర్‌నేత, అనంతపురం మాజీ ఎంపి జెసి దివాకర్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎపి రాజకీయాల్లోకి తెలంగాణ ఎన్నికలకు ముందే షర్మిలా రెడ్డి వచ్చి ఉంటే బాగుండేదని, షర్మిల ట్రైన్ మిస్స య్యిందని, షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ అభ్యర్థులు బరిలోకి దిగడంవల్ల వైసిపి ఓట్లు చీలుతాయని ఆయన వెల్లడించారు. ఆదివారం అనంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జెసి దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత రాజకీయాలపై స్పందించారు. ఎపిలో ఎలక్షన్ వేడి లేదని, నాకు ఇంకా రాజకీయాల వాసన పోలేదని, అందుకే ప్రస్తుత రాజకీయాలపై స్పందించాలనుకున్నాను అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎలాగైనా జగన్‌ను గద్దె దించాలని చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు వారి ఆత్మీయులకు కూడా కొన్ని చోట్ల టికెట్‌లు ఇవ్వలేదన్నారు. సర్వేల ఆధారంగా గెలుపే ధ్యేయంగా చంద్రబాబు అభ్యర్థులను ఎంపిక చేశారన్నారు. టికెట్ రాని వారికి అసంతృప్తి సహజమని, మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి చంద్రబాబుకు అత్యంత సన్నిహితులని అయినా మార్పు తప్పలేదన్నారు. పెనుకొండ మాజీ ఎమ్మెల్యే బికె పార్థసారథి పార్టీలో సీనియర్ అని, పార్టీ కోసం ఎంతో కష్టపడ్డార న్నారు. వివిధ కారణాల వల్ల వారికి



కూడా పార్టీ టికెట్ ఇవ్వలేక పోయిందన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన అంత మొం దించాలన్న లక్ష్యంతో టిడిపి వ ఖ ం ద ు ె క ళ ు తోందని, ఇందుకు అన్ని పార్టీలు ఏకమయ్యాయని, అందులో భాగంగా షర్మిలా రెడ్డి కూడా జగన్ గద్దె దించేందుకు ముందుకు వచ్చిందని ఆయన అభిప్రాయ పడ్డారు. తెలుగుదేశం పార్టీలో నేతలందరూ ఐక్యంగా అభ్యర్థుల విజయం కోసం పని చేస్తారని, పార్టీ అంతా ఏకతాటిపై ఉందన్నారు. అభ్యర్థుల ఎంపికలో తెలుగుదేశంలో నిన్న ఉన్నంత అసంతృప్తి, టెన్షన్ ఇవాళ లేదని జెసి అభిప్రాయ పడ్డారు. ఈ అసంతృప్తి అంతా పాలపొంగు లాంటిదని ఆయన చెప్పారు. నాలంటి వాళ్ళకు కూడా జగన్ అధికారంలోకి రాకూడదని ఉందని, ఓట్లు చీలకుండా ఉం దేందుకు బిజెపితో పొత్తుకావాలనే కోరుకుం టున్నామని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంపై వ్యతిరేకత బాగా ఉందని ఆయన వెల్లడించారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబు ఖచ్చితంగా సిఎం అవుతారని జెసి దివాకర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేనలకు ఎన్ని సీట్లు వస్తాయో తాను చెప్పలేను కానీ,వచ్చే ఎన్నికల్లో అనంతపురంజిల్లాలో మాత్రం 14కు గాను టిడిపి పార్టీకి 12 సీట్లు వస్తాయని ఆయన జోస్యం చెప్పారు.

**జెసి పవన్ రెడ్డికి టికెట్ విషయం తెలియదు:** వచ్చే ఎన్నికల్లో లోక్‌సభకు టిడిపి టికెట్ జెసి పవన్ రెడ్డికి ఇస్తున్నారా? అని విలేకరులు ప్రశ్నించగా, తన కుమారుడు పవన్ రెడ్డికి టికెట్ ఎక్కడా? అన్న విషయం తనకు తెలియదని మాజీ ఎంపి జెసి దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానాన్ని మా సోదరుడు, నా కుమారుడు పవన్ రెడ్డిలు కలసిన మాట వాస్తవమన్నారు. మా కుటుంబానికి ఒక్క టికెట్ అని మాత్రం చంద్రబాబు మాకు చెప్పలేదన్నారు. జగన్ సభలకు జనం ఇతర జిల్లాల నుండి వస్తున్నారు? మందు, ముక్కా ఉంటేనే జగన్ సభలకు జనం వస్తున్నారని ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# తిరుమల సమాచారం



## అందరికీ సంతృప్తికరంగా నేడు నిర్ణయం

### కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంపు

### నేటి బోర్డు సమావేశంలో కల్యాణకట్ట క్షురకులకు న్యాయం

**తిరుమల,ఫిబ్రవరి 25ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తిరుమల తిరుపతిదేవస్థానంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంతృప్తికరంగా వేతనాలు పెంపు జరగనుంది. ఇప్పటికే అందుకుంటున్న వేతనాలకు అదనంగా మరో ఐదారువేల రూపాయల వరకు వేతనం పెరిగే అవకాశాలు ఉన్నాయి.

అదేగాక కల్యాణకట్టలో పీస్‌రేట్ క్షురకులు తమకు కనీస వేతనం ఇవ్వాలని ఇప్పటికే నిరసన కార్యక్రమాలు ప్రకటించారు. ఈ నేపధ్యంలో వీరికి కూడా సముచిత న్యాయం కల్పించడానికి టిటిడి పాలకమండలి నిర్ణయం తీసుకునే సూచనలు ఉన్నాయి. సోమవారం తిరుమలలో జరిగే టిటిడి పాలకమండలి సమావేశంలో సొసైటీ ఉద్యోగులకు పెరిగిన వేతనాలు లాగే కాం ట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంపు విషయంగా శుభవార్తగా ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే టిటిడి చైర్మన్‌గా భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒగా ఏవి ధర్మారెడ్డి ఇద్దరూ కూడా భక్తుల సదుపాయాలతో బాటు అంకిత భావంతో భక్తులకు సేవ లందిస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. తాజాగా నేడు జరగనున్న పాలకమం డలి సమావేశంలో ఈ ఉద్యోగులకు శుభవార్త రానుండటంతో బాటు వచ్చే ఆర్థిక సంవత్స రంలో మార్కెటింగ్ కొనుగోళ్ళు, తిరుపతి నగ రం పుట్టినరోజును క్యాలండర్‌లో చేర్చే అంశం, ఇంకా మరికొన్ని అంశాలు చర్చకు రానున్నాయి. అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించే సూచనలు కనిపిస్తున్నాయి.

# నేటి నుండి ద్విసహస్రావధానం

## లోక రక్షణార్థం మాఘమాస సూర్యారాధన





అన్నదాన విరాళం అందచేస్తున్న దాతలు

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలుగు, సంస్కృతాంధ్ర భాషల్లో సోమవారం నుండి మార్చి 1 వరకు తెలుగు మరియు దేవభాష సంస్కృతంలో మాత్రమే ప్రత్యేకంగా వుండే శ్రీ దుర్గా సౌందర్యలహరి మహా శతావధానం నేటి విద్యార్థులకు, ప్రజలకు పరిచయం చేసే దిశగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణి శర్మ వారిచే ఈ నెల 26, 27, 28, 29 మరియు మార్చి 1 తేదీల్లో ఉదయం 9 నుండి 1 వరకు మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 8 వరకు 5 రోజుల పాటు నిర్వహించనున్నారు. సంస్కృతం, తెలుగు భాషా పరిరక్షణ దేవాలయాల బాధ్యతగా స్వీకరించి ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఇంద్రకీలాద్రి ఈవో కెఎస్ రామారావు తెలిపారు. అవధాన సహస్రఫణి, బృహత్ ద్విసహస్రావధాని వంటి బిరుదాంకితులు బ్రహ్మశ్రీ డా॥ మాడుగుల నాగఫణిశర్మ నేతృత్వంలో ఈనెల 26 నుండి మార్చి 1 వరకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆదేశం మేరకు ప్రతిష్టాత్మకంగా శతావధానం నిర్వహిస్తున్నామని తెలిపారు. 126మంది పృచ్ఛకుల ప్రశ్నలకు సమాధానం ఇచ్చే ఈ బృహత్ సాంస్కృతిక కార్యక్రమాన్ని భవిష్యత్ తరాలకు భాషను, సాహిత్యాన్ని, సంస్కృతిని అందించేందుకు నిర్వహిస్తున్నామన్నారు.

**అన్నదాన విరాళ:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిర్వహించే నిత్య అన్నదాన పథకమునకు విశాఖపట్నంకు చెందిన కె.వెంకటేశ్వర రావు, జయంతి'లు రూ.1,00,000/- లు విరాళాన్ని ఆలయ ఈవో కె.ఎస్ రామారావు'కు, రాజమండ్రికి చెందిన ఎ చిన్న సత్యనారాయణ కుటు ంబ సభ్యులతో సహా రూ.1,00,000/-లు విరాళ్యాన్ని ఆలయాధికారులకు అందచేయగా, స్వామి అమ్మవార్ల దర్శనానంతరం దుర్గమ్మ చిత్రపటం, ప్రసాదం, అందజేశారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు.

**దుర్గమ్మ సన్నిధిలో హారికథా శ్రవణం :** ఆదివారం దుర్గమ్మ సన్నిధిలో కథకురాలు డా॥ సప్పా భారతి (భాగవతారిణి) శ్రీ పార్వతీ కళ్యాణం హారికథా శ్రవణం చేయగా దశిక రమేష్ హార్మోనియం,పొడుగు ప్రభాకర్ మృదంగ సహ కారంతో భక్తులకు శ్రవణానందం గావించారు.

**మాఘ ఆదివారం సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో మాఘమాసం ఆదివారం సందర్భంగా సూర్యోపాసనను అర్చకులు నిర్వహించారు. ఆదిత్యహృదయం, అరుణ సౌర పారాయణలతో స్తుతిస్తూ అంగన్యాస కరన్యాస సూర్యనమస్కారాలతో సూర్యారాధన గావించి, శ్రీ స్వామివారికి ధూప, దీప నైవేద్యాలు, భక్తులకు ప్రసాద పంపిణీ గావించారు.

# కడియం నర్సరీలకు కేసీఆర్ అండగా నిలిచారు

## తెలంగాణలో హరితహారం కొనసాగించాలి: ఎమ్మెల్సీ కవిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** దేశంలోనే గాక ప్రపంచంలో ఎంతో గుర్తింపు పొందిన తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీ రంగానికి తెలంగాణా ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో తోడ్పాటు ఇచ్చారని ఆయన కుమార్తె ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఆదివారం ఆమె కడియం నర్సరీలను సందర్శించారు. ఈ సందర్భంగా కడియపులంక శ్రీ సత్యదేవ నర్సరీలో విలేఖరులతో మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం హరితహారం పేరుతో కోట్లాది రూపాయలతో మొక్కలను కడియం నర్సరీల నుండి కొనుగోలు చేసిందన్నారు. ఈ ప్రాంతంలో వేలాది ఎకరాల్లో ఈ నర్సరీలు విస్తరించి ఉండటం అభినందనీయమన్నారు. దేశంలో ఏ మూలకెళ్ళినా కడియం నర్సరీ మొక్కలు కనిపిస్తుంటాయన్నారు. తెలంగాణా రాష్ట్రాన్ని పచ్చదనంతో విరాజిల్లేలా కెసిఆర్ అద్భుతమైన హరితహారం కార్యక్రమం నిర్వహించినట్లు కవిత పేర్కొన్నారు. ఈ పథకాన్ని నూతన ప్రభుత్వం కొనసాగించి తెలంగాణలో పచ్చదనం పెంపొందించడంతో పాటు కడియం నర్సరీ రైతులకు అండగా నిలవాలని




సూచించారు. ఈ నర్సరీ మొక్కల ప్రత్యేకతలు వాటి పెంపకం తీరుతెన్నులను నర్సరీ రైతులు పుల్లా ఆంజనేయులు, వీరబాబు, రాజశేఖర్‌లు వివరించారు.అనంతరం పుల్లా చంటి నర్సరీని సందర్శించారు. ఆ నర్సరీలో ఏర్పాటు చేసిన అయోధ్య రామ మందిరం కూర్పును పుల్లా పెద్ద సత్యనారాయణ కవితకు చూపించారు. అలాగే పల్ల వెంకన్న నర్సరీని కవిత సందర్శించారు. కవితకు తొలుత నర్సరీ రైతులు పల్ల సత్తిబాబు, సుబ్రహ్మణ్యం, గణపతి, వెంకటేష్, వినయ్‌లు మొక్కను ఇచ్చి ఘనస్వాగతం పలికారు.

# మధ్యవర్తిత్వం ద్వారా వివాదాలు పరిష్కారం కావాలి

## సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.శ్రీనరసింహా

**విజయనగరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి :** వివాదాల పరిష్కారం కోసం న్యాయస్థానాల ఆశ్రయించిన వారు సంత్సరాల తరబడి న్యాయం కోసం వేచి చూడాల్సిన అవసరం లేకుండా మధ్యవర్తిత్వం ద్వారా వాటిని పరిష్కరించేందుకు న్యాయవాదులు ప్రయత్నించాల్సి ఉందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహా అన్నారు. మారుతన్న పరిస్థితుల్లో మనదేశం ప్రపంచ లీడర్‌గా రూపొందోంతని, దీనిని దష్టిలో ఉంచుకుని న్యాయవ్యవస్థలోనూ మార్పులు రావాల్సి ఉందన్నారు. అన్నదమ్ముల మధ్య ఏర్పడిన ఆస్తి వివాదం పరిష్కారం కావాలన్నా, భార్యభర్తల మధ్య స్పర్థలు ఏర్పడితే వారు విడిపోవాలనుకున్నా అటువంటి సమస్యల పరిష్కారం కూడా 20 ఏళ్ళు అవసరమా అనేది ఆలోచించాల్సి ఉందన్నారు. పాత జిల్లా కోర్టు ఆవరణలో నిర్మించనున్న జిల్లా కోర్టు కాంప్లెక్స్ నూతన భవన సముదాయానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహా ఆదివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాకూర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కోర్టు నూతన భవనాల నిర్మాణానికి రూ.20 కోట్లను మంజూరు చేసింది. 6.58 ఎకరాల విస్తీర్ణంలో సెల్లార్ కాకుండా ఆరు



అంతస్తుల్లో ఆధునిక వసతులతో రోడ్లు భవనాలశాఖ ఆధ్వర్యంలో ఈ భవనాలను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిప్ నరసింహా మాట్లాడుతూ కొత్తగా న్యాయవాద వృత్తిలోకి ప్రవేశిస్తున్న యువతీ యువకులు జిల్లా కోర్టుల్లో తమ వృత్తిని ప్రారంభించేలా సీనియర్ న్యాయవాదులు వారిని ప్రోత్సహించాల్సి ఉందన్నారు.రాష్ట్రంలో కోర్టుల్లో మౌళిక వసతులు కల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.186 కోట్లు కేటాయించి ఇందులో తొలి విడతగా రూ.45కోట్లు విడుదల చేయగా, రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా రూ.30కోట్లు అందజేసిందని, మొత్తం రూ.75 కోట్లతో రూ50 కోట్ల మేరకు పాత పనులకు బిల్లులు చెల్లించామన్నారు. మిగిలిన రూ.20 కోట్లను మార్చి నెలాఖరులోగా ఖర్చు చేయాల్సి ఉందన్నారు. విజయనగరం ప్రాంతా చారిత్రక వైభవాన్ని ప్రతిబించేలా ఇక్కడ న్యాయస్థానాల భవనాలకు అకృత్లును రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ప్రత్యేక శ్రద్ధ రూపొదించారని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ యు దుర్గాప్రసారావు చెప్పారు. ఈ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు కోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎస్ శ్రీరాం సహ పలువురు న్యాయమూర్తులతో తోడ్పాటు అందించారని చెప్పారు. రాష్ట్ర అడ్వకేట్ జనరల్ ఎస్ శ్రీరాం మాట్లాడుతూ ఈ భవనాల నిర్మాణం సకాలంలో పూర్తయ్యేలా పూర్తి సహకారం అందిస్తామన్నారు. జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ నమ్మిగడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా జడ్జి బి.సాయి కల్యాణ్‌చక్రవర్తి, బార్ అసోసియేష్ ప్రస్తుత అధ్యక్షుడు దామోదరావు, మాజీ అధ్యక్షుడు కె.వి.ఎస్ తమ్మన్నశెట్టి, రాష్ట్ర బార్ కౌన్సిల్ అధ్యక్షుడు గంటా రామారవు తదితరులు ప్రసంగించారు. జిల్లా ఎస్పీ దీపిక పాటిల్ మాట్లాడుతూ న్యాయధికారుల సహకారంతో చిన్న పిల్లపై అత్యాచారాలు సంబధించి ఫోక్స్ కేసులు త్వరితంగా పరిష్కరించి నిందుతులకు శిక్ష పడేలా చేయగలుగుతున్నట్లు చెప్పారు. జిల్లా కోర్టు భవినాలను రెండేళ్ల వ్యవధిలో నిర్మాణం పూర్తి చేసేలా జిల్లా యంత్రాంగం ద్వారా సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర నాగలక్ష్మి చెప్పారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహా దంపతులను, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తులను జిల్లా కోర్టు న్యాయవాదులు, న్యాయాధికారులు, కోర్టు సిబ్బంది ఘనంగా సత్కరించారు.



రైతులతో కలసి ధర్నా చేస్తున్న యార్లగడ్డ వెంకట్రావ్

# ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలి : యార్లగడ్డ

## రైతుల నిరసన దీక్షకు సంఘీభావం

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** రైతుభరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రైతుల ధాన్యం కొనుగోలు చేసి నెలన్నర గడుస్తున్నా వాటి బకాయిలు చెల్లించకపోవటం దారుణమని గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్ధి యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వంపై మండిపడ్డారు. రైతులకు ధాన్యం బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కృష్ణాజిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో ఆదివారం ఉదయం రైతుల చేపట్టిన నిరసనదీక్షకు వెంకట్రావ్ సంఘీభావం తెలిపారు. ముందుగా అంబేద్కర్ వి గ్రహానికి పూలమాలలు వేసిన వెంకట్రావ్ రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 8వతేదీన ప్రభుత్వం అకస్మాత్తుగా ధాన్యం కొనుగోలు ఆన్‌లైన్ నిలిపివేసిందని తెలిపారు. అప్పటి నుండి రైతుల ధాన్యం డబ్బులు చెల్లించకుండా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుందని ఆరోపించారు. ఆరుగాలం కష్టపడి అపులు చేసి పంటలు పండిస్తే చివరకు పంటను కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులు కూడా చెల్లించకుండా రైతులను ఇబ్బందులు పెట్టడం దారుణమన్నారు. జిల్లావ్యాప్తంగా ఆర్‌బికేల ద్వారా రైతులనుండి కొనుగోలు చేసిన ధాన్యం బకాయిలు దాదాపు రూ.300కోట్ల వరకు ఉన్నాయని, ఒక్క కృష్ణా జిల్లాలోనే రూ.15కోట్లు రైతులకు బకాయిలు ఉన్నాయని వివరించారు. మిచౌంగ్ తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇంతవరకు ఇవ్వలేదని తక్షణం ధాన్యం బకాయిలతోపాటు తుఫాను పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వంలో తుఫాను కారణంగా రంగుమారి ముక్కిపోయిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసి అప్పటి టిడిపి ప్రభుత్వం రైతులను ఆదుకుందని గుర్తు చేసారు. చంద్రబాబు ప్రభుత్వ హాయాంలో రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇచ్చేవారని ఈప్రభుత్వం వచ్చిన తరువాతర రాయితీ ఊసే ఎత్తటంలేదని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రైతు పచ్చగా ఉంటేనే దేశం బాగుంటుందని తక్షణం రైతుల సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈసందర్భంగా పలువురు వైసిపి కార్యకర్తలు వెంకట్రావ్ సమక్షంలో టిడిపిలో చేరారు. తెలగురైతు జిల్లా అధ్యక్షులు మొవ్వా వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతునాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, వేములపల్లి శ్రీనివాసరావు, దయాల రాజేశ్వరావు, మూల్పూరి వెంకటరత్నం, వేగిరెడ్డి పాపారావు, కాటూరి విజయభాస్కర్, మండవ లక్ష్మీ, కొండేటి కొండలరావు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిని ఆధ్యాత్మిక నగరంగా మారుస్తా..

## ప్రొఫెషనల్ వింగ్ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి

**తొట్టంబేడు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజవర్గాన్ని తిరుమలవలె ఆధ్యాత్మికనగరంగా మారుస్తానని, నిరుద్యోగులకు ఉపాధి, ఐటిహబ్ ఏర్పాటు, స్కిట్ కళాశాలకు పూర్వవైభవం తెప్పిస్తానని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణానికి సమీపంలోని బైపాస్‌రోడ్డు ఉన్న ఎన్‌విఎస్ కళ్యాణ మండపంలో టౌన్ హాల్ మీటింగ్ ప్రొఫెషనల్ కనెక్ట్ విత్ లీడర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలుగు ప్రొపెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు తేజస్విని, పార్టీ అధ్యక్షులు సుమంత్‌రావు, శ్రీకాళహస్తి నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్షుడు మోహన్‌లాల్, డాక్టర్ చందనస్రవంతి, డాక్టర్ పవన్, ప్రముఖ న్యాయవాదులు భక్తవత్సవనాయుడు, కుమార్, కమలాకర్ తదితరులు విచ్చేశారు. ఈసందర్భంగా బొజ్జల సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ పలువురు యువత, నాయకులు అడిగిన ప్రశ్నలకు ఎంతో చక్కగా సమాధానం ఇచ్చారు.శ్రీకాళహస్తిలో నేడు ప్రశాంత వాతావరణం లేక అవినీతి, అరాచకాలకు నిలయంగా మారిందని తనపైనే 14 కేసులు పెట్టారన్నారు. తొట్టంబేడు మండలంలోని కజారియా టైల్స్ పరిశ్రమ వచ్చిందన్నారు. ప్రస్తుత ఎంఎల్‌ఏ ప్యాక్టరీల నుంచి కమీషన్ తీసుకుంటున్నారని




సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జలసుధీర్‌రెడ్డి, వేదికపైన హాజరైన నాయకులు

ఆరోపించారు. తాను, తన భార్య రిషితారెడ్డిలు ఇంటింటికి బొజ్జల కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ప్రజల స్థితిగతులను తెలుసుకుంటున్నామని ఇప్పటికే 80శాతం పూర్తిచేశామన్నారు. శివరాత్రి వచ్చిందంటే ఆనందపడేది ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి ఒక్కరే అన్నారు. గత ఏడాది శివరాత్రికి భూగర్భడ్రైనేజీ పనులు, నేడు శివరాత్రి సమీపిస్తుండడంతో రోడ్లు తవ్వకాలు చేసి ప్రజల ను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దోచుకోవడం.. దాచుకోవడం తప్ప వైకాపా ప్రభుత్వంలో ఏమీ లేదన్నారు. శివం టు శివం ఒడ్డుకు రూ.14కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.29కోట్లుపైగా ఖర్చుచేయాల్సి ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంను గెలిపించి ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబునాయుడును చూడాలని, ఇక్కడ తన గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కుప్పంతో సమానంగా శ్రీకాళహస్తిని అభివృద్ధి చేస్తారా? అని ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సుధీర్‌రెడ్డి బదులిస్తూ తప్పకుండా చేస్తామన్నారు. మరో వ్యక్తి శ్రీకాళహస్తిలో శాంతిభద్రతలు పూర్తిగా గాడితప్పాయని, రౌడీరాజ్యంగా మారిందన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ల్యాండ్ యాక్ట్ కాదని, ప్రభుత్వం దీన్ని అమలు చేస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత ఏం చేస్తారని అడగ్గా పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు దీన్ని రద్దుచేస్తారని తెలిపారు. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ రెడ్‌బుక్ ఎలా ఉందో తాను కూడా తన కంప్యూటర్‌లో నమోదు చేశానన్నారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మన్నవరంలో బెల్‌ఫ్యాక్టరీను పునరుద్దరించాలని కోరగా కేంద్ర సమస్య అని అయినా తాను ఈసమస్యపై పోరాడుతామన్నారు. కాగా సోమశిల స్వర్ణముఖిలను పూర్తిచేయాల్సిన అవసరం ఉందని సుధీర్‌రెడ్డికి వివరించారు. అనంతరం పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి, పార్లమెంటు కోశాధికారి కంటా రమేష్, డాక్టర్ ఉమేష్‌రావు, నెమళ్ళూరుసుబ్రమణ్యం, శ్రీకాళహస్తి జడ్పీటిసి వెంకటసుబ్బారెడ్డి, ఏర్పేడు జడ్పీటిసి తిరుమలయ్య, మాజీ జడ్పీటిసి వెంకటాచలం, మాజీ సర్పంచ్ మునిరత్నం, రంగినేని చెంచయ్యానాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కామేష్‌యాదవ్, గాలిమురళీనాయుడు, పొన్నారావు, చెలికంపాపిరెడ్డి, పేరం ధనంజయులు నాయుడు, రేణిగుంట మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 26 ఫిబ్రవరి, 2024




# శ్రీ కృష్ణదేవరాయలు, వంగవీటి మోహనరంగా విగ్రహాల ఆవిష్కరణ

ఎంపీ వై వి సుబ్బారెడ్డి, ఆడారి ఆనంద్‌కుమార్


8లో



## రాజ్యసభ సభ్యుడుకి వెల్లివిరిసిన శుభాకాంక్షలు



11లో

## యాదవ భవన నిర్మాణానికి ఎంవివి ఆర్థిక సహాయం

8లో

## ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు బెదిరింపు కాల్స్

ఎంపికి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు -కేసు నమోదు..దర్యాప్తు


10లో

## నేడు డయల్ యువర్ మేయర్, జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహణ



నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్ పిఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

విశాఖ నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో డయల్ యువర్ మేయర్, జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం ఫిబ్రవరి 26వ తేదీన సోమవారం ఉదయం 10గంటల నుంచి 11గంటలవరకు డయల యువర్ మేయర్,జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిచబడుతుందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, నగర కమీషనర్ సీఎం సాయికాంత్‌వర్మ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో పారిశుద్ధ్యం పట్టణ ప్రణాళిక విభాగం మొక్కల విభాగం రెవిన్యూ యు సి డి ఇంజనీరింగ్ మొలగు విభాగాలకు మిగతా 8లో

## ఘనంగా ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ప్రారంభం

విశాఖకు పెరగనున్న పర్యాటకుల తాకిడి : వైవి. సుబ్బారెడ్డి


8లో



## యాదవ భవనానికి తనవంతుగా కోటి రూపాయలు ప్రకటన

వెలగపూడి రామకృష్ణ బాబు ఒక్క ఇల్లు అయినా పేదలకు ఇచ్చారా -యాదవ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ -తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి -సర్వత్ర హర్షం వ్యక్తం చేసిన యాదవ సంఘ సభ్యులు -ఆనందం వ్యక్తం చేసిన ఎంపీ వైవి సుబ్బారెడ్డి, పలువురు మంత్రులు


8లో

## వైభోగంగా ఉపమాక వెంకన్న పెండ్లి రాట ఉత్సవం

తరలివచ్చిన భక్తులు గోవింద నామస్మరణతో మారుమ్రోగిన వెంకన్న ఆలయం


11లో

## ఏపీపీఎస్సీ గ్రూప్-2 వ్రాత పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సీపీ రవిశంకర్


10లో

## జనసేన అధ్యక్షులు నిర్ణయాన్ని తప్పకుండా గౌరవిస్తాను

జనసేన నాయకులు పరుచూరి భాస్కరరావు వెల్లడి



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎన్నికలలో బరిలో అనకాపల్లి నుంచి ఉమ్మడి అభ్యర్థిగా కొణతాల రామకృష్ణని ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తాను గౌరవిస్తానని అనకాపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి పరుచూరి భాస్కరరావు తెలిపారు అనకాపల్లి టికెట్ ప్రకటన అనంతరం తీవ్ర అసంతృప్తికి గురైన కార్యకర్తలతో పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. గత ఐదు సంవత్సరాలుగా అనకాపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తనకు అన్ని విధాలుగా సహకరించిన జనసైనికులు అందరూ పార్టీ అధినేత నిర్ణయాన్ని గౌరవిస్తూ ఎన్నికల్లో అనకాపల్లి సీటు జనసేన కు కేటాయించడం జరిగింది అని మిగతా 8లో

## 39వ అఖిల భారత ప్రధాన పోర్టుల కబడ్డి ఛాంపియన్ షిప్ 2024 విజేత చెన్నై పోర్టు



8లో

# అభివృద్ధే ధ్యేయంగా జగనన్న పాలన...

జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధికి దిక్సూచి...
-9వ వార్డులో 48వ రోజుకు చేరుకున్న పాదయాత్ర -తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన ద్వారానే తూర్పు నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని సంక్షేమ పథకాలను అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే రాబోయే ఎన్నికల్లో మళ్ళీ సీఎంగా పట్టాభిషేకం చేద్దామని ఎంపీ ఎంవివి సత్యనారాయన పిలుపు నిచ్చారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈమేరకు 48వ రోజు ఆదివారం హనుమంతవాక జంక్షన్ నుంచి వార్డు కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతి దాస్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో 48వ రోజుల నుంచి నియోజకవర్గంలో పాదయాత్రగా సంక్షేమసారధి జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించే దిశగా సమిష్టిగా ఆయనకే మద్దతుపలుకుతామని ప్రజలు అంతున్నారన్నారు. ఈకార్యక్రమంలో మహిళలు పార్టీ శ్రేణులు అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు చైర్మన్లు వివిధ అనుభంద సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.



టీడీపీ,జనసేన, బీజేపీ సమిష్టి కృషితో

## వైసీపీ ఆరాచక పాలనకు చరమగీతం

జనసేన టీడీపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి కొణతాల


8లో

## ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి మహిళా సాధికారతతోనే సాధ్యం..

జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ -ఘనంగా జిల్లా మహిళా విభాగం సమీక్షా సమావేశం -పాల్గొన్న ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, జిల్లా అధ్యక్షులు బొడ్డెడ ప్రసాద్


8లో

## అన్ని వర్గాలతో పాటు పదవుల్లో యాదవులకి పెద్దపీట వేసిన నాయకుడు జగనన్న : అవంతి


8లో

## ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి మహిళా సాధికారతతోనే సాధ్యం..

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రాష్ట్రంలో6 మహిళా సాధికారత ద్వారానే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని సీఎం జగనన్న నమ్ముతున్నారని, పథకాలు కూడా ప్రతి దశలో నిజమైన మహిళా సాధికారత లక్ష్యంగా సామాజిక అభివృద్ధి దిశగా ఉన్నాయని స్త్రీలు అంటే ఆకాశంలోసగం అనే నానుడి ఉందని, రాజకీయంగా ఆర్థికంగా ఇతర అంశాలలో వారికి నిజంగా మనం సగం వాటి ఇస్తున్నామా లేదా అని మన గుండెల మీద చెయ్యివేసుకుని ఆలోచించాలని తారువలో నిర్వహించిన జిల్లా మహిలా విభాగం సమీక్షా సమావేశంలో వైసీపీ పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు అనురాధ పేర్కొన్నారు. మహిళలు తమ కాళ్లపై తాము నిబడి దేశానికిదిశానిర్దేశం చేయాలనే ఉద్దేశ్యంతో నామినేటెడ్ పదవుల్లో 50శాతం మహిళలకు ఇచ్చే విధంగా చట్టాన్ని రూపొందించామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలిపారని అన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) ద్వారా దాదాపు రూ. 95.867.10కోట్లు, 3,43,02,005 మంది మహిళా లబ్ధిదారులకు మరియు ప్రత్యేక ప్రయోజన బదిలేర (నాన్-డిబిటీ) ద్వారా దాదాపు రూ. 75,670,05 కోట్లు 30,76,018మంది మహిళా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చేందుకు గానూ ఖర్చు చేశారని సామాజిక ఆర్థిక అభివృద్ధి, సంక్షేమం మహిళలు, పిల్లల రక్షణ, ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, పోషణ జీవనోపాధి, దూషణ ఉంచి రక్షణ, వంటి వివిధ పథకాలను నవరత్నాలు గొడుగు కిందకు తీసుకొస్తూ వైఎస్ఆర్ ప్రభుత్వం అత్యధికంగా రూ. 55,015,20 కోట్లతో మహిళల కోసం ప్రత్యకంగా జెండర్ బడ్జెట్ను ప్రవేశపెట్టిందని ఆమె పేర్కొన్నారు. అదే విధంగా వంద శాతం మహిళలు బాలికనే లక్ష్యంగా చేసుకుని మొత్తం 17పథకాలకు 2022-23ఆర్థిక సంవత్సరంలో 27,697,57 కోట్ల బడ్జెట్ కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, దేవరాపల్లి, మాడుగుల కోటపాడు మండలాల పార్టీ అధ్యక్షులు జిల్లా మహిళా విభాగం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాదవ భవనానికి తన వంతుగా కోటి రూపాయలు ప్రకటన

### కృతజ్ఞతలు తెలిపిన యాదవ అసోషన్ ఆఫ్ నార్త్ అమెరికా-వ్యవస్థాపకులు మధుసూదన్ సంపత్



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

విశాఖ యాదవ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు కనుమూరి నాగేశ్వరరావు గుడివాడ అమర్నాథ్ మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు విశాఖ ఎండాడ దిశా పోలీస్ స్టేసన్ సమీపంలో 50 సెంట్లు భూమి కేటాయించిన ముఖ్యమ ంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎంవివి సత్యనారాయణ యాదవ సంఘం భవన నిర్మాణానికి గాను కోటి రూపాయలు విరాళం, భవన నిర్మాణానికి భవనస్ట్రక్చర్ ఇంటీరియల్ డిజైన్స్ దగ్గరుండి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తానని భవనానికి సంబంధించిన వసతలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా ఒక్కసారిగా ఎంవివి సత్యనారాయణను మాదవ సంఘసభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. ఒక బిల్డర్‌గ నాకున్న 40ఏళ్ళ అనుభవాన్ని పరిజ్ఞానాన్ని ఉపయోగించి రాష్ట్రంలోనే ఇప్పుడు నిర్మించబోవు భవనానికి మంచి గుర్తింపు వచ్చేలా భవన నిర్మాణాన్ని చేపట్టేందుకు తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా ప్రసుత్తం కడుతున్న యాదవ సంఘం భవన నిర్మాణానికి గాను తనను కూడా ఒక సభ్యునిగా చేర్చాలని ఈసందర్భంగా ఆయన అన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో గత మూడు పరాయయాలుగా గెలుస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు యావ సామాజిక వర్గాన్ని ఎన్నికలలో విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుస్తానని అదేవిధంగా విశాఖ ఎంపీ సభ్యురాలుగా బొత్స ఝాన్సి అత్యధిక మెజార్టీతో గెలిచి విశాఖ ఝాన్సీ అత్యధిక మెజార్టీతో గెలిచి విశాఖ యాదవ సంఘానికి దోహదపడతారని ఈసందర్భంగా ఎంవివి సత్యనారాయణ అన్నారు. గత ప్రభుత్వం హాయంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు యాదవులకు ఒక్క సెంటు భూమైన కేటాయించారా అని ప్రశ్నించారు. ప్రస్తుతం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి యాదవులకు సమచిత స్థానం కల్పించారని ఎన్నో కీలక పదవులు కూడా ఇచ్చారని సందర్భంగా ఎంవివి సత్యనారాయణ గుర్తు చేశారు. ఈసందర్భంగా యాదవ సంఘం భవన నిర్మాణానికి గాను కోటి రూపాయలు ప్రకటించినందుకు ఎంవివి సత్యనారాయణకి పలువురు యావ సంఘ సభ్యులు మంత్రులు ఘనంగా దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## యాదవ భవన నిర్మాణాకి ఆర్థిక సహాయం అందజేసిన ఎంవివి

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జననేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, పెద్దల రాజ్యసభ సభ్యులు వై.వి సుబ్బారెడ్డి ఆశీస్సులతో నిర్మించ తలపెట్టిన యాదవ భవనానికి తన వంతు సాయంగా పెద్ద మనస్సుతో కోటి రూపాయలు విరాళం ప్రకటించిన మనస్సున్న ప్రజా నాయకులు విశాఖ ఎంపీ, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణకి కృతజ్ఞతలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైఎస్ఆర్‌సిపి బిసి విభాగం, యాదవ అసోసియేషన్ అఫ్ నార్త్ అమెరికా (వైఏఎన్ఏ) వ్యవస్థాపకులు మధుసూదన్‌సంపత్ తెలిపారు.

## శ్రీ కృష్ణదేవరాయలు, వంగవీటి మోహనరంగా విగ్రహాల ఆవిష్కరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

పద్మనాభ నగర్ లో ని కాపు కళ్యాణ మండపాన్ని పరిశీలించి శ్రీ కృష్ణదేవ రాయల విగ్రహాన్ని వంగవీటి మోహన్‌రంగా విగ్రహా విష్కరణ చేసిన రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి, వైఎస్ఆర్‌సిపీ పశ్చిమ నియో జకవర్గ సమన్వ యకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. ఆదివారం ఉదయం పద్మ నాభ నగర్ లోని రెండు కోట్ల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న కాపు కళ్యాణమండపాన్ని పరిశీలించి శ్రీ కృష్ణదేవరాయలు, వంగవీటి రంగా విగ్రహాన్ని రాజ్యసభ సభ్యులు ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వై వి సుబ్బారెడ్డి వైఎస్ఆర్‌సిపీ విశాఖ పార్లమెంట్ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మీ వైఎస్ఆర్‌సిపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని కొనియాడారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే ప్రభుత్వం వైఎస్ఆర్‌సిపీ ప్రభుత్వం అని అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరల ముఖ్యమంత్రి చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈనేపథ్యంలో ఆడారి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ కాపులకు అధిక ప్రాధాన్యత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చారని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ ప్రాంతంలో కూడా కాపు కళ్యాణ మండపం నిర్మాణానికి వర్యం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. 90వ వార్డులో 2.30కోట్ల రూపాయలతో వెంకటేశ్వర కాపు ఆలయ నిర్మాణాన్ని కూడా తర్వలో చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపీ పార్లమెంట్ పరిశీలకుల మల్ల విజయప్రసాద్ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు శ్రీకృష్ణ దేవరాయ కాపు తెలగ, బలిజ సంక్షేమ సంఘ సభ్యులు నియోజకవర్గం పరిధిలోని కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు ఇన్చార్జులు మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, అభిమానులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు కాపు సంఘ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నియోజకవర్గం లోని వార్డు కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు మండలపార్టీ అధ్యక్షులు సచివాలయ కన్వీనర్లు సీనియర్ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్‌సిపి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ మేయర్, జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహణ

7వ పేజీ తరువాయి..

సంబంధించిన సమస్యలను నగర ప్రజలు స్వయంగా 1800 425 00009 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ ద్వారా నగర మేయర్ దయం 10గంటల నుంచి 11గంటలవరకు తెలియజేయవచ్చునని ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆర్జీల ద్వారా సమస్యలను తెలియపరచుకోవచ్చునని నగర ప్రజలకు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.


ప్రభాత వార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలు అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా అవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజా జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎస్ రాయవరం, మాడుగుల, బుచ్చిపేట,
కె కోటపాడు, కోటవురట్ల

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/బి, దుర్గా గణపతి టెంపుల్ ప్రక్కన రోడ్డు, జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం-16, ఫోన్ నెం. 9848036312


## బాలలే దేశ సంపద



గాజువాక,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

బాలలే దేశ సంపద అని, వారు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండడం పైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అన్నారు. తాటి చెట్ల పాలెం, కంచరపాలెంలో గల మురికివాడలోని వీధి బాలలు, పేదరిక రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు చెందిన చిన్నారులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మురికి వాడల్లో నివసించే చిన్నారుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా డాన్ బాస్కో నవజీవన్ సంస్థకు చెందిన డైరెక్టర్ ఫాదర్ అరుల్ దాస్, ఫాదర్ కళ్యాణ్ బాబు మాట్లాడుతూ మురికివాడల్లో నివసిస్తున్న బాలల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని, స్వచ్ఛంద సంస్థలు తరచు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని అన్నారు. బాలలు వ్యక్తిగత పరిశుభ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయాదేవి, వారు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి అధ్యాపకరాలు వలీషా ప్రసంగించారు. అనంతరం కళాశాలలో ఇటీవల నిర్వహించిన చారిటీ షోల ద్వారా వచ్చిన ఆదాయంతో సుమారు 150 మందికి స్కూలు యూనిఫారాలు, టీషర్ట్‌లు పంపిణీ చేశారు. ఇటువంటి కార్యక్రమాలు క్రిస్టియన్ మిషనరీ సంస్థలు ఎక్కువగా నిర్వహించడం గర్వకారణమని సీనియర్ సిస్టర్ సంధ్య అన్నారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు, డాన్ బాస్కో సిబ్బంది, స్థానిక చిన్నారులు పాల్గొన్నారు.

## వైశాకి స్పోర్ట్స్ పార్క్ నూతన కార్యవర్గ 2024-26 ప్రమాణ స్వీకారం

మాధవధార, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



స్థానిక మురళి నగర్ పరిధిలో గల వైశాకి స్పోర్ట్స్ పార్క్ నూతన కార్యవర్గం ఆదివారం నాడు వైశాకి స్పోర్ట్స్ పార్క్‌లో ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది.వైశాకి స్పోర్ట్స్ పార్క్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడిందని ఎంఆర్ కే రంగారావు, కృష్ణప్రసాద్, శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, జీవితకాలపు సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం అధ్యక్షులుగా సనపల వరప్రసాద్, కార్యదర్శిగా పివిఎస్ రాజు, ఉపాధ్యక్షులుగా ఎస్ సత్యనారాయణ, చంద్రమౌళి కోశాధికారిగా మళ్ల రామకృష్ణ, ఉప కోసాధికారిగా కేకే సురేష్, ఉప కార్యదర్శిగా రఘురాం పండా, కనకరాజు కార్యవర్గ సభ్యులుగా అచ్యుత రామారావు, వెంకట్ రెడ్డి, మురళీధర్, టీఎస్ ఎన్.రాజు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, యడ్ల దేవుడు నాయుడు, సన్యాసిరావు, సుధాకర్ కలిసి నూతన కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, జీవితకాలపు సభ్యులు పృథ్వీరాజ్, రొంగలి జగన్నాథం, సంకు వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ బుచ్చయ్య చౌదరి, ఏవిఎన్ రాజు, పొందూరు సూర్యనారాయణ హాజరై పూర్వ కమిటీ సభ్యులను సాల్వాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ వైశాకి స్పోర్ట్స్ పార్క్ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తామని, జీవితకాలపు సభ్యుల సలహాలు తీసుకొని వైశాకి స్పోర్ట్స్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని అన్నారు.

## శ్రీ లీలా మాధవస్వామి దేవాలయంలో వైభవంగా మాఘ పౌర్ణమి వేడుకలు

### పుణ్యస్నానాలతో జనసంద్రమైన జలధార ప్రాంతం -వేలాదిగా తరలివచ్చిన భక్తజనం



మాధవధార,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఎంతో విశిష్టత కలిగిన మాధవధారలో గల శ్రీ లీలా మాధవస్వామి దేవాలయంలో ఆదివారం మాఘ పౌర్ణమి పురస్కరించుకొని వైభవంగా మాఘ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వరహానరసింహం, శ్రీనివాసం, గోవింద, రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో మాఘ పౌర్ణమి సందర్భంగా మాధవస్వామి ఆలయం వద్ద వేకువ జాము నుంచే భక్త జనం పోటెత్తారు. ఏటా మాఘమాసంలో ఈ ఆలయంలో ఉత్సవాలు జరగడం సంప్రదాయంగా వస్తోంది. పౌర్ణమి సందర్భంగా తెల్లవారు జాము నుంచి మాధవధార వద్ద గల జలధారలో స్నానాలు చేసి, పుణ్యస్నానాలతో జలధార ప్రాంతం అంత జనసంద్రంగా మారి కొలహాలంగా మారింది. మాఘమాసం మూడవ వారం మాఘపౌర్ణమి రోజు కావడంతో శ్రీ మాధవస్వామి తీర్ధ మహోత్సవం సందర్భంగా ఒరిస్సా, విజయనగరం, ఉమ్మడి విశాఖ జిల్లాల నుండి స్వామి వారిని దర్శనం కోసం భక్త జనం వేలాదిగా తరలి వచ్చి లీలా మాధవ స్వామి వారిని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. మాఘ పౌర్ణమి సందర్భంగా మాధవ స్వామి ఆలయ ప్రాంగణంలో సనపల.సూర్యనారాయణ,అన్నపూర్ణమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు సనపల సత్యనారాయణ, పద్మావతి దంపతులచే సుమారు 3000 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ పురాణాలు ప్రకారం పౌర్ణిమ నాడు తెల్లవారు ఝూమున వెళ్లి సముద్రస్నానము, జలధార స్నానం చేయడం మంచిదని పండితులు చెబుతున్నారని, పౌర్ణిమలలో కెల్ల మాఘమాసంలో వచ్చే పౌర్ణిమ, కార్తీక మాసంలో వచ్చే పౌర్ణిమ, వైశాఖ మాసంలో వచ్చే పౌర్ణిమలు ఎంతో ఉత్కృష్ట మైనవని, ఆ పూర్ణిమలలో చేసే దేవతారాధన మరింత శ్రేష్టమైనది.ఈ రోజున ఏ నియమాన్ని పాటించినా అది విశేష ఫలితం ఇస్తుందని భక్తుల విశ్వాసం అని అన్నారు. మాఘ పూర్ణిమ రోజు సముద్రస్నానం మహిమాన్విత ఫలదాయకమన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, మాధవధార గ్రామ స్థానికులు పలు ఏర్పాట్లు చేసి పర్యవేక్షణ చేశారు. ఈ కార్యక్రమంలో పప్పల వరహానరసింహం, పూజారి రాము, సునీత, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వరుస విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు పట్టవా

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు కృష్ణారావు

పాడేరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ఆశ్రమ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల వరస మరణాలపై రాష్ట్ర ప్రభుత్వం, అధికారులకు పట్టక పోవడం దారుణం అని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యులు కృష్ణారావు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కొయ్యూరు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో గత కొద్ది రోజులు నుండి విద్యార్థులు జ్వరాలతో బాధపడుతూ మెరుగైన చికిత్స నిమిత్తం కోర్ర ప్రవీణ్ అనే విద్యార్థికి విశాఖ కేజీహెచ్‌లో చికిత్స నిమిత్తం తీసుకు వెళ్ళగా అక్కడ వైద్యం పొందుతూ ఆదివారం తెల్లవారుజాము రెండు గంటల సమయంలో చనిపోవడం జరిగింది. గిరిజన సంక్షేమ ఆశ్రమ, గురుకుల పాఠశాలలలో చదువుతున్న గిరిజన పేద విద్యార్థులు గత ఏడాది నుండి ఈ ఏడాది వరకు వరుసగా విద్యార్థులు చనిపోతావున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించకపోవడం చాలా దుర్మార్గం అని, ఆశ్రమల్లో హెల్త్ అసిస్టెంట్లు నియమించాలి. ఆశ్రమల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అనేక ఉద్యమాలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని వారు ధ్వజమెత్తారు. విద్యార్థి చనిపోయిన చోట అధికారులు చేతులు దులుపుకోవడం కోసం నామమాత్ర మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు మరణాలు అరికట్టేందుకు అదేవిధంగా విద్యార్థుల రోగాల బారిన పడ కుండా ఉండేందుకు అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకుని ఉంటే ఎన్ని మరణాలు జరిగేవి కాదని 40 మంది విద్యార్థులు పైగా చనిపోయిన కూడా ఎందుకు చనిపోతున్నారు. కనీసం వాటి మీద పరిశీలించక పోవడం అంతకన్నా దుర్మార్గం ఇంకేం ఉండదని వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఆశ్రమల్లో హెల్త్ అసిస్టెంట్లు నియమించి, ప్రతి రెండు వారాలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి విద్యార్థుల మరణాలు అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కొయ్యూరు గురుకుల పాఠశాలలో చనిపోయిన విద్యార్థి కుర్ర ప్రవీణ్ కుటుంబానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆ కుటుంబానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కే వాసు, పి.రాజబాబు, పి.చిన్నబాబు పాల్గొన్నారు.

## 28న గైస్ కళాశాలలో అప్రెంటిస్ జాబ్ మేళా

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

స్థానిక గైస్ కళాశాలలో ఈనెల 28న అమైంటిస్ జాబ్ మేళా జరగనుందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.వి.రమణ తెలిపారు. ఏపీ టెక్నికల్ ఎడ్యుకేషన్ కమిషనరేట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మంగళగిరి, బోర్డ్ ఆఫ్ అటైటంటిస్ షిప్ ట్రైనింగ్, దక్షిణ ప్రాంతం, చెన్నై సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తీర్ణులైన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, ఇంజనీరింగ్ డిప్లొమా హోల్డర్లు, నాన్-ఇంజనీరింగ్ బిఏ, బిఎస్సి, బీకాం, బిసిఏ, బిబిఏ, మొదలైన కోర్సులు పూర్తి చేసిన గ్రాడ్యుయేట్ల అప్రెంటీస్ షిప్ జాబ్ మేళ ఈనెల 28న బుధవారం ఉదయం 9.80నుండి సాయంత్రం 4.830 వరకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సుమారు 20 నుంచి 80 సంస్థలు పాల్గొంటున్నాయని నిరుద్యోగ యువత ఈ అట్కంటిస్ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని డా. కె.వి రమణ కోరారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయకలయిక..

యలమంచిలి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థులు 1993/96 బిఏ విద్యార్థులు ఆదివారం డిగ్రీ కళాశాల ఆవరణలో ఆత్మీయ సమా వేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డా.చంద్రశేఖర్ పిడి పోలిరెడ్డి పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ పూర్వపు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షుడు కే.జానకి రామ్ ఆధ్వర్యంలో సహచర విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరికల పర్వం...



ఎటపాక, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండల పరిధిలోని కన్నాయి గూడెం గ్రామపంచాయితీలో కొండగట్టు గ్రామానికి చెందిన కుంజం పటేల్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి పదిహేను కుటుంబాలు వారు అరకు పార్లమెంట్ కార్యదర్శి ముచ్చా శ్రీనివాస్ నాయకత్వంలో రంపచోడవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వంతల రాజేశ్వరి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీలో చేరారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినామని అన్నారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు భద్రరావు, సీనియర్ నాయకులు సూరిశెట్టి సత్యనారాయణ, తోట రమేష్ ఐటిడిపి ఛాంపియన్ బాచినేని శ్రీకాంత్, పసుపులేటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలతో పాటు పదవుల్లో యాదవులకి పెద్దపీట వేసిన నాయకుడు జగనన్న అంటున్న అవంతి

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

విశాఖ జిల్లా స్థాయి యాదవ సామాజిక భవనం నిర్మాణంకై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో భీమిలి నియోజకవర్గం పరిది ఎండాడ జాతీయ రహదారిని ఆనుకుని 30 కోట్లు విలువైన అర ఎకరం స్థలంలో యాదవ సంఘం భవనం నిర్మాణంకి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగింది. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న భీమిలిలో యాదవ సామాజిక భవనం నిర్మాణంకి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి కానుమూరి నాగేశ్వరరావుకి అనిల్ కుమార్ యాదవ్ పట్ల అవంతి సంతోషంతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అవంతి ప్రజా ప్రతినిధులు సామాజిక భవనం నిర్మాణంకై వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ భీమిలిలో అధిక జనాభా ఉన్న యాదవులకు సామాజిక భవనం నిర్మాణానికై శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉందని, గత ప్రభుత్వాలు పాలనలో యాదవులను కేవలం ఓటు బ్యాంకు గానే చూసాయని, వైసిపి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రం పదవుల్లో నామినేటెడ్ పదవుల్లో సంక్షేమం పరంగా ఆర్థికంగా ఎదుగుదలలో ప్రతీ విషయంలో పెద్దపీట వేసి వారికి ఉన్నత స్థానం కల్పించారని, జగనన్న పాలనలో యాదవులకు పెద్దపీట వేసారని చెప్పడానికి చిన్న ఉదాహరణ విశాఖ జిల్లాలో కీలక మేయర్ పదవితో పాటు ఎమ్మెల్సీ వి.ఎం.ఆర్.డి.ఎ చైర్మన్ రాష్ట్రంలో అతి పెద్ద నియోజకవర్గం అయిన భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవులు ఇవ్వడం ఆ కులంపై జగనన్నకు ఉన్న ప్రేమ ఇట్టే అర్థమవుతుంది అని, మాటలతో కోటలు కట్టడం జగనన్న రాదు చేతలతో చేసి చూపించడమే ఆయనకు తెలిసిన పాలన అని, నా గెలుపు వెనుక యాదవ సోదరులు ఇచ్చిన మద్దతు మరిచిపోలేను అని నా గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని, రానున్న ఎన్నికల్లో నా యాదవ సామాజిక సోదరులు సహాయ సహకారాలు కావాలని రాజకీయంలో కాకుండా వ్యక్తగతంగా యాదవ సామాజిక వర్గానికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అవంతి ముందుంటానని ఏనాడు మరిచిపోవద్దు అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు.

## చోడవరం శ్రీ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

చోడవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



ఆదివారం పద్మశాలి సంఘ బిల్డింగ్ నందున చోడవరం, చోడవరం టౌన్, గాంధీ గ్రామం, నరసయ్యపేట, ప్రాంతాలలో ఉన్న పద్మశాలియులు సమావేశమై నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొని వారి భవిష్యత్తు తాలూకా కార్యాచరణను పెద్దల సమక్షములో నిర్ణయించుకొనినమీదట, ప్రెసిడెంట్‌గా సప్పా కొండలరావుని, వైస్ ప్రెసిడెంట్ పప్పు శ్రీనుని, సెక్రటరీగా కోసూరి నారాయణరావుని, జా.సెక్రటరీ వంక సూర్యనారాయణని, సెక్రటరి దొడ్డి సత్యనారాయణని, ట్రెజరర్‌గా నేమాలని, మెంబర్లుగా, 20 మందిని ఎన్నుకోవడం జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ పప్పు రాజారావు, ఋషిబాబు, హాజరై ఈ కార్యక్రమాన్ని వారి సమక్షంలో విజయవంతంగా జరిపించినారు.

## 39వ అఖిల భారత ప్రధాన పోర్టుల కబడ్డి చాంపియన్ షిప్ 2024 విజేత చైన్నై పోర్టు



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

39వ వార్డు అఖిల భారత ప్రధాన పోర్టుల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీలు ఘనంగా ముగిసాయి అక్కయ్యపాలెం పోర్టు స్టేడియంలో మూడు రోజుల పాటు జరిగిన కబడ్డీ చాంపియన్ షిప్‌కు విశాఖ పోర్టు అధారిటీ అతిధ్యం ఇచ్చింది. 23వ తేదీన పోర్టు ఛైర్‌పర్సన్ డా.ఎం అంగముత్తు ముఖ్య అతిధిగా హాజరై పోటీలను లంఛనంగా ప్రారంభించారు. ముగింపు వేడుకలకు పోర్టు డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గాష్‌కుమార్ దూబే ముఖ్య అతిధిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. 39వ అఖిల భారత ప్రధాన పోర్టుల కబడ్డీ ఛాంపియన్ షిప్ విజేతగా చెన్నై పోర్టు నిలిచింది. పోర్టు స్టేడియంలో వివో చిదంబరనార్ పోర్టుతో జరిగిన ఉత్కంఠ భరితమైన పోరులో చెన్నై పోర్టు 53-48 తేడాతో చిదంబరనార్ పోర్టుపై విజయం సాధించి విజేతగా నిలిచింది వివో చిందంబరనార్ పోర్టుల మధ్య మొదటి సెమీ ఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ముంబై పోర్టు హాట్ ఫేవరేట్‌గా పరిగణించినా వివో చిదంబరనార్ పోర్టు క్రీడాకారులు అద్భుతమైన పోరాట పటిమతో 63-58 తేడాతో ముంబై పోర్టుపై విజయం సాధించి ఫైనల్‌కు చేరుకున్నారు. మరోసెమీ ఫైనల్ చెన్నై పోర్టు జవహర్ లాల్‌నెహ్రూ పోర్టుల మధ్య జరిగింది. ఈ మ్యాచ్‌లో జెఎన్ పిటి జట్టుపై చెన్నై పోర్టు 49-17 తేడాతో గెలుస్తోంది. ఫైనల్ లోకి ప్రవేశించింది. చెన్నై పోర్టు వివో చిదంబరనార్ పోటర్లు మధ్య జరిగినఫైనల్ పోర్టులో 53-48తేడాతో విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. ముగింపు కార్యక్రమానికి పోర్టు డిప్యూటీ చైర్ పర్సన్ దుర్గేష్‌కుమార్ దూబే ముఖ్య అతిధిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు ఈకార్యక్రమంలో పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ విభాగాధిపతులు, అధికారులు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పోర్టు కార్యదర్శి మెంబర్, ఎంపీ ఎస్సిబిని డిప్యూటీ చైర్‌పర్సన్ ఉన్నతాధికారులు ఘనంగా సత్కరించారు.


## ఘనంగా ఫ్లోటింగ్ బ్రిడ్జ్ ప్రారంభం..

విశాఖసిటీ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

విశాఖ నగరం చాలా ప్రశాంతమైన నగరమని వైఎస్ఆర్‌సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. విశాఖలో ఆదివారం ఉదయం ఆయన ఫ్లోటింగ్ బ్రిడ్జిని సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ ఫ్లోటింగ బ్రిడ్జి వల్ల పర్యాటకుల సంఖ్య పెరుగుతుందన్నారు. ఈ సంరద్భంగా వై వీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పలు బీచ్‌ల అభివృద్ధి ప్రభుత్వం కృషి చేసిందని విశాఖపట్నంచాలా ప్రశాంతమైన నగరం అన్నారు. రాబోయే రోజుల్లో విశాఖ పరిపాలన రాజధాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభిస్తారన్నారు. విశాఖ నుంచి ప్రభుత్వం నడుస్తుందని పర్యాటక అభివృద్ధికి ఫ్లోటింగ్ బ్రిడ్జి నిర్మాణమే ఉదాహరణ అన్నారు. విశాఖ బీచ్‌లో కోటి ఆరవై లక్షల రూపాయలతో ప్లాటింగ్ బ్రిడ్జిని పర్యాటకులకు అందుబాటులోకి తీసుకువచ్చాం పర్యాటకులను ఆకర్షించేలా విశాఖను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

## జనసేన అధ్యక్షులు నిర్ణయాన్ని తప్పకుండా గౌరవిస్తాను

7వ పేజీ తరువాయి..



అన్నారు. పార్టీ విషయంలో తనాఉ ఎలాంటి తప్పు చేయలేదు అని చెప్తూ కేవలం తాను కాపు గవర కులంలో పుట్టకపోయవడమే తాను చేసిన తప్పు అని అన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తప్పకుండా అనకాపల్లిలో జనసేన జెండా ఎగురు తుంది అని అన్నారు. ఎన్నికల ప్రచారంలో తాను కూడా పాల్గొంటానని తెలిపారు. జనసేన పార్టీ ఉన్నంత వరకు తాను పవన్‌కళ్యాణ్ వెంట ఉంటానని టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారే తత్వం తనది కాదు అని స్పష్టం చేశారు. అనకాపల్లి ప్రజలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా కమిటీ సభ్యులు అనకాపల్లి, కశింకోట మండలాల అధ్యక్షులు కమిటీ సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులు జనసైనికులు పాల్గొన్నారు.

## టీడీపీ,జనసేన, బీజేపీ సమిష్టి కృషితో

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ సమిష్టి కృషితో పని చేసి వచ్చే ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని కాపాడి వైసీపీ ఆరాచక పాలనకు చరమగీతం పాడటమే ధ్యేయంగా పని చేస్తామని జనసేన టీడీపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కొణతాల రామకృష్ణ అన్నారు. ఆదివారం ఉదయం ఉత్తరాంధ్ర ఇలవెల్పు శ్రీనూకాంబిక అమ్మవారిని రాజుపాఎలం శ్రీ సూర్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా సూర్యానారాయణ స్వామి ఆలయం నుంచి నూకాంభిక ఆలయం వద్ద భారీ బైక్ ర్యాలి నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ టీడీపీ నియోజకవర్గం ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి పరుచూరి భాస్కరరావుతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని వారితో సమన్వయం చేసుకొని ఎన్నికల ప్రచారం రంగంలోకి అడుగుపెడతామన్నారు. పొత్తులో భాగంగా చంద్రబాబు పవన్‌కళ్యాణ్ కలసి శనివారం కొన్ని సీట్లను ప్రకటించడం జరిగిందని అందులో భాగంగా తనకు అనకాపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటును కేటాయించడం జరిగిందన్నారు.టీడీపీ జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరి తో ఇప్పటికే తాను మాట్లాడటం జరిగిందని త్వరలో అందరితో సమావేశాలు నిర్వహించి ప్రజల్లోకి వెళతామని ఆయన తెలిపారు తాను ఎమ్మెల్యే ఎంపీ సీటు కావాలని తాను కోరలేదని పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని గతంలో చెప్పడం జరిగిందన్నారు.వైసీపీ ప్రభుత్వాన్ని గద్దిదెంచడం వల్ల ఈ రాష్ట్రానికి రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం సుజల స్రవంతి వంటి కార్యక్రమాలన్నింటిని చేసుకునే వీలుంటుందని వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గం ప్రజలందరూ తనను ఆశీర్వదించాలని కొణతాల కోరారు.ఈకార్యక్రమంలో నూకాంభింక దేవస్థానం మాజీ చైర్మన్లు పిల్ల కొండయ్యనాయుడు, పీలా నాగశ్రీను, కొణతాల మాధవ, కొణతాల శ్రీనివాసరావు బుద్ధ శ్రీనివాసరావు భీశెట్టి రాము, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నెల 3న నగరంలో ఘనంగా జరగనున్న ఘంటసాల ఐడియల్ గంధర్వ ఏపీ 2024

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



అమరగాయకుడు, గానగాంధర్వుడు ఘంటసాల 50వ వర్ధంతి వేడుకలు నగరంలో ఘంటసాల స్మారక పీఠం ఆధ్వర్యంలో వచ్చే నెల 3,4 తేదీలలో అత్యంత వేడుకగా జరగనున్నాయని ఉత్తరాంధ్ర వ్యవస్థాపకులు స్వరసమ్రాట్ డాక్టర్ టి శరత్‌చంద్ర తెలిపారు .ఈసందర్భంగా ద్వారకానగర్‌లో సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పాల్గొని ఆయన మాట్లాడుతూ తన స్వరం ద్వారా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి గాంచిన ఘంటసాల 50వర్ధంతి పురష్కరించుకొని మార్చి 3, 4 తేదీలలో డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఐడియల్ గంధర్వ ఏపీ 2024 పేరిట ఓ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పాడుతా తియ్యగా మాదిరిగా ఘంటసాల గ్లోబల్ ప్రాజెక్ట్ ద్వారా ఘంటసాల గ్లోబల్ ప్రాజెక్ట్ ద్వారా ఘవంటసాల పాటల పోటీ కార్యక్రమం లో ఉత్తరాంధ్ర లో ఉన్న 9 నునంచి 80 సంవత్సరాల వయస్సు గల గాయని గాయకులు ఘంటసాల పాటల పోటీ నిర్వహించి అర్హత పొందిన వారిని ఐడియల్ గంధర్వ కి ఎంపిక చెయ్యడం జరుగుతుందన్నారు. అనంతరం 4వ తేదీన ఘంటసాల గ్లోబల్ ప్రాజెక్ట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమంతో పాటు ఘంటసాల స్వరపోషకులు గాయకుడు దాము గేదెలకు ఘంటసాల జీవన సాఫల్య పురస్కారం అందాజేస్తామన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా సినీ హీరో సుమన్ ప్రముఖ మిమిక్రి ఆర్టిస్ట్ సినీ నటుడు శివారెడ్డి తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారన్నారు దాము గేదెల మాట్లాడుతూ భవితరాలకు ఘంటసాల యొక్క గాన గంధర్వన్ని అందించెందుకు ఐడియల్ గంధర్వ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈసమావేశంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాధవికృష్ణ మాతా మ్యూజిక్ అధినేత పల్లి నాగభూషణ్‌రావు తెలుగు దండు సూరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైపుణ్యాలు అవసరం




విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

డాక్టర వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవ శిబిరంలో ఆదివారం దత్తత తీసుకున్న గ్రామంలో మొక్కలు నాటడం ,లైఫ్ స్కిల్స్ గూర్చి డాక్టర జి శ్రీనివాసరావు ప్రసంగ్ఇస్తూ లైఫ్ స్కిల్స్ అనే పదం మీరు జీవితంలో ఎక్కువ ప్రయోజనం పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను సూచిస్తుందని మీ జీవితంలో ఉపయోగపడే ఏదైనా నైపుణ్యాలను జీవిత నైపుణ్యాంగా పరిగణించవచ్చని లైఫ్ స్కిల్స్ అనే పధాన్ని సాధారణంగా జీవితంలోని సవాళ్లను చక్కగా,సమర్ధవంతంగా ఎదుర్కొవడానికి అవసరమైన నైపుణ్యాల కోసం ఉపయోగిస్తారని శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారి డాక్టర పోలా ఉమామహేశ్వరరావు వాలంటీర్లు పాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి భక్త బృందం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### 41యూనిట్లు సేకరణ

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులు తో సుజాతనగర్ ఆనందసాయి మందిర్లో ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో సత్యసాయి భక్త బృందం నిర్వహణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 41యూనిట్లు సేకరించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జనసేన పార్టీ నాయకులు తమ్మిరెడ్డి శివశంకర్ కంచిపాటి విశ్వనాధనాయుడు , 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు శ్రీ సత్యసాయి భక్తి బృందం గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు, సేనాపతి శేఖర్, పిన్నింటి పార్వతి ,సత్యసాయి సంస్థ ప్రతినిధులు బుజ్జి బాబు, జ్యోతి ,గోపి ,తాతారావు, సీతారామయ్య, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే తూర్పు నియెజకవర్గంలో అభివృద్ధికి దిక్సూచి

### కొండ ప్రాంతాలకు సైతం .. 9వ వార్డులో 48వ రోజుకు చేరుకున్న ఎంవీవీ సత్యనారాయణ పాదయాత్ర



ఆరిలోవ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన ద్వారానే తూర్పు నియోజకవర్గంలో సమగ్ర అభివృద్ధి సాధ్యమని, సంక్షేమ పదకాలను, అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్య మంత్రివైఎస్ జగన్మోహన్‌రెడ్డికే రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా పట్టాభిషేకం చేద్దామని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని అన్నారు. ఈ మేరకు 48వ రోజు ఆదివారం హానుమంతవాక జంక్షన్‌నుండి వార్డు కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతి దాస్ తో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ నియోజకవర్గంలో 48రోజుల నుండి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని, ఈ రోజు ప్రతి గడపగడపకు వెళ్ళి పాదయాత్రగా వెళ్ళిన మరల ఏపీ ముఖ్యమ ంత్రిగా సంక్షేమ సారధి జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించే దిశగా సమిష్టగా ఆయనకే మద్దతు పలుకుతామని ప్రజలు అంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లువివిధ అనుబంధ సంఘాల నాయకులు పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## విశాఖలో రాష్ట్ర ఆహార ప్రయోగశాలను జాతికి అంకితం చేసిన భారత ప్రధాని

### రూ.4.77 కోట్ల సీఎస్ఎస్ నిధులతో ప్రయోగశాల ఏర్పాటు జిల్లా కార్యక్రమంలో భాగస్వామ్యమై ప్రాంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున



విశాఖసిటీ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార ప్రయోగశాలను భారత ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆదివారం జాతీకి అంకితం చేశారు. స్థానిక పెదవాల్తేరు వద్ద గల ఐఎన్‌టి ఆసుపత్రి ప్రాంణంలోని ప్రాంతీయ ప్రజారోగ్య ప్రయోగశాలలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార ప్రయోగశాల ప్రారంభోత్సవ కార్యక్రమం గుజరాత్ రాష్ట్రంలోని రాజ్ కోట్ నుంచి వర్చువల్ విధానంలో ప్రధాని జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా అనేక కార్యక్రమాల్ని అమలుచేస్తున్నామని అన్నారు. అందులో భాగంగా పలు రాష్ట్రాల్లో పలు కార్యక్రమాలతో పాటు ఇటీవల ఆంధ్రరాష్ట్రంలోని విశాఖలో ఐఐఎం. నేడు కడప, మంగళగిరి ప్రాంతాల్లో ఎయిమ్స్, విశాఖలో ఆహార ప్రయోగశాల వంటివి ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. వర్చువల్ విధానంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున భాగస్వాములై జ్యోతి ప్రజలన చేసి, బటన్‌నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖలోని ప్రారంతీయ ప్రజారోగ్య ప్రయోగశాలలో రూ.477 కోట్లతో ఏర్పాటుచేసిన మైక్రో బయోలజీ ల్యాబ్ ను ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగిందని అన్నారు. ఈ ల్యాబ్ రాష్ట్రానికి గుండె లాంటిదని కొనియాడారు. దీంతో విశాఖతోపాటు పలు ముఖ్య పట్టణాలలో డయేరియా, ఇతర సమస్యలు వచ్చినప్పుడు ఆహారం ,మంచినీటి నమూనాలను సేకరించి ఎక్కువ సంఖ్యలో పరీక్షలు జరిపేందుకు ఇక్కడ వసతులను ఏర్పాటుచేసుకోవడం జరిగిందని వివరించారు. దీని ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరిపి తక్కువ సమయంలో ఈ ప్రయోగశాలను పూర్తిచేసుకున్నామని తెలిపారు. త్వరలో 80మంది సిబ్బంది ఈ ప్రయోగశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేయబోతుందని అన్నారు. విశాఖలో మైక్రో బయోలజీ ల్యాబ్ ఇచ్చినందుకు దీనిక రాష్ట్ర ప్రభుత్వం కృషిచేసినందుకు భారత ప్రధానమంత్రికి రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐపిఎం డైరెక్టర్ పూర్ణచంద్రరావు ఎన్.హెచ్.ఎం డిడి గణపతి రావు, ఏపీఎంఎస్ ఐడిసి ఈఈడి అచ్చెంనాయుడు, ఫుడ్ కంట్రోల్ అధికారి నంద, డీఎంహెచ్ఓ డాక్టర్ పి.జగదేశ్వరరావు, ఇతర అధికారులు, సిబ్బంది. విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## సముద్రంలో మిలాన్24 నౌకాదళ ప్రదర్శన

విశాఖసిటీ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మిలాన్24 సందర్భంగా సముద్రంలో ద్వైపాక్షిక విన్యాసాలు నిర్వహిస్తూన్నారు.ఆది వారం భారత నౌకాదళంతో పాటు స్నేహ పూర్వక విదేశీ దేశాల నుండి నౌకలు ,విమానాల మధ్య సహకారం యొక్క అద్భుతమైన ప్రదర్శినతో తో ప్రారంభమైంది. అధిక తీవ్రత సముద్ర దశ, గాలి,ఉపరితలం పై నౌకదళ శక్తివం తమైన ప్రదర్శించాయి. బంగాళాఖాతంలో భాగస్వామ్య నౌకలు సహకారంతో నిర్వహిస్తున్నా సముద్ర దశయొక్క 2వ రోజు పరస్పర అవగాహన చర్య యొక్క సామరస్య సమ్మేళనాన్ని ఏర్పాటుచేశారు. సీఫెజ్ మిలాన్ 24 లో పాల్గోన్న సముద్ర యుద్ధాంలో మూడు కోణాలకు కవర్‌చేస్తూ ఆధునాతన వ్యాయామాల శ్రేణులో నిమగ్నమయ్యారు. కార్యకలాపాలలో ఉపరితల అధిక వేగ వైమానికి లక్ష్యాలకు వ్యతిరేకంగా ఆయుధ కాల్పులు జలాంతర్గామి సంయుక్త యుద్ధంలో క్రాస్ డెక్ ల్యాండింగ్‌లు,క్యారియర్ కార్యకలాలు సముద్రంలో తిరిగి నింపడం వంటి సీమాన్‌షిప్ లు ఉన్నాయి.

## 53వ వార్డులో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేసిన కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 53వ వార్డులో కార్పొరేటర్ బర్కత్ అలి ఆద్వర్యంలో 1కోటి 56లక్షల 2వేలు రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఆంధ్రకేసరి నగర్లో 24లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన రెండు అతస్తులు నూతన అంగనవూడి భవనం ప్రారంభోత్సవం ఎఫ్‌సిఐ నగర్, గ్రీన్ గార్డెన్స్ హార్షనగర్, పార్వతి నగర్, ఆంధ్రకేశరి నగర్ శివ నగర్లో 1కోటి 32లక్షల 2వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన బిటి రోడ్లు సీసీ రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో ఈఏఇ రత్నాకర్, పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారావు, మాస్టర్ జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి హనుమంతు, షేఖ్ బాబ్జి సదరం జ్ఞానేశ్, 53వ వార్డు నాయకులు రామారావు, నబి, అన్సర్ వల్లి గిరీస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవుని ప్రేగులలో జరిగే మార్పులు రోగ నివారణకు హోమియో సూత్రాలతో

### బవల్ నొసోడ్స్ వ్యాధిని నయం చేస్తుంది డాక్టర్ జి రాజేంద్రప్రసాద్



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమిపతిక్ ఫిజిషియన్స్ విశాఖ శాఖ నందలి వైద్యులు నగరంలో సిరిపురం నందున్న బాయ్ హాల్ లో ఆదివారం దీర్ఘకాలిక వ్యాదులు మానవుని ప్రేగులలో జరిగే మార్పులు వల్ల రోగ నివారణకు హోమియో సూత్రాలతో తయారు చేసిన బవల్ నొసోడ్స్ వ్యాదిని నయం చేయుటలో దోహదపడతాయని సంస్థ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర జి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన విశాఖ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పి రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఫాస్ట్ ఫుడ్స్ సరైన సమయంలో తిరకుండా వాటి వలన ప్రేగులలో సమస్యలు గురించి ప్రజలలో అవగాహన తీసుకురావాలని వీటిన్నిటికీ హోమియో బవెల్ నొసోడ్స్ ద్వారా దివ్యమైన చికిత్సలు ఉన్నాయన్నారు. అనంతరం నిరంతర వైద్యవిద్యా కార్యక్రమాలు కన్వీనర్ డాక్టర్ హేమలత నిర్వహణలో జరిగిన హోమియో వర్క్‌షాప్ నందు సీనియర్ హోమియో వర్క్‌షాప్‌నందు సీనియర్ హోమియో వైదుయలు డాక్టర బి యస్ వెంకటేశ్వరరావు వ్యాధులకు వైవిధ్యమైన చికిత్సా విధానాలను భోదించారని ఉపాధ్యక్షులు డా. శివకాంతి ఒక ప్రకటన లో తెలిపారు. తదుపరి దివికేగిన హోమియో నిష్ణాతులు స్వర్గీయ డా. కే ఏ వి పద్మనాభం కి నివాళులు అర్పిస్తూ డాక్టర్స్ హేమలత రాజా శ్రీకాంత్, బివి అభిలాస్, ఎస్ అనందరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

33/11కెవి సబ్‌స్టేషన్ పైనాపిల్‌కాలనీ ఎస్ఎస్‌లో సంబంధించిన 11కెవికైలాసగిరి ఫీడర్ పరిధిలో చెట్ల నరికివేత మరియు నిర్వహణ పనులు నేపధ్యంలో సోమవారం పైనాపిల్ కాలనీ, ముడసర్లోవ, శ్రీకృష్ణాపురం, రామకృష్ణపురం,ఎస్ఎస్ఎన్ నగర్ , కామాక్షి నగర్, సీఐడీ ఆఫసు, జెఎన్ఎన్‌యుఆర్ఎం బ్లాక్స్‌గోల్ఫ్ క్లబ్, ఇండిస్ ఆస్పటల్స్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జోన్ 3 డీఈ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

### 54వ వార్డులో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేసిన కె కె రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డులో స్టాండింగ్ కమిటీ సభ్యులు చల్లా రజిని ఈశ్వరరావు ఆధ్వర్యంలో 89లక్షల 20వేలు రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. జ్యోతినగర్, మహారాణి వీధిలో 79లక్షల 20వేలు రూపాయల వ్యయంతో నిరి ్మంచిన బిటి రోడ్లు సీసీ రోడ్లు ప్రారంభోత్సవం రెడ్డి కంచరపాలెం కొత్త వాడవీధిలో 10లోల రూపాయల వ్యయంతో గ్రీన్ బెల్ట్ ఏరియాలో అభివృద్ధి చేసిన పార్కు ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో ఏఈ రత్నాకర్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారావు మాస్టర్ జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి, 54వ వార్డు నాయకులు చిరంజీవి దిలీప్ యం శంకర్, రాంబాబు రవనమ్మ, అచ్చుతారావు రమేష్ సోమేష్, పారన్న దంతు హనుమంతురావు, మోహనరావు, ఎల్లాజి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ జీవిత చరిత్ర కళా ప్రదర్శన

### విశాఖ శాఖ అధ్యక్షులు దర్వాసన శర్వాణి



విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అకుంఠిత దేశభక్తుడు రాజనీతాజ్ఞుడు మాతృవాక్య పరిపాలకుడు ఎంతో ప్రాముఖ్యం ఇచ్చిన శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఈ తరానికి ముఖ్యంగా యువతకు తెలియజేయాలని ఉద్దేశంతో సంస్కాఅ భారతి శివాజీ జీవిత చరిత్రను కళారూపమైన నాటకం ద్వారా ప్రదర్శిస్తోందని విశాఖ శాఖ అధ్యక్షులు దుర్వాసన శర్వాణి అన్నారు. శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం జరిగి ఇప్పటికి 350సంవత్సరాలు అయినా సందర్భంగా ఆ మహావీరుని జీవిత చరిత్రను నాటక రూపంలో ప్రదర్శించిన సందర్భంగా జరిగిన సభలో అన్నారు. శివాజీ జీవితంలో ప్రేరణదాయకమైన ఘట్టాలను విజయాలను అనేక కోటల నిర్మాణలను పరిపాలనా చాతుర్యమును దౌత్య విధానాలను దేశభక్తి ప్రపూరితమైనటువంటి శివాజీ అనుచరులను వారి జీవితాలను ఆవిష్కరించే విధంగా నేటి యువతరానికి అందించి జాతిని జాగృతం చెయ్యడానికి జయహో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అను పేరుతో అరవైమంది నటీనటులతో ఎల్ యి డి తెర మొదలైన ఆధునిక సాంకేతికతతో వీనులవిందైన పాటలతో భారీ సెట్టింగులతో నయనానందకరమైన నృత్యాలతో రెండున్నర గంటల నాటకంగా ఆంధ్రవిశ్వవిదా ్యలయం ఓపెన్ ఎయిర్ ధియేటర్లో ప్రదర్శించారు. అనేక సంవత్సరాల తర్వాత కొత్తగా పునరుద్ధరించిన ఓపెన్ ఎయిర్ ధియేటర్లో ఈ నాటకాన్ని పెద్ద ఎత్తున ప్రేక్షకులు విచ్చేసి తిలకించారు. ఆధునిక హంగులతో కళ్ళకు కట్టినట్లు నాటకాన్ని మలచి ప్రదర్శించిన సంస్కర భారతిని నాటకాభిలాషులు దేశాభిమానులు ప్రశంచించారు. ముఖ్యంగా యువతరంతో ఈ నాటకాన్ని ప్రదర్శించటం అని నాటక రంగం పట్ల యువత ముందుకు రావడం శుభ పరిణామం అని ప్రేక్షకులు సంతోషం వ్యక్తం చేశారు. సంస్కర భారతి రాష్ట్ర అధ్యక్షులు 25కు పైగా ప్రతిష్టాత్మకరమైన రాష్ట్ర ప్రభుత్వ నంది పురష్కారాలు అందుకున్న డా.పివిఎన్ కృష్ణ రచన దర్శకత్వంలో సాగిన నాటకం ఆసాంతం ప్రేక్షకులకు కనువిందు చేసింది.

## నేడు మండల పరిషత్‌లో పంచాయతీ కార్యదర్శులుతో సమావేశం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయ మీటింగు హాలులో సోమవారం ఉదయం 11 గంటలకు అన్ని పంచాయతీల కార్యదర్శులుతో సమావేశం నిర్వహిస్తున్నట్లు యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ, పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక 2024..25 సం.పై సమావేశం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి యాప్‌లో అప్‌లోడ్‌పై వివరించనున్నట్లు తెలిపారు.

## నేడు అరకు,పార్వతీపురం రైల్వేస్టేషన్ పనులకు శంఖుస్థాపన

### రూ.31కోట్ల నిధులుమంజూరు-అరకుఎంపి గొడ్డేటిమాధవి

కొయ్యూరు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త



అమృత్‌స్టేషన్స్‌లో భాగంగా ఈనెల26న అరకు,పార్వతీపురం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు రూ.31కోట్ల నిధులతో ప్రధాన మంత్రి నరేంద్రమోధీచే వర్చువల్‌గా శంఖుస్థాపన చేయనున్నట్టు అరకుఎంపి గొడ్డేటిమాధవి తెలిపారు.ఆదివారం స్థానిక విలేకరులకు పంపించినఒకప్రకటనలో ఇలా వివరించారు .ఇందు లో పార్వతీపురం రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులకు రూ.14.7కోట్లు ,అలాగే అరకు రైల్వేస్టేషన్ అభివృద్ధిపనులకు 16.31కోట్ల నిధులను కేటాయించడం జరిగిందన్నారు.ఈ నిధుల తో రైల్వేస్టేషన్‌లో ప్రయాణీకులకు మౌళికవసతుల కల్పన, రైల్వేస్టేషన్ల సుందరీకరణ పనులు చేపట్ట నున్నట్టు వివరించారు.అరకు పార్లమెంటుపరిధిలోని ఈ రెండురైల్వేస్టేషన్లను అమృత్ రైల్వేస్టేషన్‌పరిధిలోనికి తీసుకువచ్చి గుర్తింపునివ్వడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఎంపిమాధవి వివరించారు.

## నేడు ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలచే రోడ్ షో కార్యక్రమం

### మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలంలో సోమవారం ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌బాస్కర్, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మిరోడ్ షో కార్యక్రమం ఉన్నట్లు మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. అడ్డతీగల మండల కేంద్రం నుండి ప్రారంభమయ్యేఈకార్యక్రమం గొండోలు, వీరభద్రపురం, కోనలోవ, మిరియాలవీధి, చెరుకుంపాలెం, సంజీవనగరం, ఉర్లాకులపాడు, బోర్నగూడెం, వైకుంతపురం, జె.అన్నవరం, గొంటువానిపాలెం నుండి తిరిగి తిమ్మాపురం చేరుకోవడం జరుగుతుందన్నారు. ఈరోడ్ షో కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు.

## జనసేన - టీడీపీ తప్పక విజయం సాధిస్తుంది

### మొదటి విడత జాబితా అదుర్స్ ,జాబితా చూసి వైసీపీ నాయకులకు చమటలు

### జనసేన నేత , కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్

విశాఖసిటీ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త




టీడీపీ జనసేన ట్రైలర్ విడుదల చేస్తే వైసీపీ జీరోలు షాక్ తిన్నారని జనసేన నేత కార్పొరేటర్ పీతల అన్నారు. ఆదివారం పౌరగ్రంధాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ అధినేత పవన్‌కళ్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సంయుక్తంగా ప్రకటించిన జాబితాలో సామజిక న్యాయం అన్ని వర్గాలకు న్యాయం చేశారని వైసీపీ దిగజారుడు పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన తెలిపారు. టీడీపీ జనసేనలు ప్రజా సమక్షంలో 99 సీట్లు ప్రకటించారని మరి పులి వెందుల పిల్లి సమన్వయకర్తల ప్రకటిస్తోందని ఆయన ఎద్దేవాచేశారు. ముందుగా వీరే ఎమ్మెల్యే అభ్యర్థులు అని చెప్పి ఇప్పుడు సమన్వయ కర్తలని చెప్పుతున్నారని అసలు వారు నియోజకవర్గంలో పనిచేయ్యాలో లేదో అని సంసిద్ధంలో పడిపోయారని ఆయన చెప్పారు. అసలు మా జాబితా కోసం మంత్రి అమర్‌కు, రోజాకు, అంబటికి ఎందుకు అని వారిపార్టీని చూసుకోవాలని ఆయన కోరారు. జనగ్ మోహన్ రెడ్డి టికెట్ ఎక్కడ నుండో ఇప్పటి వరకూ ప్రకటించలేదని ఎక్కడ నుండి పోటీచేస్తారో ముందు తెలుసుకోండని ఆయన సూచించారు. కోడి గుడ్డు మంత్రి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ముందు తనకు ఎమ్మెల్యే సీటు ఎక్కడ ఉందో చూసుకోవాలని సూచించారు. ఐటి మంత్రి విశాఖలో ఐటీ హిల్ గుమ్మం ఎక్కని అమర్ కూడా స్టేట్ మెంట్లు ఇవ్వడం దురదృష్టమని తెలిపారు. వైసీపీ కి రాష్ట్ర ప్రజలు ఓట్లు వెయ్యారని వారికి ముందుగా తెలిసిపోయిందని చెప్పారు. వై విసుబ్బారెడ్డికి రీజనల్ కోర్డినేటర్ అని తరువాత చిన్న శ్రీను అని ఇప్పుడు అమర్నాద్ అని చెప్పుతున్నారని వాళ్ళు పార్టీకి తీరు తెన్ను లేదని ఆయన ఎద్దేవా చేశారు.

## 9వ వార్డులో ఓటరు నమోదు కార్యక్రమం



ఆరిలోవ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు పరిధిలోగల సంజయ్‌గాంధీకాలనీలో ఆదివారం వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ ఆధ్వర్యంలో టీడీపీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఓటరు వెరిఫికేషన్, ఓటరు నమోదు,ఓటరు షిఫ్టింగ్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బాదరు బాలరాజు, గాడి సత్యం, మారుపిల్లి చిన్నారావు, కొన్న పకీర్, ఈశ్వరరావు, కందుట దుర్గ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

GOVT. OF ANDHRA PRADESH
ENDOWMENT DEPARTMENT
E-REPROCURMENT TENDER NOTICE

Re Construction of Sri Suryanarayana Temple, Sukuruputtu, Gonduru Panchayathi (V), Paderu md. A.S.R.Dist. NIT No.P/COE/24/2024-30, Dt.17/01/2024 for Further Details Log On To Website " https://tender.apeprocurment.gov.in" For Further Details Contact - 6303112663

EXECUTIVE AUTHORITY
Sri Suryanarayana Temple
Sukuruputtu,Gonduru (v)
Paderu (M), ASR Dt.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

CHANGE OF NAME

★ At East Point Colony, Opposite Axis Bank, Main Road facing_3BHK with two toilets and separate road facing balconies for two bedrooms & separate kitchen balcony, 1350sq ft flat North open semi furnished without car parking, available on rent. Contact: M.P. Mohan @ 9000249472.

(Ro.No.51267)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

మహారాజశ్రీ విశాఖపట్నం 12వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.67/2022 in O.S.58/2016

Between:
గండ్రేటి ఉగాది ...D.Hr/వాది
And
గంటా అప్పారావు ...J.Dr/ప్రతివాది

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది ఏమనగా పైనెంబరు అమలు పిటీషన్ డిక్రీ బాకీ రాబట్టు నిమిత్తం డిక్రీ హోల్డరు గారు (వాది) జడ్జిమెంట్ డెటారు గారి యొక్క ఈ క్రింద నుదహరించిన షెడ్యూలు దాఖల స్థిరాస్తిని బహిరంగముగా వేలం వేయు నిమిత్తం తేది.19-03-2024న వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజున వేలంలో పాడుకొనదలచిన వారు ఉదయం గం|| 10.30 ని||లకు పైకోర్టు వారి ఎదుట హాజరై వేలం లో పాల్గొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి

విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వాల్తేరు వార్డు, రజకవీధి, చిన వాల్తేరు, బ్లాక్ నెంబర్ 24రు, సర్వే నెం. 474రు, డోర్ నెం.6-11-85రు కలిగిన 130.33 చ||గ||లు గల స్థలము నందు నిర్మించి నటువంటి ఆర్.సి.సి. బిల్డింగ్, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ మరియు సెకండ్ ఫ్లోర్ బిల్డింగునకు హద్దులు: తూర్పు: పాలకొల్లు అప్పారావు మరియు వెంకట రావు గారి ఆస్తి, దక్షిణం: కెల్లా గోవిందరావు వగైరాల తాలూకా ఆస్తి, పడమర: రమేష్ చౌదరి మరియు పాలకొల్లు రామ శంకర్ గారి ఆస్తి, ఉత్తరం: సిసి రోడ్డు.

డిక్రీ హోల్డర్ విలువ : రూ. 35,00,000/-
అమీన్ విలువ : రూ. 40,60,000/-

(By Order of the Hon'ble Court)
B.K. NAIDU, Advocate
Visakhapatnam. Cell: 98480 77747

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) / 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీతలు & హామీదారులు : 1. మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, డి.నెం. 7(బి), బి-బ్లాక్, ఎపిఐఇ, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం - 530012. 2. మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల అమర్ రావు, తండ్రి : ఎమ్.శ్రీహరి రావు, డి.నెం. 50-50-29, బాలయ్య శాస్త్రి లే అవుట్, విశాఖపట్నం - 530013. 3. మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. 4. శ్రీ ముక్కమాల శ్రీహరి రావు, పార్ట్‌నర్ : మెస్సర్స్ ఇండో ఇంజినీరింగ్ వర్క్స్, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. 5. శ్రీ ముక్కమాల అమర్ రావు, తండ్రి : ఎమ్. శ్రీహరి రావు, డి.నెం. 49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే అవుట్, విశాఖపట్నం - 530013. హామీదారు : 6. డా|| మండవ రాజశ్రీ రావు, వేరొక పేరు రాజశ్రీ, భర్త : శ్రీ కృష్ణ, డి.నెం. 8-6-5, ఎమ్ఆర్ఓ ఆఫీస్ వెనుక, గోళ్ళమూడి వారి వీధి, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా - 522403.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు దిగువ సంతకందారు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం యొక్క అధీకృత అధికారి తేది.31-10-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.19-10-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,15,42,114.62 పై (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల నలభై రెండు వేల నూట పద్నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) + తేది.20.10.2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.17.01.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.21-01-2024న వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు) మరియు టైమ్స్ ఆఫ్ ఇండియా : విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.31-10-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

తనఖాలో గల స్థిరాస్తుల వివరములు

ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, నరసన్నపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి సబ్ డిస్ట్రిక్ట్, సత్తెనపల్లి టౌన్, మున్సిపల్ పరిధిలో, సత్తెనపల్లి, డి.నెం.218/బి2-ఎ.3.06, 2వ వార్డు, డి.నెం.2-1-44 దగ్గర, ఫ్లాట్ నెం.9 లోని 484 చ||గ||లు లేదా 406.56 చ||మీ||ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2391/2001, తేది.16.07.2001 ప్రకారం డా|| మండవ రాజశ్రీ, భర్త: శ్రీకృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: పరిటాల లక్ష్మయ్య మొ|| వారి స్థలం - 88 అ||లు, దక్షిణం: మున్సిపల్ బజారు - 49.6 అ||లు, పడమర: తుమ్మల గురునాధం మొ|| వారి స్థలం - 88 అ||లు, ఉత్తరం: రైల్వే రోడ్ లంక - 49.6 అ||లు.,

ఐటమ్ నెం.2: సత్తెనపల్లి, డి.నెం.195/IAIAI - Ac.13.78, పాత డి.నెం.160, 1వ వార్డు, అసెస్మెంట్ నెం.1027000407, కొత్త డి.నెం. 8-7-71, 72 లోని 226.33 చ||గ||లు లేదా 189.25 చ||మీ||ల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం మరియు ఎసిసి షీట్ ఇల్లు యావత్తు ఆస్తి రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.542/1975, తేది.25.03.1975 ప్రకారం మండవ వెంకటేశ్వర్లు గారి పేరున కలదు తదనంతరం సత్తెనపల్లి ఎస్ఆర్ఓ,BK-III/140 యొక్క రిజిస్టర్డు విల్ 41, తేది.18.06.2014 ప్రకారం ఆస్తి హోల్డర్ అయిన డా|| మండవ రాజశ్రీ, భర్త : శ్రీకృష్ణ వాటాకు వడిపోయినది. హద్దులు: తూర్పు: గుండా కృష్ణ మూర్తి మొ|| వారి వైపు గల ఈ ఐటమ్ యొక్క సొంత గోడ - 48.6 అ||లు, దక్షిణం: మండవ రమాదేవి గారి సొంత గోడ - 42 అ||లు, పడమర: సొంటినేని వెంకట శివ శంకర కుమార్ మొ|| వారి స్థలం - 48.6 అ||లు, ఉత్తరం: మున్సిపల్ బజారు - 42 అ||లు.,

తేది: 23-02-2024, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# జెన్‌కో ఉద్యోగులు అసాంఘీక కార్యకలాపాల్లో పాల్గొంటే విధులు నుంచి తొలగిస్తాం

## ఏపీ జెన్‌కో సెక్యూరిటీ విజిలెన్స్ విభాగం డీఎస్పీ చిరంజీవి



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ఏపీ జెన్‌కో ఉద్యోగులు అసాంఘీక కార్యకలాపాల్లో పాల్గొంటే విధులు నుంచి తొలగిస్తామని ఏపీ జెన్‌కో విజిలెన్స్, సెక్యూరిటీ విభాగం (విద్యుత్తుసౌధా) డీఎస్పీ చిరంజీవి అన్నారు. ఆదివారం సాయంత్రం ఏపీ జెన్‌కో కళ్యాణ మండపంలో ఏపీ జెన్‌కో ఉద్యోగులు, అధికారులు, సెక్యూరిటీ సిబ్బందితో నిర్వహించిన అవగాహన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఏపీ జెన్‌కో మేనేజింగ్ డైరక్టర్ చక్రదరబాబు సీలేరు కాంప్లెక్స్‌లో జరగుతున్న పరిణామాలపై ప్రత్యేక దృష్టిసారించారని, ఈ నేపథ్యంలో ఉద్యోగులకు అవగాహన నిర్వహించమని ఏపీ జెన్‌కో ఎస్పీ పనసారెడ్డి ఆదేశాలు జారీ చేశారని, ఈ మేరకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసామని ఆయన అన్నారు. ఉద్యోగులు తమ పరిధిలో విధులు నిర్వహించాలని, అసాంఘీక కార్యకలాపాలకు జోలికి పోవద్దని, ముఖ్యంగా గంజాయి సాగు, రవాణాలో పాలుపంచుకోవద్దని, తక్కువ వ్యవధిలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో చెడుదారులకు కొంతమంది జెన్‌కో ఉద్యోగులు వెళుతున్నారని, ఇది సరైన పరిణామం కాదని, ఇటువంటి కార్యకలాపాల్లో పొల్గొంటే విధులు నుంచి తొలగిస్తామని డీఎస్పీ చిరంజీవి హెచ్చరించారు. అనంతరం ఏపీ జెన్‌కో ఎఎస్‌వో సూర్య మోహన్ ఎన్‌డీపీఎస్ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ కేసులు నమోదు అయితే ఉద్యోగ పరంగా ఎదురయ్యే చిక్కులు వివరించారు. ఈ సందర్భంగా ఎవ్వరికి తెలియకుండా ఈ దందా చేస్తున్నామనుకున్నవారిని మారుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఎలా అరెస్ట్ చేసారో కేసులు వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ కెకెవి ప్రశాంత్‌కుమార్, ఈఈ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూపు -2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ



నర్సీపట్నం, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

నర్సీపట్నంలో ఆదివారం జరిగిన గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను అడిషనల్ ఎస్పీ విజయ్ కుమార్, డిఎస్పి వెంకటరామయ్య పరిశీలించారు. ఉదయం 8గంటల నుంచే ఈ రాత పరీక్ష రాసేందుకు భారీ ఎత్తున ఆయా కేంద్రాలకు అభ్యర్థులు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఇటువంటి సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ కాంతి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నంలోని గ్రూప్ 2 పరీక్షలు జరుగుతున్న పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లును అడిషనల్ ఎస్పీ పరిశీలన చేసి అక్కడ ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు అందించారు.

# అంబేద్కర్‌ను అవమానించిన ఎమ్మెల్యే గణేష్

## మీ ఆర్భాటాల కోసం అంబేద్కర్ మరణాన్ని మార్చేస్తారా : టీడీపీ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు



నర్సీపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్‌ను ఘోరంగా అవమానించారని నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు నేతల నాగేశ్వరరావు ఆరోపించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పెదబొడ్డేపల్లి నుంచి వెంకటేశ్వర స్వామి గుడి వరకు రోడ్డు ఏర్పాటులో భాగంగా జాతీయ నాయకుల విగ్రహాలను ఆవిష్కరించారన్నారు. ఈ విగ్రహావిష్కరణలో భాగంగా అంబేద్కర్ విగ్రహంను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే ఈ అంబేద్కర్ విగ్రహం వద్ద మరణంను తప్పుగా ముద్రించారన్నారు. 1956 డిసెంబరు 6న అంబేద్కర్ చనిపోతే 1902 జులై 4న చనిపోయినట్లుగా ముద్రించడం సమంజసం కాదన్నారు. కనీసం అంబేద్కర్‌పై అవగాహన లేకుండా ఎమ్మెల్యే గణేష్ విగ్రహదాతగా అంబేద్కర్ విగ్రహాన్ని అందించారని విమర్శించారు. 1891 ఏప్రిల్ 14న అంబేద్కర్ జన్మిస్తే మరణం 1902 జులై 4 అని ముద్రించి కేవలం 11 ఏళ్లకే చనిపోయినట్లు ముద్రించడం ఎమ్మెల్యే అవగాహన రాహిత్యానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లను రాబట్టుకోవడం కోసం సగం సగం రోడ్డును వేసి పాఠశాలల విద్యార్థులు, డ్వాక్రా మహిళలను తీసుకొచ్చి ఆర్భాటాలు చేస్తూ హంగామా చేసిన ఎమ్మెల్యే కనీసం అంబేద్కర్ మరణం తేదీని సరిచేసుకోకపోవడం శోచనీయమన్నారు. దీన్ని దళిత సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే దళితుల ఆగ్రహావేశాలకు గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు గాతాడ సహదేముడు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం ద్వితీయ మహాసభలకు జిల్లా ప్రతినిధులు



నర్సీపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలో ఆదివారం ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సమాచారహక్కు చట్టం 2005 ద్వితీయ మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సభలకు అనకాపల్లి జిల్లా ప్రతినిధులు అయిన షేక్ జిలానీ, షేక్ షాహిన్ షా తదితరులు హాజరయ్యారు


# నర్సీపట్నం విద్యుత్ శాఖ కార్యాలయంను సందర్శించిన ఎస్ఇ మహేంద్రనాథ్



నర్సీపట్నం, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటి పెదబొడ్డేపల్లిలో ఉన్న విద్యుత్ శాఖ కార్యాలయాన్ని ఎస్ఇ ఎల్.మహేంద్రనాథ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సీపట్నం డివిజన్ లో ఉన్న సిబ్బంది, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ నాణ్యమైన విద్యుత్ అందే విధంగా చూడాలన్నారు. నర్సీపట్నంలో ప్రజలకు లోఓల్టేజ్ లేకుండా చూసేందుకు అన్ని విధాలుగా సిద్ధంగా ఉన్నామన్నారు. స్థానిక సబ్ స్టేషన్లలో అదనపు ఫీడర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఇప్పటికే ఇండోర్ సబ్ స్టేషన్‌లో అదనపు 5యంవిఎ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వలన విద్యుత్ సమస్య లేకుండా చేయగలిగామని తెలిపారు. వచ్చే వేసవి దృష్ట్యా ఎటువంటి సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎక్కడైనా సమస్య వచ్చిన వెంటనే కావలసిన ట్రాన్స్ ఫార్మర్లు సిద్ధం చేస్తామని ఆయనన్నారు. అదే విధంగా రైతులకు అడిగిన వెంటనే విద్యుత్ మీటర్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు అడిగిన వెంటనే సిబ్బంది వారికి కావాలసిన మీటర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాడేరు డివిజన్‌లో ప్రతి మారుమూల గ్రామాలకు విద్యుత్ అందే లక్ష్యంతో ఇప్పటికే ఉచితంగా పివిటిజి సర్వీసులను 5వేల మీటర్లు ఇవ్వడం జరిగిందని, ఇంకా మూడు వేల మీటర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కావున గిరిజనులు ఎవరు విద్యుత్ చోరీ చేయవద్దని కోరారు. ప్రతీ ఒక్కరికీ 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందించడం జరుగుతుందని చెప్పారు. గిరిజనులు గ్రామాలలో ప్రమాదకరమైన వాటర్ హీటర్లు వాడవద్దని కోరారు. వాటి వలన ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. నర్సీపట్నంలో ప్రజలు విద్యుత్ బిల్లులు ఇచ్చిన 15 రోజులలో చెల్లించాలని కోరారు. కొత్త మీటరు ఏర్పాటుకు ముందే వారికి కావాలసిన లోడ్ చూసి ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం నర్సీపట్నంలో రోడ్డు విస్తరణలో జరుగుతున్న విద్యుత్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇఇ రామకృష్ణ, ఏడీఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టర్ గోల్డ్ మెడలిస్ట్ ఉక్కు ఉద్యోగి అండి బోయిన అప్పారావుకు ఘన సన్మానం



గాజువాక, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

సూపర్ మాస్టర్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ వారు గోవాలో నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్వర్ణ పథకం విజేత అండి బోయిన అప్పారావు ను ఉక్కు అధికారులు డీజీఎం ఎంవివి సత్యనారాయణ, సీనియర్ మేనేజర్ మల్లుల సూర్యనారాయణ, మేనేజర్ పిళ్లి చందర్‌రావులు ఘనంగా సన్మానించారు. ఉక్కు అధికారుల ఆధ్వర్యంలో వుడా కాలని వినాయక నగర్‌లో ఆదివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, ఆంధ్ర రాష్ట్ర యాత కార్పొరేషన్ డైరెక్టర్ హైకోర్టు న్యాయవాది రాష్ట్ర యాత సంక్షేమ సేవా సంఘం మహిళ అధ్యక్షురాలు అండిబోయిన లక్ష్మీ పాల్గొని సాలువ కప్పి పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన అండిబోయిన అప్పారావు మరెన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వనము నాగేశ్వరరావు,దొమ్మేటి రమణారావు, చిప్పాడ నాగరాజు, సుక్క ఈశ్వరరావు, దొమ్మేటి రామ్మోహన్, ఆదినారాయణ, బొంతు కనకారావు, నెల్లి వెంకటరమణ, శంకర్ బత్తిన రాము, పితాని శంకర్, అప్పలరాజు, సారీ పిల్లి పైడయ్య, ప్రసాదు, సూర్య, లక్ష్మి, అలేఖ్య పైడికొండ,కడవల నాయుడు, రమేష్, గోవింద్ రెడ్డి శ్రీను, సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బల్లల పండుగ



గాజువాక, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

రజక సామాజిక వర్గం ఆధ్వర్యంలో బల్లల పండుగ అత్యంత ఘనంగా నిర్వహించారు. జీవీఎంసీ 69వ వార్డ్ తుంగ్లాం గ్రామంలో జరిగిన ఈ మహోత్సవానికి వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించాలి, వాటి ఔనత్యాన్ని భావి తరాలకు అందించాలని అన్నారు. అణగారిన రజక సామాజిక వర్గాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ రజక సామాజిక వర్గం సంఘం సభ్యులు పట్నాల ప్రసాద్, శ్రీను, గణేష్, శ్యామ్, కనకారావు, రాము, పట్నాల రాజు, లావణ్య పాల్గొన్నారు.

# టిడిపి - జనసేన పొత్తుకు ప్రజా ఆమోదం

## సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం తధ్యం : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సివేరి దొన్నుదొర



అరకులోయ, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా టిడిపి-జనసేన పొత్తుకు ప్రజా ఆమోదం అమితంగా ఉందని, ఉమ్మడి పార్టీల అభ్యర్ధులను ప్రకటించిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా హర్షం వ్యక్తం అయ్యిందని, టిడిపి, జనసేన ఉమ్మడి అరకు ఎమ్మెల్యే అభ్యర్థి సివేరి దొన్నుదొర అన్నారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, జనసేన కూటమి అఖండ విజయం సాధిస్తుందని అన్నారు. టిడిపి, జనసేన కూటమిలో భాగంగా వచ్చే సాధారణ ఎన్నికలకు కొత్త అభ్యర్థులను ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తొలి జాబితాను విడుదల చేశాయని చెప్పారు. టిడిపి జనసేన పొత్తు చారిత్రక అవసరమని, ఇందులో భాగంగానే ఇరు పార్టీలు మొదటి జాబితాలో 99 మంది అభ్యర్థులతో బరిలోకి దిగాయన్నారు. టీడీపీ, జనసేన తరపున ప్రకటించిన ప్రతి ఒక్క అభ్యర్థులపై ఇరు పార్టీలు ఎంతో నమ్మకం ఉంచాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఒక కోటి మూడు లక్షల 33వేల మందికి పైగా ప్రజలు అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకొని ఈ జాబితాను ఇరుపార్టీలు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలోనే ఇప్పటివరకు బహుజనులకు ఏ పార్టీ ఇవ్వనని సీట్లను తెలుగుదేశం, జనసేన పార్టీలు ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ తొలి జాబితాతో అభ్యర్థుల్లో గెలుపుపై మరింత ఆత్మవిశ్వాసం పెరిగిందని, కొత్త జాబితాలో 23 మంది కొత్తవారికి సీట్లు కేటాయించాయన్నారు. 99 సీట్లలో 15 శాతం సీట్లు మహిళలకు కేటాయించాయని, మాదిగ సామాజిక వర్గం నుంచి 11 మంది, మాల సామాజిక వర్గం నుంచి ఎనిమిది మంది నేతలకు ప్రాతినిధ్యం కల్పించడం జరిగింది ఆయన తెలిపారు. చదువుకున్న వారికి ఈ జాబితాలో ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారని, జాబితాలో 63 మంది అభ్యర్థులు పట్టభద్రులు ఉన్నారని దొన్నుదొర తెలిపారు. ముగ్గురు అభ్యర్థులు వృత్తిరీత్యా వైద్యులని, ఒక అభ్యర్థి ఐఏఎస్ అధికారి అని తెలిపారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేసే నాయకులను కూటమి ఎంపిక చేసిందని, మరోవైపు చూస్తే తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల జాబితా సంచలనం రేపుతోందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల జాబితాను చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైందని, వైసీపీకి ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీసం అభ్యర్థులు దొరకడం లేదని, వైసిపి ప్రకటించిన ఇన్‌చార్జిలు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కారన్న జగన్ వ్యాఖ్యలు దీనికి నిదర్శనమన్నారు. జగన్మోహన్ రెడ్డి అణగారిన వర్గాలైన ఎస్సీలకు ఈ జాబితాలో సముచిత స్థానం కల్పించలేదన్నారు. తాము మొత్తంగా ఎస్సీలకు 19 సీట్లు ఇచ్చామని గర్వంగా చెప్పుకోగలమని ఆయన పేర్కొన్నారు. జగన్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిన ఎస్సీలకు తెలుగుదేశం పార్టీ ప్రోత్సాహాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అరకు మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మాదల సర్పంచ్ వంతల శ్రీనివాస్, పెదలబుడు ఎంపీటీసీ ఎల్బి భీమరాజు, పెదలబుడు వైస్ సర్పంచ్ పాడి చందు నిర్మల, పెదలబుడు మాజీ ఎంపీటీసీ కిల్లో కుమార్, టీడీపీ నాయకులు మోహన్ రావు, వార్డు మెంబర్ దామోదర్, బోయి మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రవరం గ్రామంలో త్రాగునీటి కష్టాలు

## పట్టించుకోని సంబంధిత అధికారులు



గూడెంకొత్తవీధి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలో ఆర్‌వి నగర్ పరిధిలో ఎర్రవరం గ్రామంలో త్రాగునీటి ఎద్దడి అధికంగా ఉండడంతో సుమారు 50 కుటుంబాల ప్రజలు త్రాగునీటి కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎర్రవరం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పలుమార్లు అధికారులకు ప్రజాప్రతినిధులకు తెలియజేసినప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్తులు వాపోయారని ఆయనన్నారు. త్రాగునీటి కోసం గంటల తరబడి వేచి చూసే పరిస్థితి ఆ గ్రామంలో నెలకొందని అభివృద్ధి పథంలో రాష్ట్రం దూసుకుపోతుందని ప్రచారార్భాటాలు వైసీపీ నాయకులు మానుకోవాలని గిరిజన ప్రాంతంలో అభివృద్ధి శూన్యమని గ్రామాలలో మంచినీటి సౌకర్యాలు అందించాలేని ప్రభుత్వంగా వైకాపా చరిత్రలో మిగిలిపోతుందన్నారు. సంబంధిత శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి ఎర్రవరం గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వంటేద్దు అప్పలస్వామి, వంతల చంటిబాబు సెక్షన్ ఇన్‌చార్జి పాల్గొన్నారు.

# కోరాపల్లి పంచాయితీ పాలకొండ గ్రామానికి చెక్ డాం నిర్మాణం చేపట్టాలి

## బీజేపీ ప్రజా పోరుయాత్రలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ డిమాండ్



పాడేరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

జి.మాడుగుల మండలం కోరాపల్లి పంచాయితీ పాలకొండ గ్రామానికి రైతుల పంట సాగుకు చెక్ డాం నిర్మాణం చేపట్టాలని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాలు మేరకు జీ మాడుగుల మండల అధ్యక్షుడు బోయిన నూకరాజు, మాజీ మండల అధ్యక్షుడు సుబ్బారావు ఆధ్వర్యంలో పాలకొండ, రూడి బయలు, ఉరుము గ్రామాల్లో బీజేపీ ప్రజా పోరుయాత్ర-2లో రవికుమార్ హాజరయ్యారు. పాలకొండ, గ్రామంలో రైతులు, మహిళలతో సమావేశంలో ఆయన మాట్లాడారు, ఈ సందర్భంగా పాలకొండ గ్రామంలో రైతులు పంట పొలాలకు చెక్ డాం నిర్మాణం చెయ్యాలి అని గ్రామస్తులు కోరారు. కేంద్రం ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో పివిటిజి గిరిజన ప్రజలకు ఇల్లు కట్టుకొనుటకు 2, లక్షల 20 వేల రూపాయలు మంజూరు చేస్తుందని గ్రామాల్లో మరుగుదొడ్లు, సీసీ రోడ్లు బీజేపీ ప్రభుత్వం నిధులతో గతంలో చేశారని ప్రస్తుత వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి జరగలేదని అయన అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక మాఫియా, మద్యం మాఫియా, భూ దందాలు, ప్రశ్నిస్తా ఎస్సి ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. రవికుమార్ పెనుమాక, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జీ.మాడుగుల మండల ప్రధాన కార్యదర్శి సాగేని చిరంజీవి, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు, గండేరి లక్ష్మణ్ చారి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొఠారి పార్వతమ్మ, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎంపీ బాబురావుకు నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధుల ఘన సత్కారం

## అన్నవరం దేవస్థానం డైరెక్టర్ సుందర రావు ఆధ్వర్యంలో ఎంపీ గొల్లకు ఘన సన్మానం



పాయకరావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

వైఎస్‌ఆర్సిపి తరపున ఎమ్మెల్యేల కోటా నుంచి రాజ్యసభకు నూతనంగా ఎన్నికైన ఎంపీ గొల్ల బాబురావును అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు దొమాడ సుందర రావు అభినందించారు. రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత పాయకరావుపేట ఎమ్మెల్యే కూడా అయిన బాబురావును ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిసిన దేవస్థానం డైరెక్టర్ సుందర్ రావు ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుందర్రావు వెంట నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరిజన ఉద్యోగుల భవన్ నిర్మాణానికి శంకుస్థాపన

## మధ్యలో నిలిచిపోయిన నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించి పనులు ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గిరిజన ఉద్యోగుల భవన్ నిర్మాణానికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆదివారం శంకుస్థాపన చేశారు. ఉద్యోగుల సమక్షంలో ఆదివారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుభద్ర మాట్లాడుతూ పదేళ్ల క్రితం గిరిజన ఉద్యోగుల కోసం ఈ భవన నిర్మాణం చేయాలని ఆలోచన చేసినా అది పునాదుల వరకే వచ్చిందని దీన్ని పూర్తిచేయాలని ఉద్యోగాలు తనకు విన్నవించినా మధ్యలో పది లక్షల నిధుల కేటాయించడం జరిగిందని చెప్పారు. కేటాయించిన నిధులు చాలకపోతే ఎంత అవసరం ఉంటే అన్ని నిధులను ఇచ్చేందుకు తాను సిద్ధంగా ఉన్నానని త్వరితన భవన నిర్మాణానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తనను జిల్లా పరిషత్‌కు పంపించిన మంచంగిపుట్టు మండల ప్రజల రుణం తీర్చుకునేందుకు తనకు లభించిన ఇదొక అవకాశంగా చెప్పారు. జిల్లాలో అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లా విశాఖపట్నంలోని అన్ని మండలాల్లోనూ అభివృద్ధి చేస్తున్నట్లుగా తెలిపారు. ఉద్యోగులు సకల సదుపాయాలు ఉండేటట్లుగా ఇక్కడ ఉద్యోగ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సమస్య అయినా ప్రగతి పథమైన ఈ భవనంలోనే చర్చించు కునేలా నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. దేనితో పాటు ముంచంగిపుట్టు చెరువు సుందరీకరణ పనులకు రూ.20 లక్షల కేటాయించినట్లుగా పేర్కొన్నారు. చెరువు పనులు ఇప్పటికే ప్రారంభమ య్యాయని తెలిపారు. దాని పక్కనే మరో రూ.10 లక్షలతో అంబేద్కర్ పార్క్ నిర్మాణానికి చర్యలు చేపట్టా మని దానికి సంబంధించి నిధులు కూడా కేటాయించడం జరిగిందని సభద్ర పేర్కొన్నారు. ఈ మండలం లోని ఏనుగురాయి పంచాయితీ సెల్లూం గ్రామంలో లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ నిర్మాణానికి రూ.60 లక్షల నిధులను దేవాదాయ శాఖమంత్రి కొట్టు సత్యనారాయణ ద్వారా కేటాయించేలా కృషి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, సర్పంచ్ సుభాష్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ, పద్మారెడ్డి, సచివాలయం కన్వీనర్ రాంప్రసాద్, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ జయదేవ్, పద్మారావు, వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, గిరిజన ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు బెదిరింపు కాల్స్

## ఎంవిపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు -కేసు నమోదు.. దర్యాప్తు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు గుర్తు తెలియని వ్యక్తులు బెదిరింపు కాల్ చేశారు. అసభ్యంగా దూషిస్తూ చంపుతామని బెదిరించారు. దీంతో ఎమ్మెల్యే వెలగపూడి ఎంవీపీ పోలీస్ స్టేషన్లో ఆదివారం ఫిర్యాదు చేశారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 24వ తేదీ రాత్రి సుమారు 8.30 నుండి రాత్రి 11 గంటల వరకు 651381992, 8981911614, 7386519973 గల ఫోన్ నెంబర్ల ద్వారా తనకు ఫోన్ కాల్స్ చేసినట్టు ఎమ్మెల్యే వెలగపూడి ఫిర్యాదులో పేర్కొన్నారు. తనను చంపుతానని బెదిరించదాంతో పాటుగా నానా దుర్భాషలు ఆడినట్టు పేర్కొన్నారు. అసభ్య పదజాలంతో తనను తిడుతూ అంతు చూస్తామని బెదిరించినట్టు ఎమ్మెల్యే వెలగపూడి ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు ఫోన్ కాల్స్ చేసిన వారిని కనుగొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలనీ అలాగే తనకు తగు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు ఎంవీపీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 వ్రాత పరీక్షా కేంద్రాలను పరిశీలించిన సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఏపీపీఎస్సీ గ్రూప్-2 వ్రాత పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా నగర పోలీస్ కమీషనర్ డా.ఏ.రవి శంకర్ ఆదివారం స్వయంగా పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-2 వ్రాత పరీక్ష సందర్భంగా విశాఖలో ప్రభుత్వ మహిళ డిగ్రీ కాలేజ్, ఏవి.ఎన్. కాలేజ్‌తో పాటుగా కొన్ని ఇతర కాలేజ్‌లను సందర్శించి, పోలీసు అధికారులు, సిబ్బందికి సూచనలు అందించారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేందుకు పటిష్ట భద్రతా బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు.

# బ్లూకోట్ ఖాకీ కలెక్షన్స్ ..!

## పిఎంపాలెం పీఎస్‌లో అవినీతి పోలీస్ -అక్రమార్కులు, అసాంఘిక శక్తుల నుండి మంత్లీలు -రౌడీలు, గంజాయి మూకలతో చట్టాపట్టాల్ -స్టేషన్ హౌస్ అధికారికి తెలియకుండా వ్యవహారాలు -ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిందే

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌కు ప్రత్యేక స్థానం ఉంది. శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఆ పోలీస్ స్టేషన్ ప్రథమ స్థానంలో నిలిచింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ అంకితభావంతో చేసిన ఎనలేని కృషి కారణంగా లా అండ్ ఆర్డర్ కంట్రోల్‌లో ఉండడంతో పిఎంపాలెం పోలీస్ స్టేషన్ అంతలా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కానీ ఓ ఖాకీ కలెక్షన్స్ బాట పట్టడంతో పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌పై అవినీతి మరకలు పడుతున్నాయి. నీతినిజాతిగా పనిచేస్తున్న అధికారులకు తలవంపులు తెచ్చిపెడుతున్నాయి. పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌లో పనిచేసే ఓ బ్లూకోట్ కానిస్టేబుల్ కలెక్షన్స్‌కు కౌంటర్ తెరిచాడు.? ముఖ్యంగా రౌడీలు, కేడీలు, గంజాయి గాళ్ళు, ఇతర అసాంఘిక శక్తులకు అండగా నిలుస్తూ ఫలితంగా మంత్లీలు తీసుకుంటున్నట్టు సమాచారం. పేకాట, క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లతో వ్యవహారం అయితే చెప్పనవసరమే లేదు. ఎవరికైన ఏదైనా సమస్య ఎదురైతే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేస్తారు. అలాంటప్పుడు సంఘటన స్థలానికి సదరు బ్లూ కోట్‌గా చెప్పుకొనే ఖాకి ప్రత్యక్షం అవుతాడు. బాధితులకు అండగా నిలబడాల్సింది పోను నిందితులకు వత్తాసుగా నిలుస్తాడు. అక్కడ కట్ చేస్తే ఓ అమౌంట్ సదరు కలెక్షన్ కింగ్ ఖాకీకి చేరుతుంది. డ్యూటీకి వచ్చిన మొదలు ఇంటికి వెళ్లే లోపు ఐదు జేబులు నిడాల్సిందేనని సదరు ఖాకీ వ్యవహార శైలిపై దండుగా ఆరోపణలు లేకపోలేదు. రక్షించమని పోలీసులకు మొరపెట్టుకుంటే బాధితులకు అండగా నిలబడాల్సిన ఖాకీలు అవినీతి కూపంలో చిక్కుకొని అక్రమార్కులు, అసాంఘిక, సంఘ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపడంతో యావత్ పోలీస్ శాఖపైనే అవినీతి మరకలు అంటుతున్నాయని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### అవినీతిలో డిగ్రీ..!

పిఎంపాలెం పోలీస్ స్టేషన్లో పనిచేసే సదరు కలెక్షన్ బ్లూకోట్ ఖాకీ అవినీతిలో ఏకంగా డిగ్రీ పొందినట్టు సదరు డిపార్ట్‌మెంట్‌లోనే చర్చించుకోవడం గమనార్హం. ఓపెన్ డ్రింకింగ్ చేసే వాళ్ళు తారస పడ్డారంటే ఆ రోజు కలెక్షన్ గట్టెక్కినట్టే అంటా. బేరం కుదిరితే పరవాలేదు. లేదంటే హడావిడి చేయడంలో సదరు ఖాకీ లెక్కేలే వేరని విమర్శలు ఉన్నాయి. ప్రేమికుల నుండి సెల్‌ఫోన్ లాక్కొని బెదిరించడం, డబ్బులు తీసుకొని వదిలేయడం లాంటి సిత్రాలెన్నో సదరు ఖాకీ టాలెంట్ అని ఆరోపణలు ఉన్నాయి. ఇక అన్నిటి కన్నా గంజాయి బ్యాచ్‌ల నుండి అందినంత తీసుకోవడం పరిపాటని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారి ఏదైనా ఒక పని అప్పగించితే ఆ పనిలోని యవ్వారం తెలుసుకొని డబ్బులుగా మలుచుకోవడంలో సదరు కలెక్షన్ కింగ్ సిద్ధ హస్తుడని తెలుస్తుంది. రౌడీలు, కేడీలు, పాత నేరస్తులతో చెట్టాపట్టాల్ వేసుకొంటూ వాళ్ళ నుండి అధికారులకు తెలియకుండా మంత్లీలు తీసుకుంటున్నట్టు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అంతే కూండా రోడ్డుపక్కన తోపుడుబండ్లపై విక్రయాలు చేసుకునే చిరు వ్యాపారుల నుంచి హెూటళ్లు, లాడ్జిలు, స్క్రాప్, సిమెంట్, హార్డ్‌వేర్ దుకాణాలు, బార్‌లతోపాటు ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు, ఇంకా గుట్కా, ఆయిల్, ఇసుక, గ్రావెల్ మాఫియా నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి రోడ్డుపై లోడుతో వచ్చిపోయే వాహనాలను ఆపి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు తెలుస్తుంది. ఒకవేళ ఎవరైనా డబ్బులు ఇచ్చేందుకు నిరాకరిస్తే వాహనాన్ని స్టేషన్‌కు తీసుకురావాలంటూ బెదిరించడం పరిపాటిగా తెలుస్తుంది. అంతేకాకుండా అనధికారికంగా నడుస్తున్న మసాజ్ సెంటర్లు, పేకాట డెన్‌ల నిర్వాహకులతో కుమ్మక్కై నెలవారీ భారీగా మామూళ్లు తీసుకుంటున్నట్టు సదరు అవినీతి బ్లూ కోట్ కానిస్టేబుల్‌పై ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### స్టేషన్ హౌస్ అధికారికి తెలియకుండా వ్యవహారాలు...

పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌లో స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించడం పెద్ద ఛాలెంజే ల్యాండ్ గ్రాబింగ్‌లు, కిడ్నాప్‌లు, హత్యలు, వైట్‌కాలర్ నేరాలతో పాటుగా పలు అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన కేసులు ఛాలెంజ్‌గా నిలుస్తాయి. అలాంటి పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌కు సిఐగా రామకృష్ణ వచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు తన పరిధిలో ఉన్న పలు క్లిష్టమైన కేసులను చాకచక్యంగా పరిష్కరించి ఉన్నతాధికారుల ప్రశంసలను పొందారు. హత్యానేరాలను ఛేదించారు. కిడ్నాపర్లను పట్టుకున్నారు. శాంతిభద్రతలను చక్కగా పరిష్కరిస్తూ పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌కు పేరు ప్రఖ్యాతలను పెంచారు. నీతి, నిబద్ధతలతో విధులు నిర్వహిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు. కానీ కలెక్షన్ కింగ్‌గా చెప్పుకొనే అవినీతి బ్లూ కోట్ ఖాకి మాత్రం పిఎంపాలెం పోలీస్ స్టేషన్‌కు ఉన్న పేరును చెడగొడుతున్నాడని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. స్టేషన్ హౌస్ అధికారికి తెలియకుండా సదరు కలెక్షన్ కింగ్ ఖాకి అనేక వ్యవహారాలను నడిపిస్తునట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. నేరస్తులతో చెట్టాపట్టాల్ వేసుకొంటూ అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహిస్తునట్టు ఆరోపణలు కూడా ఉన్నాయి. విజువల్ పోలీసింగ్ పేరిట ప్రతీ గల్లీ గల్లీ సంచరిస్తూ అక్రమార్కులను గుర్తించి డబ్బులు దండుకోవడం అవినీతి ఖాకీకి మామూలు విషయమని విమర్శలు ఉండనే ఉన్నాయి. పిఎంపాలెం స్టేషన్ హౌస్ అధికారికి తెలియకుండా ఎంతో జాగ్రత్తగా వ్యవహారాలు నడిపిస్తున్న అవినీతి ఖాకీపై చర్యలు తీసుకోకపోతే మిగిలిన పోలీసులకు కూడా అవినీతి మరకలు అంటుకుంటాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### పోలీస్ కమిషనర్ రవిశంకర్ దృష్టి సారించాలి..

పిఎంపాలెం పోలీస్ స్టేషన్ అధికారులకు చెడ్డ పేరు తీసుకొచ్చేలా అవినీతి వ్యవహారాలను నడిపిస్తున్న సదరు బ్లూ కోట్ ఖాకీపై పోలీస్ కమిషనర్ రవిశంకర్ ద్రుష్టి సారించి చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విశాఖ నగరంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ, నేరాలను నియంత్రిస్తూ చక్కగా పోలీసింగ్ చేస్తున్న సీపీ రవిశంకర్ హయాంలో అవినీతికి ఆస్కారం లేకుండా చేయాలనీ అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఒక్క పిఎంపాలెం పోలీస్ స్టేషన్లోనే కాదు దాదాపు అన్ని పోలీస్ స్టేషన్లలో కూడా అవినీతి సిబ్బందిని గుర్తించి చర్యలు చేపట్టాలని లేకపోతే పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకం పోతుందనిరు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# లబ్బూరు గ్రామంలో ఘనంగా పోతురాజు పండుగ

## ఉత్సవానికి హాజరైన ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, వైఎస్సార్సీపి అరకు సమన్వయకర్త రేగం మత్స్య లింగం



ముంచంగిపుట్టు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం లబ్బూరు గ్రామంలో వెలసిన పోతురాజు పండుగ ఆదివారం వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో గిరిజనలు ఈ వేడుకను కన్నుల పండుగ చేశారు. గిరిజన సాంప్రదాయ పద్ధతిలో మొదట పశువులకు పూజలు నిర్వహించి అక్కడి నుంచి ఆలయ మార్గం మొదటనున్న వృక్షం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పోతురాజు గుడి దగ్గర ప్రత్యేక అలంకరణలు చేసి ఆదివాసి కట్టుబాట్లు కనుగుణంగా వైభవపేతంగా వేడుకలను నిర్వ హించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, వైఎస్‌ఆర్సిపి అరకు సమన్వయకర్త రేగం మత్స్య లింగం, స్వచ్ఛంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, ఎంపీపీ అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యమ్మ, సర్పంచ్ నీలకంఠం, ఎంపీటీసీ కమల, జేసిఎస్ జిల్లా కన్వీనర్ జగబంధు, సీనియర్ నాయకులు జయదేవ్, రాంప్రసాద్, ప్రసాదు, దామోదరం, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, సుజన కోట సర్పంచ్ రమేష్, వైఎస్‌ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరాటే ఆడ పిల్లలకు ఆత్మ రక్షణ కల్పిస్తుంది..



గాజువాక,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

వెడోకాయ్ కరాటే డు అసోసియేషన్ అధ్యక్షులు సతీష్ కుమార్ అధ్యక్షతన ఆటోనగర్ పాఠశాలలో 9వ జిల్లా స్థాయి కరాటే పోటీలు జరిగాయి. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎం.ఎల్.ఎ తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. క్రీడలు ఆడ పిల్లల ఆత్మ రక్షణకు దోహదపడుతుందని అన్నారు. అనంతరం జిల్లా స్థాయి కరాటే పోటీల విజేతలకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తి రెడ్డి, గాజువాక బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావులు సర్టిఫికెట్లు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో కోచ్ రాము, పుష్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి సీటు పీలాకు ఇవ్వకపోతే మేమంతా రాజీనామా చేస్తాం



## కశింకోట తెలుగుతమ్ముళ్ళు హెచ్చరిక

కశింకోట,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే,ఇన్‌చార్జ్ పీలా గోవిందసత్యనారాయణకు అనకాపల్లి ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోతే మూకుమ్మడిగా రాజీనామా చేయడానికి సిద్దమని కశింకోట మండల తెలుగు తమ్ముళ్ళు హెచ్చరించారు.ఆదివారం తెలుగు యువత నాయకులు కాండ్రేగుల సతీష్ ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం నాయుకులు ఉగ్గిన రమణ మూర్తి,వేగి గోపికృష్ణ,పెంటకోట రాము,సిదిరెడ్డి సూర్యనారాయణ,ఎస్.కె.బాబురు,కలగా సోమేశ్వ రరావు,సీరం వెంకటలక్ష్మి,కొంతం ఈశ్వరమ్మ,సిదిరెడ్డి సూర్యనారాయణ,బుదిరెడ్డి గంగయ్య,మళ్ళ లోవకృష్ణ,వేగి వెంకటరావు,తాకాశికృష్ణ,నైనంశెట్టి రమణరావు,ఒమ్మి సత్యనారాయణ,బత్తిన వీరభద్ర రావులు మాట్లాడుతూ అనకాపల్లిలో 2019లో పీలా గోవిందసత్యనారాయణ ఓడిపోయినా తెలుగుదేశం పార్టీలో మనోస్థైర్యం నింపి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసాడని అన్నారు.అనకాపల్లి గెలిచే సీటు అని అలాంటిది పార్టీ అధినేత చంద్రబాబునాయుడు పీలా గోవిందసత్యనరాయణకు తీవ్ర అన్యాయం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.అనకాపల్లిని సుందరంగా తీర్చి దిద్దిన ఘనత పీలాదే అని అన్నారు.అధినేత చంద్రబాబునాయుడు పురాలోచించి పీలాకు సీటు కేటాయించాలని డిమాండ్ చేసారు.పీలాకు సీటు ఇవ్వకపోతే తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తామని హెచ్చరించారు.జనసేనతో పొత్తును స్వాగతిస్తున్నామని, కానీ కనీసం కార్యకర్తలకు కూడా ఒక మాట చెప్పకుండా జనసేనకు సీటు కేటాయించడంపై పార్టీ శ్రేణులు మండిపడ్డారు.పార్టీకోసం అహర్నిశలు కృషి చేసిన పీలాకు పార్టీలో గుర్తింపు లేనప్పుడు మాకేం గుర్తింపు ఉంటాదని తీవ్ర ఆవేదన చెందారు.అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి జై పీలా, పీలా వెంటే మేమంతా అని నినాదాలు చేసి నిరసన వ్యకంత చేసారు.

# విషజ్వరం తో..గురుకులవిద్యార్ది మృతి

## 'వ్యాధి'అంతుచిక్కక అయోమయంలో యాజమాన్యం-తల్లిదండ్రుల గందరగోళం


కొయ్యూరు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త



మండలంలోని కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాల పదోతరగతి విద్యార్ధి గోరాప్రవీణ్(15) వి(ష)ంత జ్వరంతో గతకొద్ది రోజులుగా చికిత్స పొందుతూ ఎట్టకేలకు ఆదివారం తెల్లారుజామున విశాఖపట్నం కెజిహెచ్‌లో మృతిచెందాడు. పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు గతకొన్నిరోజులుగా అంతుచిక్కని వి(ష)ంత జ్వరంతో బాధపడుతుండగా, పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్, సిబ్బంది స్థానికరాజేంద్రపాలెం పిహెచ్‌సిలో చికిత్సచేయించి అనంతరం నర్సీపట్నం ఏరియాఆసుపత్రికి, అటుపై విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించారు. అయితే వీరిలో విద్యార్ధి గోరాప్రవీణ్ చికిత్సపొందుతూ తెల్లారుజామున మృతిచెందడంతో పాఠశాలప్రిన్సిపాల్ మోహన్, సిబ్బంది హుటాహుటిని విద్యార్ధిమృతదేహాన్ని కెజిహెచ్ నుండి స్వగ్రామమైన అనకాపల్లిజిల్లా, గొలుగొండమండలం చంద్రయ్యపాలెం గ్రామానికి తరలించి విద్యార్ధి దత్తతల్లి గోరాదేవి, కుటుంబసభ్యుల సమక్షంలో అంత్యక్రియలు జరిపించారు. మట్టిఖర్చుగా బాధితకుటుంబానికి పాఠశాల యాజమాన్యం రూ.20వేలు అందజేసారు. కాగా విద్యార్ధిమృతి పట్ల కుటుంబీకులు ఆందోళనవ్యక్తంచేస్తూ, ఒకసమయంలో పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తంచేసారు. అయితే తాము సకాలంలో స్పందించి వైద్యచికిత్స చేయిస్తూనే ఉన్నామని పాఠశాల యాజమాన్యం వివరణివ్వడంతో బాధితకుటుంబీకులు శాంతించారు. ఇదిలా ఉండగా పాఠశాలలో ఐదుగురు విద్యార్థులకు అంతుచిక్కని వి(ష)ంతజ్వరం సోకడం, అందులో ఒకరు మృతిచెందడంపై పాఠశాల యాజమాన్యం అయోమయానికి గురవుతుండగా, ఇది తెలిసిన విద్యార్థుల తల్లిదండ్రులు గందరగోళానికి లోనవుతున్నారు.

# అధ్యయనం చేస్తున్నాం..ఆందోళన చెందొద్దు!

## 'విద్యార్ధిమృతి'తో గురుకులపాఠశాలను సందర్శించిన డిఎంహెచ్ఒ జమీల్‌భాషా




కొయ్యూరు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త

గురుకులపాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు అంతుచిక్కని వ్యాధికి గురవడం, అందులో ఆదివారం తెల్లారుజామున ఒకవిద్యార్ధి మృతిచెందడంతో విద్యార్థులకు సోకిన వింత వ్యాధిపై అధ్యయనంచేస్తున్నామని, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి జమీల్‌భాషా అన్నారు. ఆదివారం తమసిబ్బందితో కలిసి హుటాహుటిన పాఠశాలను సందర్శించిన ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్యశిబిరంతీరు, విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిపై రాజేంద్రపాలెం పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.మనోజ, సిబ్బందిని అడిగితెలుసుకున్నారు. విద్యార్థుల వివరాల ఓపిని తనిఖీచేసారు. అనంతరం విద్యార్థుల తరగతిగదులను, డార్మెంటరీలను, వంటశాలను తనిఖీచేసారు. విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిని పరిశీలించిన ఆయన ఆహారపదార్ధాలను పరిశీలించి ఆహారం సక్రమంగా ఉన్నట్టు గుర్తించారు. అయితే ఒకేగదిలో సుమారు 80మంది విద్యార్థులు నివాసం ఉండటంపైనా, అలాగే వంటశాలకు దగ్గరలో ఉన్న డ్రైనేజీనుండి దుర్గంధం వెదజల్లడంపై అనుమానం వ్యక్తంచేసారు. ఈ దుర్గంధంతోపాటు ఒకరకమైన బ్యాక్టీరియా సోకి విద్యార్థిలు వింతవ్యాధికి గురయ్యారా?అన్న దిశగా అధ్యయనం చేస్తున్నారు. వంటశాల పరిసరాల్లో స్ప్రేయింగ్ చేయించాలని ఆదేశించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్యశిబిరంలో 319మంది విద్యార్థులకు పరీక్షలు చేయించగా, ఎవరికీ మలేరియా, డెంగ్యూవంటి లక్షణాలు లేవని వివరించారు. సురక్షితమైన గాలి, సురక్షితమైన ఆహారం, సురక్షితమైన నీరు ఉంటే వ్యాధులు సోకే అవకాశం ఉండదని, వీటిలో ఎక్కడైనా సమస్యవచ్చిందా? అన్నదిశగా అధ్యయనం చేస్తున్నామన్నారు. పాఠశాలలో ఫుడ్ఇన్‌స్పెక్టర్ ద్వారా పరీక్షలు చేయించనున్నట్టు తెలిపారు. వైద్యశిబిరాన్ని మరికొన్నిరోజులు కొనసాగించాలని పిహెచ్‌సి వైద్యాధికారి డా.మనోజును ఆదేశించారు. కాగా ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యపరిస్థితి బాగానే ఉందని, తల్లిదండ్రులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్య,పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు.

# 'చికిల్‌సెల్' పరీక్షల్లో అల్లూరిజిల్లా ప్రథమస్థానం!

## 2,13,309మందికి ఇప్పటికే పరీక్షలు-డిఎంహెచ్ఒ జమీల్‌భాషా

కొయ్యూరు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త



చికిల్‌సెల్ ఎనీమియా పరీక్షల్లో రాష్ట్రంలో అల్లూరిసీతారామరాజు జిల్లా ప్రథమస్థానంలో ఉందని డిఎంహెచ్ఒ జమీల్‌భాషా తెలిపారు. ఆదివారం మండలంలోని కొయ్యూరు గిరిజనసంక్షేమపాఠశాలను సందర్శించిన ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని, విద్యార్థుల ఆరోగ్యపరిస్థితిని పరిశీలించారు. ఈ సంధర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ-0-40మధ్య వయస్కులకు నిర్వహించనున్న ఈ చికిల్‌సెల్ ఎనీమియా పరీక్షలను ఇప్పటికే జిల్లాలో 2,13,309మందికి నిర్వహించడం జరిగిందన్నారు. ఇంకా సుమారు 2,40వేలమందికిపైగా చేయాల్సి ఉందన్నారు. పరీక్షలు నిర్వహించినవారిలో 1,25,644మందికి నెగెటివ్ రిపోర్టు వచ్చిందని, సుమారు 8,500మందికి తీవ్రతతక్కువగా ఉన్నట్టు గుర్తించామని, అయితే ప్రైమరీటెస్టుల్లో 1034మందికి చికిల్‌సెల్ ఎనీమియా ఉన్నట్టు గుర్తించామని, వీరిని ఫైనల్‌టెస్టులకు పంపించాల్సి ఉందన్నారు. పాడేరులో రూ.12లక్షల విలువైన టెస్టుమిషనరీ అందుబాటులోనికి వచ్చినట్టు తెలిపారు. వ్యాధినిర్ధారణైన వారికి వైఎస్ఆర్ పెన్షన్‌క్రింద రూ.10వేల చొప్పున అందించనున్నట్టు తెలిపారు. జిల్లాలో ఇప్పటికే చికిల్‌సెల్ ఎనీమియా వ్యాధి ఉన్నట్టుగుర్తించిన సుమారు 800మందికి వైఎస్ఆర్ పెన్షన్‌లు అందిస్తున్నట్టు డిఎంహెచ్ఒ జమీల్‌భాషా వివరించారు. కార్యక్రమంలో రాజేంద్రపాలెం పిహెచ్‌సి వైద్యాధికారిణి డా.మనోజ, వైద్యసిబ్బంది పిహెచ్ఎన్ భవాని, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, హెల్త్అసిస్టెంట్లు, ఎల్టీ సతీష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# నిజంగెలవలి కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాండి..

## జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్,టిడిపినేత కొట్టగుళ్లసుబ్బారావు

కొయ్యూరు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త



టిడిపిఅధినేత్రి నారాభువనేశ్వరి ముఖ్య అతిధిగా ఈనెల28న జి.మాడుగుల మండలం కిండంగిలో నిర్వహించనున్న 'నిజంగెలవాలి' కార్యక్రమానికి నియోజకవర్గం నుండి టిడిపిశ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్, నియోజకవర్గ టిడిపినేత కొట్టగుల్లి సుబ్బారావు సంయుక్తంగా పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని బాలరం సర్పంచ్ అప్పనఅప్పలసరస ఇంట్లో జరిగిన ఒకశుభకార్యానికి, ఆమె మనవడు అప్పనఆనంద్ ఆహ్వానంమేరకు హాజరైన ఎంవివిప్రసాద్, కొట్టగుల్లిసుబ్బారావు స్థానికనేతలైన మాజీజెడ్పీటిసి గాడిశ్రీరామ్మూర్తి, చింతపల్లి ఎంఎంసిమాజీడైరెక్టర్ కిముడుశ్రీరాములు, నేతలు గోవిందు, సురబోయినచిన్ని, కాకూరుచంద్రరావు తదితరులతో కలిసి మాట్లాడుతూ-ఈ కార్యక్రమం విజయవంతం చేయడంద్వారా టిడిపియొక్క బలాన్ని నిరూపించినట్టవుతుందని, అలాగే వైసిపిప్రభుత్వంపై ఉన్న ప్రజావ్యతిరేకతను మరోకసారి వ్యక్తపరిచినట్టవుతుందని వారు అన్నారు. కార్యక్రమంలో పలువురు టిడిపినేతలు పాల్గొన్నారు.

# చిక్కాలను అభినందించిన జిల్లా వైఎస్ఆర్సీపీ టీయూసి కార్యదర్శి సతీష్



పాయకరావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

జిల్లా వైఎస్ఆర్సీపీ టీయూసి కార్యదర్శిగా నూతనంగా నియమితులైన పాలపర్తి సతీష్ నియామకానికి కృషి చేసిన జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పాయకరావుపేట మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రమారావుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మండల వైసీపీ అధ్యక్షులు చిక్కాల రామారావును తన గృహం వద్ద ఆదివారం కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పన్నీరు పాపారావు, కోడ కోటేశ్వరరావు, మేడిశెట్టి రామ గోవింద్, గుటూరు వెంకటేశ్వర రావు, ఎంపీటీసీ యాగదాసు శ్రీదేవి శేఖర్,యజ్జల అన్నవరం,కుంద్రపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకర్ల సంఘం నూతన కార్యవర్గం.. ఏక గ్రీవ ఎన్నిక

పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త



సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంఘం పాడేరు డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంఘం పాడేరు డివిజన్ నూతన సంఘం అధ్యక్షులుగా సిహెచ్ వి.రమణ, ప్రధాన కార్యదర్శిగా జనపరెడ్డి రమణ, కోశాధికారిగా టమికే సునీల్ కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. నూతనంగా ఎన్నుకోబడ్డ కార్యవర్గానికి మిగతా సభ్యులు తరుపున ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి ఈ సందర్బంగా మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తూ జర్నలిస్ట్‌లు ఎదుర్కొంటున్న సమస్య పరిష్కరానికి సమిష్టిగా కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సంఘం జిల్లా అధ్యక్షులు సూర్యారావు, కోర్ కమిటీ సభ్యులు జ్యోషి, దుర్గరావు, దేముడు బాబులతో పాటు సంఘ సభ్యులు మత్స్యలింగం సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోరాపల్లి పంచాయితీ పాలకొండ గ్రామానికి చెక్ డాం నిర్మాణం చేపట్టాలి

## బీజేపీ ప్రజా పోరుయాత్రలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ డిమాండ్

పాడేరు,ఫిబ్రవరి25, ప్రభాతవార్త



జి.మాడుగుల మండలం కోరాపల్లి పంచాయితీ పాలకొండ గ్రామానికి రైతుల పంట సాగుకు చెక్ డాం నిర్మాణం చేపట్టాలని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఆదేశాలు మేరకు జీ మాడుగుల మండల అధ్యక్షుడు బోయిన నూకరాజు, మాజీ మండల అధ్యక్షుడు సుబ్బారావు ఆధ్వర్యంలో పాలకొండ, రూడి బయలు, ఉరుము గ్రామాల్లో బీజేపీ ప్రజా పోరుయాత్ర 2లో రవికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాలకొండ, గ్రామంలో రైతులు, మహిళలతో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాలకొండ గ్రామంలో రైతులు పంట పొలాలకు చెక్ డాం నిర్మాణం చెయ్యాలని గ్రామస్తులు కోరారు. కేంద్రం ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో పివి టిజి గిరిజన ప్రజలకు ఇల్లు కట్టుకొనుటకు 2, లక్షల 20 వేల రూపాయలు మంజూరు చేస్తుందని గ్రామాల్లో మరుగుదొడ్లు, సీసీ రోడ్లు బీజేపీ ప్రభుత్వం నిధులతో గతంలో చేశారని ప్రస్తుత వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి జరగలేదని అయన అన్నారు. వైసీపీ పాలనలో ఇసుక మాఫియా, మద్యం మాఫియా, భూ దందాలు, ప్రశ్నిస్తే ఎస్సి ఎస్టీ కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. రవికుమార్ పెనుమాక, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జీ మాడుగుల మండల ప్రధాన కార్యదర్శి సాగేని చిరంజీవి, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు, గందేరి లక్ష్మణ్ చారి,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొఠారి పార్వతమ్మ, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోపాలపట్నంలో వైశ్యరాజు జ్యువలర్స్ నూతన షోరూం ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



వైశ్యరాజు జ్యువెలర్స్ వారు నేడు గోపాలపట్నం లో నూతన షో రూమును విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి మహా స్వామి వారు ప్రారంభించి, అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి సంస్థకు వారి ఆశీస్సులను అందజేశారు. ఎంవీపీ బిల్డర్స్ అండ్ ఎస్టేట్స్ జామి భోజరాజు మొదటి కొనుగోలు చేశారు. విభిన్నమైన జ్యువలరీ డిజైన్లు, విస్తృత శ్రేణి కలెక్షన్లలో ఉన్న అన్ని రకాల బంగారు ఆభరణాలకు ప్రారంభోత్సవ ఆఫర్‌గా ఫ్లాట్ 6% తరుగుకే, బంగారం ఎక్స్చేంజ్‌పై అన్ని రకాల బంగారు ఆభరణాలను పొందవచ్చును



అలాగే సిల్వర్ ఆర్టికల్స్ కొనుగోలుపై కిలోకి రూ.10వేలు తగ్గింపు, ఈ ఆఫర్ తొమ్మిది గ్రాములు పైబడిన బంగారు ఆభరణాలపై వర్తించును, కావున ప్రతి ఒక్కరూ ఈ ప్రారంభోత్సవ ఆఫర్‌ని వినియోగించు కోవలసిందిగా వైశ్యరాజు జ్యువెలర్స్ డైరెక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్యరాజు జ్యువెలర్స్ చైర్మన్ వైశ్యరాజు ఫాల్గుణ రాజు, డైరెక్టర్లు వైశ్యరాజు నరేష్ రాజు, వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు పాల్గొన్నారు. కస్టమర్లతో షోరూం అంత సందడిగా ఉందని తెలిపారు.

# వైభోగంగా ఉపమాక వెంకన్న పెండ్లి రాట ఉత్సవం...

## తరలివచ్చిన భక్తులు -గోవింద నామస్మరణతో మారుమ్రోగిన వెంకన్న ఆలయం

నక్కపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ప్రసిద్ధ శ్రీవైష్ణవ పుణ్యక్షేత్రం ఉత్తరాంధ్ర జిల్లాల భక్తుల కొంగుబంగారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం ఉదయం స్వామివారి వార్షిక పెండ్లిరాట ఉత్సవము వైభోగంగా జరిగింది. గ్రామస్తులు భక్తులు వైదిక సాంప్రదాయ బద్దులు సమక్షంలో మాఘ బహుళ పాడ్యమి పుబ్బ నక్షత్ర యుక్త మేష లగ్నంలో ముహూర్తమును అనుసరించి 10గంటల 14 ని.కు అర్చక స్వాముల వైదిక క్రియలు పూర్తిచేసిన అనంతరం పెండ్లిరాటం ఉత్సవం అంగరంగ వైభవంగా వందలాదిమంది భక్తుల నడుమ నిర్వహించిన కార్యక్రమం గోవింద నామస్మరణతో మారుమ్రోగింది. అనంతరం స్వామివారికి నీరాజన మంత్రపుష్పములు సమర్పించిన తర్వాత భక్తులందరికీ తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణ పల్లి రాజగోపాల కృష్ణమాచార్యులు, పీసపాటి వెంకట శేషాచార్యులు, భాగవతం గోపాలచార్యులు, దేవస్థానం ఇన్‌స్పెక్టర్ వెంకట కూర్మేశ్వరరావు సిబ్బంది గురవయ్య, మహేష్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి కొప్పిశెట్టి కొండబాబు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, మాజీ ఎంపీటీసీ కొప్పిశెట్టి హరిబాబు, పిఏసిఎస్ అధ్యక్షులు పొడగట్ల పాపారావు, గ్రామానికి చెందిన యువి శ్రీనివాసరావు, రేజేటి సింగరాచార్యులు, నున్న సుభాష్, గోర్స శ్రీనివాసరావు, నున్న కాశీ విశ్వనాథ్, ప్రణవ్ రామ్, మీగడ ఈశ్వరరావు, సిద్ధ బత్తుల నూకతాత, కొత్త భగవాన్ పలువురు భక్తులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడుకి వెల్లివిరిసిన శుభాకాంక్షలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో రాజ్యసభ సభ్యుడు గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉమ్మడి విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికి విశాఖ జిల్లా వాల్టర్ క్లబ్‌లో రాష్ట్ర పారిశ్రామిక శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జీవి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజా ప్రతినిధులు, పలు విద్యా సంస్థల అధినేతలు, నగరంలో ఉన్న పలు వ్యాపార దిగ్గజాలు, పలు నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ వారు, యువజన విభాగం నగర వైసిపి పార్టీ శ్రేణులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయం ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ ఆధ్యాత్మికమైన టిటిడి చైర్మన్ పదవిలో సుబ్బారెడ్డి ఆలయాలు నిర్మాణం, శిధిలావస్థలో ఉన్న వారిని పునఃనిర్మాణం చేపట్టడంలో దేవాలయాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసి వాటిని ఎంతగానో అభివృద్ధి పథంలో ముందుకు నడపడం చేశారని, అంతేకాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నియమించిన ఉమ్మడి విశాఖ జిల్లా కో-ఆర్డినేటర్ పదవిలో బాధ్యతగా వ్యవహరించి వైసిపి శ్రేణులను సమలీకృతతో నడిపి పార్టీ బలోపేతం చేశారని, పార్టీకి సంబంధించిన కార్యక్రమాలు విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని, ఆయనకు ఉన్న చిత్తశుద్ధి నిబద్దత ఆయన్ని ఈరోజు రాజ్యసభ సభ్యుడు పదవి అలంకరించడానికి కారణం అని, ఆయన సారథ్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా అభివృద్ధి చెందుతుందని మాట్లాడారు. విశాఖ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి పథంలో నడపాలని ప్రతీ ఒక్కరు సుబ్బారెడ్డిని కోరడం జరిగిందన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ విశాఖ జిల్లా ప్రశాంతతకు మారుపేరు అయిన విశాఖ జిల్లా వాసులు చూపిన ప్రేమ అభిమానాన్ని మరవలేనని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి విశాఖ జిల్లా అంటే చాలా ఇష్టం అని, విశాఖ జిల్లాను పరిపాలనా రాజధానిగా చేయాలన్న ఆలోచన ఒక కారణం అని, జగన్ తోడ్పాటుతో విశాఖ జిల్లాను అభివృద్ధి పథంలో నడపడం కోసం నా వంతు కృషి చేస్తానని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ప్రజా ప్రతినిధులు, పలు విద్యా సంస్థల అధినేతలు, పలు వ్యాపార దిగ్గజాలు, పలు ఎన్జీఓ వారు, వైసిపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉత్తమ కార్యకర్తగా గంగరాజు

నక్కపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల గ్రామంలో జరిగిన శంఖారావం బహిరంగ సభలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమంలో మండలంలోని రాజయ్యపేట పీఎస్ 188 బూత్ ఇంచార్జ్ పిక్కి గంగరాజులి 100 శాతం చేసినందుకు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్తగా పరిగనించి ప్రశంసాపత్రం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత సమక్షంలో అందుకున్నారు.

# నేడు రోడ్డు అండర్ పాస్ జాతికి అంకితం...

నక్కపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా పరిధిలోని అనకాపల్లి - గుల్లిపాడు రైల్వేస్టేషన్ల మధ్య 7 లెవెల్ క్రాసింగ్ గేట్‌ల స్థానంలో, అమృత భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ప్రతిష్టాత్మంగా నిర్మించిన రోడ్ అండర్ పాస్‌లు జాతికి అంకితం చేసే కార్యక్రమం యలమంచిలి రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా జరగనున్నదని సంబంధిత రైల్వే అధికారులు ఆదివారం తెలిపారు. దేశం లోని వివిధ ఇతర స్టేషన్లు తోపాటు రోడ్డు అండర్ పాస్‌లతో పాటు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీచే వీడియో లింక్ ద్వారా సోమవారం మధ్యాహ్నం 12.30గం.కు ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా మండలంలోని పెద్ద బోదిగల్లం వద్ద కూడా ఈ కార్యక్రమం ఉదయం 10 గం నుండి వివిధ ఆర్‌యుబిలు యలమంచిలి స్టేషన్ వద్ద జరుగుతుందని చెప్పారు.

# జనసేన నాయకులు గెడ్డం బుజ్జిని కలిసిన టిడిపి రాష్ట్ర మహిళా నేత అనిత...



పాయకరావుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితకు టికెట్ ఖరారు కావడంతో ఆదివారం జనసేన అనకాపల్లి పార్లమెంట్ పార్టీ నాయకులు గెడ్డం బుజ్జినీ కలిశారు. భవిష్యత్తు కార్యాచరణపై మాట్లాడారు. అనంతరం బుజ్జిని అనితమ్మ సత్కరించారు విజయం సాధించేందుకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఆమెతోపాటు మండల పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, కొప్పిశెట్టి వెంకటేష్, అమలకంటి అబద్ధం, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు, వెలగ శ్రీనివాసరావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు వెలగ సుధాకర్ ఉన్నారు.

# నేడు సిద్ధం సభకు ఏర్పాట్లు పూర్తి... స్థల పరిశీలన

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సిద్ధం సభ సోమవారం ఎస్.రాయవరం మండలం కేంద్రంగా అడ్డు రోడ్డు రేవు పోలవరం రహదారి మార్గంలో జరిగే సిద్ధం సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు ముందుగా పార్టీ నాయకులు స్థల పరిశీలన చేసి ఏర్పాట్లు పరిశీలించారు. రాజం శాసనసభ్యులు, ప్రస్తుత పాయకరావుపేట సమన్వయకర్త కంబాల జోగులు నేతృత్వంలో జరిగే ఈ సిద్ధం సభకు వైకాపా ఉత్తరాంధ్ర కో-ఆర్డినేటర్, సీనియర్ నాయకులు, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, పాయకరావుపేట శాసనసభ్యులు, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, మంత్రులు దాడిశెట్టి రాజా, గుడివాడ అమర్నాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బిశెట్టి సత్యవతి తదితరులు పాల్గొంటారని ఎమ్మెల్యే కంబాల జోగులు ఆదివారం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 3గం.లకు ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణ రాజు, పాయకరావుపేట మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల రామారావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి గోవిందు, శ్రీపతిరాజు, కొణతాల శ్రీను, సర్పంచ్ కర్రీ సత్యనారాయణ, లోడగల చంద్రరావు, దగ్గుపల్లి సాయిబాబా, సింహాద్రి, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపి జెఎసి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాము : యుటిఎఫ్

నక్కపల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

లక్షలాది ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆకాంక్షలకు అనుగుణంగా పోరాటం చేయవలసిన ఏపీ జేఏసీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పష్టత లేకుండానే ఫిబ్రవరి 27న నిర్వహించ తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని వాయిదా వేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకస్తున్నామని విశాఖపట్నం జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టి.ఆర్.అంబేద్కర్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. సరెండర్ లీవులు, పిఆర్సీ బకాయిలు తదితర 20వేల కోట్ల ఆర్థిక బకాయిలు చెల్లింపులపై మినిట్స్ జారీ చేసారే తప్పా ఈ విధమైన ఉత్తర్వులు ఇవ్వకపోవడం శోచనియమని, ఐ.ఆర్‌ను ప్రకటించమంటే పీఆర్సీనే ఇస్తామని ప్రభుత్వ పెద్దలు పేర్కొనడం పచ్చి బూటకమని విమర్శించారు.

# 27న శరభవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

## యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామ యంపిపి పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం జరుగుతుందని యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్యశిబిరానికి వచ్చి వైద్యసేవలను పొందాలన్నారు. బిపి, సుగర్, ఇసిడి, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులకు పరీక్షలను చేయడం జరుగుతుందన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి : సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామంలో ఆదివారం సాయంత్రం జెడ్డంగి ఎస్ఐటి.రఘునాధరావు ఆధ్వర్యంలో పోలీసు జనమైత్రి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా సిఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఆన్‌లైన్ అప్పులు చేసి ఎవ్వరూ మోసపోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలోసిఐ సన్యాసినాయుడు, ఎస్ఐ టి.రఘునాధరావు, పోలీసులు, స్థానికులు పాల్గొన్నారు.

# అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు:





పాడేరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి రావడంతో భక్తులతో పోటెత్తింది .ఆదివారం కావడంతో అమ్మవారిని దర్శించు కోవడానికి మైదాన ప్రాంతాల నుంచి,ఏజెన్సీ నలుమూలల నుంచి భక్తులు వచ్చి అమ్మవారికి మ్రొక్కులను తీర్చు కున్నారు.పట్టణంలో ఉన్న భక్తులు అమ్మవారి ఘటాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి మ్రొక్కులను తీసుకున్నారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు ఏర్పాట్లు చేసారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులతో ఆలయం లోపట,బయట కిక్కిరిసిపోయింది.దర్శనానికి వచ్చిన భక్తులకు ఉచితంగా ప్రాసాదాన్ని పంపిణీ చేసారు.

# బిజేపి ఆధ్వర్యంలో వైసీపీ వ్యతిరేక పోరు యాత్ర

## గ్రామాల్లో కరపత్రాల పంపిణి

చింతూరు డిశంబర్ 25 ప్రభాతవార్త

బిజేపి ఆధ్వర్యంలో చింతూరు మండలంలోని చౌలూరు,కొత్తపల్లి,గూడూరు గ్రామాల్లో వైసిపి వ్యతిరేక పోరుయాత్రను ఆ బిజేపి మండల అధ్యక్షులు డి.వి.రమణారెడ్డి ప్రారంభించారు.అనేక గ్రామాల్లో కరపత్రాలను పంపిణి చేశారు.కరపత్రాల్లో ముఖ్యంగా విలీన మండలాల్లో రూపాయికే కిలో బియ్యం ఇవ్వటం లేదని,కేంద్రం ఉచిత బియ్యాన్ని మాత్రమే ఇస్తున్నారని,పోలవరం నిర్వాశితులకు ఇస్తానన్న రూ॥5లక్షల నష్ట పరిహారం ఏమైందని?,ఐటిడిఎ,గ్రామపంచాయితీ,మండల పరిషత్‌కు వచ్చే నిధులు నిలిపివేశారని,ఎస్సీ,ఎస్టీలకు రాష్ట్రం ద్వారా ఇవ్వాల్సిన ఋణసౌకర్యం రద్దుచేశారని,వరదల్లో నష్టపోయిన రైతులను ఆదుకోవటంలో విఫలం అయ్యారనని,45సంవత్సరాలకే యస్.సి,యస్.టిలకు ఫింక్షన్ ఇస్తామన్న వాగ్దానం ఏమైందని,ఏజెన్సీలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయలేదని,కేంద్రం 90శాతం సబ్సిడీ ఇచ్చే డ్రిప్ ఇరిగేషన్‌ను రద్దుచేశారని,కేంద్రం ప్రజలకు ఇచ్చి 25లక్షల ఇళ్ళును పేదలకు కట్టించి ఇవ్వటంలో విఫలం అయ్యారని ఉద్యోగ, ఉపాధ్యాయ, అంగన్‌వాడిలకు మొండిచెయ్యి చూపించారని ,బిజేపి విజయాలను సైతం కరపత్రాల్లో ప్రచురించి పంపిణి చేశారు.ఈ ప్రచారంలో కట్టం ముత్యా,సవలం వీర్రాజు,కట్టం సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

26-2pg7exHMNWJQE.qxdo/p:26-2pg7exHMNWJQE.qxd 1/1/02 7:30 AM Page 1





దళితుల పిలుపు సభలో ప్రసంగిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే, జగ్గయ్యపేట టిడిపి అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్, టిడిపి నాయకులు

# టిడిపి ద్వారానే రాష్ట్రంలో ఎస్సి, ఎస్టిలకు సామాజిక న్యాయం

### టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, సీనియర్ నేత కేశినేని శివనాథ్

### ర్యాలీ జరుగుతుండగా అధికార, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తల గలాటాతో తీవ్ర ఉద్రిక్తత

### జగ్గయ్యపేట పట్టణంలో పోలీస్ పికెటింగ్

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ద్వారానే ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సి ఎస్టిలకు సామాజిక న్యాయం జరుగుతుందని, రాబోవు ఎనినకల్లో యోగక్షేమాలను కాంక్షించే నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారా అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్ (తాతయ్య), సీనియర్‌నాయకులు కేశినేనిశివనాథ్ (చిన్ని) అన్నారు. జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు సమావేశ మందిరంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ దళితుల పిలుపు సభ అట్టహాసంగా జరిగింది.

**అధికార, ప్రతిపక్ష పార్టీ కార్యకర్తల గలాటాతో తీవ్ర ఉద్రిక్తత:** పట్టణంలో భారీ ర్యాలీతో టిడిపి నేతలు రాజగోపాల్, శివనాథ్ ప్రచార రథంపై ర్యాలీగా సభాప్రాంగణానికి వెళ్తుండగా అప్పుడే టిడ్కో ఇండ్ల నిర్మాణ పనులు పరిశీలించి వస్తున్న ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను కారు పట్టణంలోకి ప్రవేశించటం, టిడిపి ర్యాలీ ముందు కారు వస్తుండగా వైఎస్ఆర్‌సిపి కార్యకర్త ఒకరు పార్టీ జెండాను ప్రదర్శిస్తూ రావటం, ఇరుపార్టీ కార్యకర్తల నడుమ గలాటాకు దారితీసింది. పరిస్థితి సరిదిద్దాలని వెళ్ళిన టిడిపి కౌన్సిలర్ నకిరికంటి వెంకట్‌పై అధికారపార్టీ కార్యకర్తలు దురుసుగా ప్రవర్తించారని టిడిపి ఎస్సి సెల్ నాయకులు ఆరోపించారు. పోలీసులు అజాగ్రత్తగా ఉండటం వల్లనే ఘర్షణ వాతావరణం నెలకుందని విమర్శించారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద టిడిపి కార్యకర్తలు, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు అరుపులు కేకలతో భయానక వాతావరణం సృష్టించారు. పెద్ద సంఖ్యలో ర్యాలీలోవున్న టిడిపి కార్యకర్తలు రావటంతో వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు పాత మున్సిపల్ కార్యాలయంలోకి వెళ్ళి ఐరన్ మెస్ డోర్లు వేశారు. ఈసందర్భంలో జరిగిన ఘర్షణ వాతావరణం తుదకు రాళ్ళు విసురుకునే పరిస్థితికి దారి తీసింది. ఘర్షణ జరుగుతుందని గమనించిన పోలీసులు విప్ ఉదయభాను కారును ముందుగానే అక్కడి నుండి పంపివేశారు. జరిగిన సంఘటనలపై రాత్రి వరకు ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పోలీసులు తెలిపారు.

**ఎస్సిలకు తెలుగుదేశం అండ**

ఎస్సిలకు తెలుగుదేశం ప్రభుత్వం అండగా నిలుస్తుందని టిడిపి నాయకులు భరోసా ఇచ్చారు. శుభమస్తు సమావేశ మందిరంలో జరిగిన దళితుల పిలుపు సభలో నేతలు శ్రీరాం తాతయ్య, కేశినేని శివనాథ్, నందిగామ మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య, దళిత నేతలు సొంగ సంజయ్‌వర్మ, పుచ్చ విజయ్‌కుమార్, దేవతోటి నాగరాజు, జ్యోతిబస్ తదితర స్థానిక నేతలుపాల్గొని ప్రసంగించారు. సభలో నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలో అసాంఘిక శక్తులు వైఎస్ఆర్ పార్టీ మూకలు దళితులపై దాడులకు తెగబడుతున్నారని, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదని ఆరోపించారు. నాలుగున్నరేండ్ల పాలనలో దళితులపై ఆరువేలకు పైగా దాడులు జరిగాయని, 158 మందిని హత్య చేశారని ఆరోపించారు. 27 సంక్షేమ పథకాలను రద్దుచేశారని, అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని నిలిపివేశారని గుర్తుచేశారు. సిఎం సొంత నియోజకవర్గంలోనే నాగమ్మ అనే మహిళపై అత్యాచారం, హత్యకు పాల్పడిన నిందితులను ఇంతవరకు అరెస్ట్‌చెయ్యలేక పొయ్యారని నిందించారు.

కాగా వైసిపి ఎస్సి సెల్ అధ్యక్షులు పాతకోటి కళ్యాణ్‌బాబు, అనుమంచిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పాతకోటి రాధాభాను, వారి అనుచరులు, గౌరవరం గ్రామానికి చెందిన వైఎస్ ఆర్‌సిపి కార్యకర్తల కుటుంబాలవారు వైఎస్ఆర్ సిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.



# టిడ్కో గృహాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చెయ్యాలి : ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** టిడ్కో గృహాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తిచెయ్యాలని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ, టిటిడి పాలకమండలి సభ్యులు సామినేని ఉదయభాను అధికారులను ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లో గల టిడ్కో గృహ సముదాయాల వద్ద జరుగుతున్న మౌళిక సదుపాయాల కల్పన పనులను ఆదివారం విప్ ఉదయభాను పరిశీలించారు. పనులను వేగవంతం చెయ్యాలని తొలి విడతగా వెయ్యిమంది లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించాలని సంకల్పించినట్లు ఆయన తెలిపారు. టిడ్కో గృహాల వద్ద రోడ్లు, డ్రైన్లు, విద్యుత్, పైపులైన్లు, పెయింటింగ్ పనులు జరుగుతున్న తీరుతెన్నులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

యుద్ధప్రాతిపదికన నిర్దేశించుకున్న సమయానికి పూర్తిచెయ్యాలని సూచనలిచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఒకే ప్రొసీజర్లు కోసం బిల్లులు పెడుతున్న ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు నోటీసులు


**విజయవాడ,ఫిబ్రవరి25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులపై వస్తున్న ఆరోపణలపై సంబంధిత ట్రస్టు ఏపీ ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ నిఘా పెట్టింది. దాదాపు ఒకే రీతిలో ఉండే ప్రొసిజర్లుకు సంబంధించిన బిల్లులతో నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపుతున్న నెట్ వర్క్ ఆస్పత్రులకు నోటీసులు జారీ చేసింది. ఇప్పటి వరకు గుంటూరు. విజయవాడ, కర్నూలుతో పాటు ఇతర జిల్లాల్లోని సుమారు 15 ఆసుపత్రులకు సంజాయిషీ నోటీసులను ఆరోగ్యశ్రీట్రస్టు పంపింది. గైనిక్, పీడియాట్రిక్స్, నూర్యో, ఇతర స్పెషాల్టీ విభాగాల్లో కొన్ని ఆస్పత్రుల నుంచి ఎక్కువ క్లైయిమ్‌లు ట్రస్టుకు అందుతున్నాయి, ఈ బిల్లులకు సంబంధించి ట్రస్టు మెడికల్ ఆడిట్ నిర్వహించింది. ఈ సందర్భంలో పలు అంశాల్లో ఆడిటర్లు అనుమానాలు వచ్చాయి, దాంతో నెట్‌వర్క్ ఆస్పత్రులకు నోటీసులను పంపుతున్నట్లు ఆరోగ్యశ్రీ సీఈవో బాలాజీ తెలిపారు. ఈ క్రమంలోనే రోగులకు పక్షవాతం లేకున్నా ఉన్నట్లు రిపోర్టులు సృష్టించి, వైద్యాన్ని అందించినట్లు కేసు షీట్లు చూపించి భారీగా క్లైయిమ్స్ పొందిన కర్నూలులోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నిర్వాకం బయట పడింది. డయాగ్నోస్టిక్స్ సెంటరు నిర్వాహకులతో కుమ్మక్కయి ఆస్పత్రి యాజమాన్యం తప్పుడు నిర్ధారణ పరీక్షలు రిపోర్టులు సృష్టించింది. వీటి ఆధారంగా వైద్యాన్ని అందించినట్లు ఆరోగ్యశ్రీ ట్రస్టుకు ఆధారాలు సమర్పించింది. అసలిక్కడ సంబంధిత వైద్యులు లేకున్నా ఎలా వైద్యాన్ని అందించారు? అనే అంశాన్ని ట్రస్టు ఆడిట్ బృందానికి అనుమానం వచ్చింది. ట్రస్టు నుంచి ప్రీ అథరైజేషన్ చెల్లింపు ఎలా జరుగుతున్నాయనే దిశలో ఆడిట్ బృందాలు విచారిస్తున్నాయి. డోన్‌లోను ఓ ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యం అక్రమాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన ఆరోపణలపై విచారణ జరుగుతుంది. విజయవాడ, గుంటూరు, మచిలీపట్టణంలో శాఖలున్న ఓ ప్రైవేటు ఆస్పత్రి కొన్ని వ్యాధులకు ఏళ్ళతరబడి మూస తరహా బిల్లులతో నిధులు పొందినట్లు గుర్తించారు. కార్పోరేట్ సెక్టారులో మంచి పేరున్న ఈ ఆస్పత్రులతో పాటు, రాజకీయంగా కుడా పార్టీకి కీలకంగా కొమ్ముకాసే ఇంకో ప్రముఖ ఆస్పత్రి ఫెక్ బిల్లులతో ట్రస్టును మోసగించే ప్రయత్నం చేసిందంటున్నారు. బిల్లు సక్రమంగా చెల్లించినా ఈ ఆస్పత్రులు ఆడిట్ పరిధిలో బిల్లుంటే తరచు ప్రభుత్వాన్ని యాగీ చేస్తున్నాయని ట్రస్టు అధికారులు చెబుతున్నారు. వీరు నిధులు అందటం లేదనే దిశలో చేసిన ఆరోపణలను పరిశీలించినప్పుడు వారి బాగోతలం బయటపడిందంటున్నారు.

# రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసమే టిడిపి-జనసేన పొత్తు

### విస్తృత కసరత్తు చేసి, ప్రజల ఆమోదం ఉన్నవారినే అభ్యర్థులుగా ఎంపిక చేశాం

### అహంకారంతో జగన్ చేసిన విధ్వంసమే ఆయన పతనానికి నాంది

### జగన్ కుట్రలు, కుతంత్రాలు చేసే అవకాశం ఉంది: ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలి



### టిడిపి-జనసేన ఇప్పటి నుంచే సమన్వయం చేసుకుంటే 100శాతం ఓట్ల బదలీ

### తొలిజాబితాలో సీట్లు పొందిన అభ్యర్థులకు చంద్రబాబు దిశానిర్దేశం

**అమరావతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజనాలతోపాటు గెలుపే లక్ష్యంగా టిడిపి అభ్యర్థుల ఎంపిక జరిగిందని, వచ్చే ఎనినకలు రాష్ట్రానికి అత్యంత కీలకమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజల భవిష్యతన కోసమే టిడిపి-జనసేన పొత్తులో పోటీచేస్తున్నాయని స్పష్టంచేశారు.. తొలి జాబితాలో సీట్లు పొందిన అభ్యర్థులతో ఆదివారం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అభ్యర్థులుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపి, పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు.. ఈ సందర్భంగా నేతలతో చంద్రబాబు మాట్లాడారు. గతంలో ఎపుడూ ఇంత ముందుగా అభ్యర్థుల ప్రకటన జం`గలేదన్నారు. పార్టీ అభ్యర్థులకు సైతం ప్రజల మద్దతు ఆమోదం ఉండాలి అనే కొత్త విధానం ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశానని అన్నారు.. 1.3 కోట్ల మంది నుంచి అభిప్రాయాలు తీసుకున్నానని చంద్రబాబు తెలిపారు. సర్వేలు పరిశీలించి, సుదీర్ఘ కసరత్తు చేసి అభ్యర్థులను ఎంపిక చేసినట్టు తెలిపారు.. దేశ చరిత్రలో ఏ రాజకీయపార్టీలోకూడ ఎపుడూ ఇలాంటి ప్రయత్నం జరగలేదన్నారు. ఇక ఇపుడు ఒక్క సీటూ ఓడిపోవటానికి వీలు లేదన్నారు. ఈ ఎన్నికలు రాష్ట్రానికి , రాష్ట్ర భవిష్యత్‌కు ఎంతో కీలకం అని అన్నారు. ఏస్థాయిలో కూడ చిన్న తప్పు, పొరపాటు జరగకూడదన్నారు. వచ్చే 40 రోజులు అత్యంత కీలకం అని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉండాలని, ప్రజలకు భవిష్యత్‌పై నమ్మకం, ధైర్యం కల్గించేలా నాయకత్వం అందించండి అని చంద్రబాబు సూచించారు.

**జగన్ అహంకారమే అతని పతనానికి నాంది:** ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించామని చంద్రబాబుతెలిపారు. ఇపుడు 99 చోట్ల ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించామన్నారు.. జగన్ అహంకారంతో చేసిన విధ్వంసం అతని పతకానికి నాంది కాబోతోందని అన్నారు. చరిత్రలో చూడని విధ్వంస పాలకుడైన జగన్‌ను ఓడించేందుకు జనం సిద్ధంగాఉన్నారని తెలిపారు. ప్రజలతో ఓట్లు వేయించుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని , జగన్ ఎన్నికలకు సిద్ధంగా లేరన్నారు. సిద్ధం అని సభలు పెడుతున్న జగన్ అభ్యర్థులను మాత్రం ప్రకటించలేకపోయారన్నారు. సీట్లు ఇచ్చేశారు.. ప్రజల్లోనూ ప్రభుత్వ వ్యతిరేకత ఉంది కదా అని ఏ ఒక్కరూ ఎన్నికలను సులభంగా తీసుకోవద్దని అన్నారు. ఎంత సీనియర్ నేత అయినా, నియోజకవర్గంలో ఎన్ని సానుకూల అంశాలు ఉన్నా చివరి నిముషం వరకు ప్రజల్లో ఉండి కష్టపడ్డాలన్నారు. నియోజకవర్గంలో అసంతృప్తితో ఉన్న నాయకులు, కార్యకర్తలను మీరు కలుపుకుని పోవాలన్నారు. ఎవరైనా అసంతృప్తితో ఉంటే ఒకటికి పదిసార్లు స్వయంగా వెళ్లి మీరే కలవాలన్నారు. నేనే అభ్యర్థి కదా అని ఈగోతో వ్యవహరిస్తే కుదరదు అని అన్నారు.. తటస్థులను కలవాలని, రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని వివరించి అన్నివర్గాల మద్దతు కోరండి..అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు..

**జగన్ చేసే కుట్రలు, కుతంత్రాలు ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండాలి:** జనసేన మన మిత్ర పక్షమని, జనసేన నేతలను కలుపుకుపోవాలని, గౌరవించాలన్నారు. అలాగే జనసేన వాళ్లూ, మీతో కలిసి ప్రయాణం చేయాలన్నారు. రెండు పార్టీ నేతలు సమన్వయంతో పనిచేస్తే 100 శాతం ఓట్ల బదిలీ జరుగుతుందని తెలిపారు. 5 ఏళ్ల పాలనపై గ్రామాల్లో వైకాపా నేతలు,కార్యకర్తలు కూడ అసంతృప్తితో ఉన్నారని అన్నారు. మంచివారు పార్టీలోకి వస్తే ఆహ్వానించండి అని అన్నారు.. జగన్ ఎన్నికల్లో గెలుపునకు తన పాలనను నమ్ముకోలేదని, దౌర్జన్యాలు, అక్రమాలు, దొంగోట్లు, డబ్బును నమ్ముకున్నారని అనాననరు. ప్రచార విభాగాన్నిబలోపేతం చేసుకోవాలని, ప్రతి అభ్యర్థి ఒక న్యాయవాదిని పెట్టుకోవాల న్నారు. మనం ఊహించని స్థాయిలో జగన్ కుట్రలు, కుతంత్రాలు చేస్తారన్నారు. అన్నింటికీ మీరు సిద్ధంగా ఉండాలని నేతలు,కార్యకర్తల నుద్ధేశించి చంద్రబాబు మాట్లాడారు. సీట్లు పొందిన నేతలకు ఆల ~దిబెస్ట్‌చెప్పివెంటనేప్రజల్లోకివెళ్లాలని సూచించారు.

# లోకేష్ సమక్షంలో భారీగా టిడిపిలో చేరిక

### పార్టీలో చేరిన నియోజకవర్గ ముఖ్యనేతలు, వైఎస్సార్సీ వార్డు సభ్యులు, నియోజకవర్గ అభివృద్ధికి అంతా కలిసి పనిచేద్దామని లోకేష్ పిలుపు



**అమరావతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరిలోని ప్రముఖ నాయకులు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఆదివారం ఉండవల్లిలో లోకేష్ సమక్షంలోన 600 కుటుంబాలు పార్టీలో చేరినట్టు నేతలు ప్రకటించారు.. వైకాపా ముఖ్యనేతలు, పంచాయతీ వారునడ సభ్యులు, ఆలయ కమిటీ ఛైర్మన్, వివిధ సంఘాల అధ్యక్షులు , సగర కులపెద్దలు తెదేపాలో చేరారు..ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, అరాచక వైకాపా సర్కారు పని అయిపోయిందని, టిడిపి-జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని , రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తుందని భరోసా ఇచ్చారు.. మంగగిరిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అందరం కలిసికట్టుగా పనిచేద్దామని లోకేష్ పిలుపునిచ్చారు.. మంగళగిరి పట్టణ 22 వార్డుకు చెందిన వైకాపా నేత, రాష్ట్ర సగర సంఘం కార్యదర్శి జూటూరి ఏడుకొండలు నేతృత్వంలో 21, 22 వార్డులకు చెందిన బేతంపూడి గ్రామానికి చెందిన 75కుటుంబాలు, జొన్నకూటి మల్లేశ్వరి ఆధ్వర్యంలో 25 కుటుంబాలు టిడిపిలో చేరాయి.. తాడేపల్లి టౌన్ వైకాపాకు చెందిన నాయకులు దారా నాని, ఎనుబ్రి నరేష్‌తోపాటు 14వ వార్డుకు చెందిన 50 కుటుంబాలు, వైకాపా నేత మేకా శ్రీధర్‌రెడ్డి , ఉండవల్లి వైకాపాకు చెందిన మాజీ సర్పంచ్ మన్నెం సుజాత, మన్నెం కిశోర్ దంపతులతోపాటు వంద మంది కుటుంబాలకు పసుపు కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు.. మంగళగిరి మండలం నీరుకొండ గ్రామానికి చెందిన వైకాపా నేత తాడిబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో 15 కుటుంబాలకు, ఆత్మకూరుకు గ్రామానికి చెందిన బుడగ జంగాల కులపెద్దలు ఒంటెద్దు రామచంద్రయ్య, ఒంటెద్దు ఆంజనేయులు సమక్షంలో 70 కుటుంబాలు , ఎర్రబాలెం గ్రామానికి చెందిన అభయాంజనేయస్వామి ఆలయ ఛైర్మన్, వైకాపా ముఖ్యనేత పలగాని శివప్రసాద్ టిడిపి గూటికి చేరారు.. దుగ్గిరాల మండలం చింతలపూడి వైకాపాకు చెందిన 2వ వార్డు నర్రా శ్రీనివాసరావు, 8వ వార్డు యాదాల సాయిలక్ష్మితోపాటు మొత్తం 600 కుటుంబాలకు పసుపు కండువా కప్పి టిడిపిలోకి నారా లోకేష్ ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త నందం అబద్ధయ్య, పార్లమెంట్ పార్టీ కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి మండల అధ్యక్షుడు తోట పార్ధసారధి,తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని వెంకటరావు, మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామర్లరాజు, తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు అమరా సుబ్బారావు, దుగ్గిరాల మండల టిడిపి అధనయక్షుడు కేశంనేని శ్రీ అనిత, మంగళగిరి నియోజకవర్గ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజమండ్రి రూరల్ టిక్కెట్ గోరంట్లకు గ్రీన్ సిగ్నల్

### కందులకు ఇవ్వకపోవడంపై జనసైనికులు నిరసన

### నిడదవోలు నుంచి పోటీ చేయమంటున్న అధిష్ఠానం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** రాజమండ్రి రూరల్ అసెంబ్లీ టిక్కెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరికే ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసిందన్న ప్రచారంతో జనసేన క్యాడర్లో అలజడి చోటుచేసుకుంది. కందుల దుర్గేష్‌కే టిక్కెట్ ఇవ్వాలని ఆదివారం జనసైనికులు నియోజకవర్గంలో పలుచోట్ల నినాదాలు చేస్తున్నారు. అయితే మొదటినుంచి జిల్లాలో జనసేన పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఈ టిక్కెట్ కోసం పోటీలో ఉన్న రాజమండ్రి రూరల్ జనసేన ఇంచార్జి , ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్‌కు టిక్కెట్టు ఇవ్వకపోవడంపై జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా కందులను నిడదవోలు అసెంబ్లీకి వెళ్ళాలని పవన్ కళ్యాణ్ నిన్న రాత్రే సూచించడంతో జనసేన నాయకులు మండిపడుతున్నారు. రాజమండ్రి రూరల్ టిక్కెట్ జనసేన ఇంఛార్జి కందుల దుర్గేష్‌కే ఇస్తున్నామని, జనసేనాయే అక్కడ పోటీ చేస్తుందని ఈనెల 20న రాజమండ్రి పర్యటనలో జనసేనాని పవన్ అంతర్గత సమావేశంలో చెప్పారు. దాంతో కందులకు టిక్కెట్ ఖరారు అయ్యిందని రాజమండ్రి రూరల్ జనసేనలో సంబరాలు చేసుకున్నారు. ఆ సందర్భంలో అనేక మంది కందులకు అభినందనలు తెలిపారు. నిన్న టిక్కెట్స్ ప్రకటనలో కందుల పేరు లేకపోవడంతో ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. నిన్న రాత్రే కందుల మంగళగిరికి వెళ్ళి పవన్‌కళ్యాణ్‌ను కలిశారు. తనపై తీవ్రమైన ఒత్తిడి ఉండటం వల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వస్తుందని, మీరు నిడదవోలు నుంచి పోటీ చేయాలని పవన్ కళ్యాణ్ సూచించినట్లు తెలుస్తుంది. దీనిపై ఆదివారం ఉదయం నుంచి కందుల దుర్గేష్ రాజమండ్రిలోని తన కార్యాలయంలో తన ముఖ్య అనుచరులతో జనసేన నాయకులతో మంతనాలు కొనసాగిస్తున్నారు. కొత్తగా వచ్చిన ప్రతిపాదనపై జనసేన రూరల్ నాయకులు ఆగ్రహం చెందుతున్నారు. గత ఎన్నికల్లోను జనసేన పార్టీ తరుపున పోటీ చేసి అత్యధికంగా ఓట్లు సాధించిన దుర్గేష్ గత ఐదేళ్లుగా జనసేన పార్టీని జిల్లాలో నడిపిస్తూ రాజమండ్రి రూరల్‌లో ఎంతో పటిష్టం చేశారని, అలాంటి కందులకు సీటు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కందులకే రాజమండ్రి రూరల్ సీటు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. నిడదవోలులో పోటీకి పరిస్థితులు పరిణామాలు ఎలా ఉంటాయని మరోవైపు దుర్గేష్ ఆరా తీస్తున్నారు. నిడదవోలు అయినా మంచి నియోజకవర్గమని, టిడిపి జనసేన కలిసి నిడదవోలులో పోటీ చేస్తే గెలుపు ఖాయమని కొందరు దుర్గేష్‌కు సూచిస్తున్నారు. సాయంత్రం లోపు ఈ పరిణామాలపై నాయకులు అందరితో సమాలోచనలు జరిపి పోటీ విషయంపై ఓ నిర్ణయం తీసుకుంటామని దుర్గేష్ భావిస్తున్నట్లు చెప్తున్నారు. మొదటి నుంచి అనుకుంటున్నట్టే రాజమండ్రి రూరల్ టిక్కెట్ విషయంలో తెలుగుదేశం జనసేన మధ్య విభేదాలను రాజేసిందది. గోరంట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేగా సీనియర్ నాయకులుగా హైదరాబాద్‌లో చక్రం తిప్పి తన టిక్కెట్‌ను ఖరారు చేయించుకున్నారు. గోరంట్ల మొదటి నుంచి టిక్కెట్ నాదే గెలుపు నాదే అంటూ ప్రకటనలు చేస్తూ వచ్చారు. రాజమండ్రి రూరల్‌లో జనసేన పోటీ చేస్తుందని స్వయంగా పవన్‌కళ్యాణ్ ప్రకటించినప్పటికీ, ఆ నిర్ణయాన్ని అడ్డుకొని గోరంట్ల టిక్కెట్టు సాధించుకున్నారని చెప్పవచ్చు. రాజమండ్రి రూరల్ టిక్కెట్ విషయంలో జనసేనలో టీడీపీ చిచ్చురేపిందని, అందుకు పవన్ తలొగ్గడం ఏమిటని జనసైనికులు విమర్శిస్తున్నారు. చంద్రబాబు ఈ విషయంలో ఇద్దరికీ న్యాయం చేస్తామని ప్రకటించిన నేపథ్యం వెనుక కందులకు నిడదవోలు సీటు ఆఫర్ ఇచ్చినట్లు అయ్యింది. మరి కందుల నిడదవోలు వెళ్ళి పోటీ చేస్తారా లేదా అనేది తెలియాల్సి ఉంది. ఈ ప్రతిపాదనపై మీ నిర్ణయం ఏమిటి అని మీడియా అడిగిన ప్రశ్నకు అందరితో మాట్లాడి చర్చించి ఓ నిర్ణయం తీసుకుంటామని, ఆ తర్వాత తెలియజేస్తామని కందుల దుర్గేష్ బదులిచ్చారు.

# 'వైనాట్ పులివెందుల' అని రాబోతున్నాం

### పవన్‌ను విమర్శించే వైకాపా కాపు నేతలు, జగన్ చేస్తున్న కాపు ద్రోహంపై ఎందుకు మాట్లాడారు?

### మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ సూటిప్రశ్న

**అమరావతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి రాష్ట్రానికి ఏదో న్యాయం చేస్తారని అనుకోవటం ఎండమావిలో నీళ్లున్నట్టుగా భ్రమించటమే అని వైకాపా నేతలతో పాటు సిఎం జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తుంటే వైకాపా కాపు నాయకులు ఎందుకు ఖండించరు? అని మాజీ ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రశ్నించారు.. కాపు సామాజికవర్గంపై ఏమాత్రం చిత్తశుద్ది లేని వైకాపా కాపు నాయకులు జగన్‌రెడ్డి ఆదేశాలతో పవన్‌కళ్యాణ్‌పై మాత్రం వ్యక్తిగత ఆరోపణలు, దూషణలకు దిగుతారా? అని నిలదీశారు.. రాబోయే ఎన్నికల్లో టిడిపి-జననేన కూటమి 170 సీట్లతో అఖండ విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్నారు.. వైకాపా సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని తెలిపారు. జగన్‌రెడ్డిని ఎపుడు ఇంటికి సాగనంపుదామా? జగనాసురుడి రాక్షస పాలనకు ఎపుడు అంతం పలుకుదామని అని రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.. రాష్ట్రంలోని ప్రతి వర్గం, ప్రతి కులం, ప్రతి మతం ప్రజలు జగన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో వ్యతిరేకంగా ఓటు వేయబోతున్నారని తెలిపారు.. టిడిపి-జనసేన పొత్తు రెండఉ పార్టీల కోసం కాదని, ఈ కూటమి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చటం కోసం, రాష్ట్రాభివృద్ధి సాధించటం కోసం , నిరుద్యోగుల భవిష్యత్‌నిర్మించటం కోసం తెలుగుదేశం-జనసేన తాటిపైకి వచ్చి ఎన్నికల్లో పోటీ చేస్తే, వైకాపాకు ఉలుకెందుకు? అని ప్రశ్నించారు. 99 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించటంతో వైకపాఅకు నిద్రపట్టటం లేదన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి వైనాట్ 175 అంటున్నారని, మేం వైనాట్ పులివెందుల అనే నినాదంతో ప్రజల వద్దకు రాబోతున్నాయని కూన రవికుమార్ అన్నారు.

# నేడు అనంతపురంలో కాంగ్రెస్ భారీ సభ

### మల్లికార్జున ఖర్గే, షర్మిల రాక సభ విజయవంతానికి రఘువీరా, శైలజనాథ్ భారీ సన్నాహాలు

**అనంతపురం ఫిబ్రవరి 25, ప్రభాతవార్త బ్యూరో:** వైఎస్. షర్మిలా రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ తరఫున అనంతపురం నుండి ఎన్నికల



అనంతపురం కొత్తూరు జూనియర్ కళాశాలలో బహిరంగ సభ జరిగే ప్రాంతంలో కాంగ్రెస్ తరపున భారీ కటౌట్లు ఏర్పాటు చేసిన దృశ్యం

సం గ్రామానికి సిద్ధమౌతోందని, ఇందులో భాగంగా అనంతపురంలో సోమవారం సాయంత్రం 4 గంటలకు కొత్తూరు బాలుర జూనియర్ కళాశాల ఆవరణంలో భారీ బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తోంది. ఈ సభకు ఏఐసిసి అగ్రనేత, మల్లికారు ్జన ఖర్గే, పిసిసి అధ్యక్షులు వై.ఎస్.షర్మిలా రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరౌతున్నారు. ఈ సభకు ఎఐసిసి ప్రతినిధులతో పాటు రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ముఖ్యులు కూడా హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వామపక్ష పార్టీలతో కలసి కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని ఎన్నికల కురుక్షేత్రంలోకి దిగనుంది. ఇందులో భాగంగా అనంతపురం సభకు కాంగ్రెస్ తో పాటు సిపిఎం, సిపిఐ, రాష్ట్రనేతలు, జిల్లా నేతలు కూడా హాజరౌతున్నట్లు తెలు స్తున్నది. ఈ సభను విజయవంతం చేయాలని, సిడబ్ల్యూసి సభ్యుడు రఘువీరారెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ శైలజనాథ్‌లు ప్రత్యేకంగా పట్టుదలతో ఉన్నారు. తమ సత్తా ఏమిటో చూపించాలని, రఘువీరారెడ్డి గట్టిపట్టుదలతో ఉన్నారు. అలాగే పిసిపి మాజీ అధ్యక్షులు గిడుగు రుద్రమరాజు కాంగ్రెస్, రాయలసీమ వ్యవహారాల ఇన్‌చార్జ్ జంగా గౌతమ్, అనంతపురం జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, దాదా గాంధీ, సుధాకర్, శంకర్, తదితరులు కూడా భారీ సన్నా హాలు చేస్తున్నారు. మడకశిర, సింగనమల, పెనుకొండ, కళ్యాణదుర్గం తదితర నియోజకవర్గాల నుండి జనసమీకరణకు కాంగ్రెస్ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు.

# నేడు శ్రీకాకుళంలో చంద్రబాబు 'రా కదలిరా'

**అమరావతి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి:** 'రా కదలిరా'కార్యక్రమంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఈనెల 26వ తేదీన శ్రీకాకుళంలో పర్యటించనున్నారు.

ఇప్పటికే 21 పార్లమెంట్ స్థానాల్లో జరిగిన 'రా కదలిరా' సభల్లో చంద్రబాబు పాల్గొన్నారు. కాగా 'రా కదలిరా' 22వ సభలో భాగంగా శ్రీకాకుళంలో జరిగే సభలో బాబు ప్రజలనుద్ధేశించి బహిరంగసభల్లో పాల్గొననున్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## జెసిఎస్ మండల కన్వీనర్‌గా కెంగువ మధు

గుర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



జెసిఎస్ మండల కన్వీనర్‌గా కెంగువ మధుసూధనరావు నియామకం కావడంతో పార్టీ పెద్దలు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లాపరిషత్ చైర్మన్ చిన్నశ్రీనుకు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు. ఈ మేరకు తనకు ఈ పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మధుసూధనరావు వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యుడు పొట్నూరు సన్యాసినాయుడును శనివారం తన స్వగృహం పాలవలస గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సన్యాసినాయుడు మాట్లాడుతూ పార్టీకి అభివృద్ధికి ఉత్తమ సేవలందించాలని కొనియాడారు. అనంతరం దుష్శాలువతో సత్కరించారు. మధు గతంలో కొండగండ్రేడు ఎంపిటిసిగా చేశారు. ప్రస్తుతం జిల్లా వ్యవసయ సలహా మండలి సభ్యునిగా కొనసాగుతున్నారు. కొండగండ్రేడు గ్రామ సర్పంచ్ సారిక గోవింద్,నాగేశ్వరరావు, బూర్లె వెంకటప్పలనాయుడు, పాలవలస ఉప సర్పంచ్ వల్లూరు రాము ఉన్నారు.

## తాగునీటి ట్యాంకు వితరణ

మక్కువ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మక్కువ మండల నంద పంచాయతీ పెద ఊటగడ్డ గ్రామంలో కొంత కాలంగా తాగునీటి ట్యాంకు పాడైపోవడంతో గ్రామంలో నివసిస్తున్న ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న సాలూరు నియోజకవర్గ సమన్వయకర్త గేదెల రిషివర్ధన్ కొన్ని రోజుల కిందట ఆ గ్రామాన్ని సందర్శించారు. గ్రామ ప్రజలందరూ తమ గ్రామానికి తాగునీరు రావడం లేదని అధికారులకు చెప్పిన ఎవరు స్పందించడం లేదని తమ గ్రామానికి మంచినీరు సదుపాయం కల్పించాలని ఆయనను కోరారు. ఆయన సకాలంలో స్పందించి ఆదివారం తన సొంత నిధులతో బోరు బాగు చేసి ట్యాంకు తెప్పించి బోరు ఉన్న ప్రదేశంలో అమర్చి కొళాయిల ద్వారా మంచినీటి సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో మక్కువ మండల ఉపాధ్యక్షుడు వెంపడాపు సుగుణేశ్వరరావు, గొట్టాపు వెంకటేష్, బీసీ సెల్ కోఆర్డినేటర్ బోను పాపారావు, ఎస్.టి సెల్ కోఆర్డినేటర్ సంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటి ప్రచారం : సంద్యారాణి

సాలూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



టీడీపీ అధినేత చంద్రబాబు నియోజకవర్గం అభ్యర్థిగా పోలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంద్యారాణిని ఖరారు చేయడంతో ఆదివారం ఉదయం శివరాంపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి గుడిలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మొదటి ప్రచారంలో భాగంగా బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మహిళందరూ సంద్యారాణికి ఘన స్వాగతం పలుకుతూ పూలమాలలు వేసి హారతులు పట్టారు. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా తనను ఎమ్మెల్యేగా ప్రజలందరూ దీవించాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ప్రజలకు అందించే సంక్షేమ పథకాలు గురించి వివరించారు. పార్టీ నాయకులు పరమేష్, నిమ్మాది చిట్టి, తవుడు, తవిటినాయుడు, బాస్కర్, సూర్యనారాయణ, రామకృష్ణ, త్రినాధ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పి.వి.జి.రాజు శతజయంతి ఉత్సవాలు

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త




డాక్టర్ పి.వి.జి.రాజు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఎంవిజిఆర్ కళాశాలలో ఎంవిజిఆర్ఎస్ఎస్ఎస్ యూనిట్ పి.వి.జరాజు స్మారక ప్రసంగం నిర్వహించింది. డాక్టర పి.వి.జి.రాజు జీవితం, ఆయన విజన్ గొప్పతనం,, సమాజానికి చేసిన కృషిపై ప్రసంగం చయడాఇకి ప్రొఫెసర్ పి.ఎస్.సీతారామరాజు డైరెక్టర ఎంవిజిఆర్‌ను ఆహ్వానించారు. సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అలక్ నారాయణగజపతి మహరాజా పెద్దకొడుకు పి.వి.జి.రాజు ఎప్పటికిఐనా తన సొంత నినాదం ఎప్పటికీ విదేయతతో ఉండండి, ఒకరి సొంత నినాదం హస్తవిక విదేయతతో స్వాతంత్ర్యం లేదా ఒకరి సొంత మనసాపక్తికి లోంగడం, అంతర్గత స్వరం విజయనగరం ఎస్టేట్ సాంప్రదాయ నినాదంతో ఉండేవారన్నారు. ఎస్టేట్‌ల రద్దు ఆలోచన ఊపందుకోకముందే ఎస్టేట్‌ల హోల్డర్‌లకు ఎలాంటి పరిహారం చెలి ంచకుండానే అన్ని ఎస్టేట్‌లను రద్దు చేయాలని విజ్ఞప్తి చేసిన మొదటి భారతీయ పాలకుడు ఆయనేనని, ఆ సమయానికి అతను తనను తాగు హార్డ్‌కోర్ సోషలిస్టుగా మార్చుకున్నారని ఆయన తెలిపారు. ఈ విషయంలో మొహన్ ఉమార్ మంగళం అతనిని బాగా ప్రభావితం చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి.ఎల్.రాజు, మాన్సాస్ కరస్పాండెంట్ కె.వి.ఎల్.రాజు, వైస్ ప్రినిసపాల్ శేఖర్, డీన్ మోహన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అరుదుగా పొగాకు తయారీ కేంద్రాలు

పాచిపెంట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో పాచిపెంట పొగాకు తయారీ కేంద్రాలో ఒకటైన పాచిపెంట మండలం అయినప్పటికీ ఈ తయారీ కేంద్రాలుగత 15 సంవత్సరంలో ఏ ఏడాది కాయేడాది తగ్గుముఖం పడుతూ ఉందని పలువురు పొగాకు తయారీ కేంద్రం నిర్వాహకులు చెబుతున్నారు. ఈ పొగాకు పంట పార్ట్ మండలంలో అధిక గ్రామాల్లో ప్రతి యేటా ఖరీఫ్ సీజన్లో సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ఈ పొగాకు పంటను రైతులు మెట్ట వ్యవసాయాలుగా బావించి వాణిజ్య పంట అయిన పొగాకు పంటను విస్తీర్ణంగా సాగు చేసేవారు. గత దశాబ్దాలు కాలంగా వాణిజ్య పంటలైన పత్తి మొక్కజొన్న పంటలు రావడంతో ఈ పంటలపై రైతులు మొగ్గుచూపుతూ పొగాఉ పంటను పూర్తిగా విస్మరించారు. గతంలో ప్రతి రైతు పొగాకు పంట వేసి పండుగ మందు ఈ పంట పక్వానికి రావడంతో పొగాకు వ్యాపారస్తులకు అరువుకు అమ్మకాలు చేసేవారు. ఈ మండలంలో అత్యధిక రైతులు పొగాకు పంటపై ఆధారపడుతూ రైతులు జీవనం సాగిస్తుంటారు. నూతన విధానంలో మొక్కజొన్న పంటకు ఇతర దేశాలకు ఎగుమతి కావడం వల్ల ఈ మొక్కజొన్న పంటకు రాను రాను ప్రాధాన్యత పరగడంతో పాచిపెంట మండలంలో ప్రత్తి రైతు ఈ మొక్కజొన్న పంట సాగు చేయడం ప్రారంభించడంతో పూర్తిగా పొగాకు పంటపై విముక్తి చూపించడం వల్ల మండలంలో అక్కడక్కడ ఒకటి రెండు గ్రామాలు తప్ప మరెక్కడ ఈ పొగాఉ పంట సాగు రావడం లేదు. ఈ పంట పక్వానికి వచ్చిన తరువాత పొగాకు పంటను వ్యాపారస్తులు అప్పట్లో కొనుగోలు చేసి పందిర్లు వేసి పచ్చిరొడ్లను పందరిలో ఎండే వరకు వేలాడ తీసి అయ్యుండిన పొగాకు కుప్పల వేసి ఎండకు వానకు తడవకుండా ఈ పొగాకు జాగ్రత్త పరిచేవారు. తదుపరి బాగా పొగాఉ కలర్ మారే వరకు ప్రతి రోజు కుప్పలో నుంచి బయటకి తీసి వేసివారు. ఈ పొగాకు తయారీ కేంద్రం వల్ల ఆయా గ్రామాల్లో ప్రతిరోజు కొంత మంది మహిళలకు పురుషులకు ఉపాధి కలిగి ఉండేది. ఈ పంట పూర్తిగా సాగు చేయడంలో రైతులు ఆసక్తి కనబరచడంతో ఏడాది కా యేడాది పొగాకు వ్యాపారస్తులకు ఈ వ్యాపారానికి స్వస్తి పలికారు. వాస్తవానికి ఈ పాచిపెంట పొగాకు ఉత్తరా ంధ్రల్లో ప్రత్యేకమైన ఒక పేరునన పొగాకుగా బ్రాండ్ ప్రస్తుం ఈ పంట తయారీ కేంద్రం పాచిపెంట ముఖ ద్వారంలో దర్శనమించింది పొగ తాగడానికి అలవాటు పడిన మహిళలు పాచిపెంట పొగాకు కోసం ఉత్తరా ధ్రలో ఎదురు చూస్తుంటారు.

## బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ

మక్కువ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలో పోలిట్‌బ్యూరో సభ్యుడు, సాలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి మక్కులో గొల్లవీధి, రెల్లివీధి, నక్కలవీధి, బీసీ కాలనీ, హరిజనపేట, మెయిన్‌రోడ్‌లలో జరిగే బాబుష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం చేశారు. జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు సాలూరు నియోజకవర్గం అభ్యర్థిగా పోలిట్ బ్యూరో సభ్యుడు గుమ్మడి సంద్యారాణిని ఖరారు చేసిన నేపథ్యంలో మొదటి సారిగా మక్కువ విచ్చేసిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, మహిళలు వచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి బాబుష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం చేసే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో మహిళలందరూ ఎంతో ఆనందంతో పూలమాలలు వేసి హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలను సంద్యారాణి మక్కువలో ఇంటింటి వెళ్ళి కరపత్రాలను ఇచ్చిన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుళ్ల వేణుగోపాలరావు, సీనియర్ నాయకులు మావుడి ప్రసాద్‌నాయుడు, చింతల తవిటినాయుడు, బొంగు వాసుదేవరావు, పట్నాన మల్లేశ్వరరావు, బుడిశెట్టి గౌరీశంకరరావు, గొంగాడ భూషణ్, మింది సింహచలం, పెంట సత్యం, అక్యాన తిరుపతిరావు, గోదావరి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకం మాధవికి శుభాకాంక్షలు తెలిపిన విసినిగిరి

గరివిడి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



చీపురుపల్లి నియోజకవర్గ జనసేన సమన్వయ కర్త విసినిగి శ్రీనివాసరావు నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన అభ్యర్థి లోకం మాధవిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నెల్లిమర్ల జనసేన టిక్కెట్ పొందడం పట్ల ఆయన మాధవిని అభినందించి దుశ్శాలువతో సత్కరించారు. మాధవి రాబోయే ఎన్నికల్లో జయకేతనం ఎగుర వేయాలని ఈ సందర్భంగా శ్రీనివాసరావు కాంక్షించారు. ఆయన వెంట పలువురు జనసేన ప్రతినిధులు ఉన్నారు.

## రాష్ట్ర పునర్నిర్మాణ సభ జయప్రదం చేయండి

గరివిడి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

ఈ నెల 26న అనంతపురంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే రాష్ట్ర పునర్నిర్మాణ సభ జయప్రదం చేయాలని చీపురుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి పిసిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి జమ్ము ఆదినారాయణ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు జమ్ము రాజేశ్వరి కోరారు. అనంతరం క్లాక్ సెంటర్‌లో జరిగే రాష్ట్ర పునర్నిర్మాణ పోరాట సభ విజయవతం చేయడం సభలో జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పిసిసి అధ్యక్షురాలు వైస్‌షర్మిల తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## రక్తదాన శిబిరం విజయవంతం

గజపతినగరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



సహాయ స్ఫూర్తి ఫౌండేషన్ సాధన యువజన సంఘం, అమ్మసేవ ఫౌండేషన్ సంయుక్తంగా ఆదివారం స్థానిక హర్షవర్షన హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ రక్తదాన శిబిరంలో 28 మంది నుంచి రక్తపూతలను సేకరించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ రక్తదాతల నుంచి రక్తం సేకరించారు. ఈ సందర్భంగా అద్యక్ష, కార్యదర్శులు సాయికుమార్,సాయి రేవంత్ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల రక్తదాత నుంచి ఆరోగ్యంతో ఉంటారని తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ఒక మనిషి ప్రాణాలు కాపాడిన వాళ్లమవుతామన్నారు. అదేవిధంగా అవసరమైన సందర్భాలలో తమ ఫౌండేషన్ సభ్యుడు స్పందించి వెంటనే రక్తదానం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ప్రమీల రాణి 15వ సారి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సాదన యువజన సంఘం అద్యక్ష, కార్యదర్శులు పి.దుర్గాప్రసాద్, పి.వెంకటరమణ, అమ్మసేవ ఫౌండేషన్ అధ్యక్షుడు డి.సురేస్, అబ్దుల్ కలాం సేవ సంఘం అద్యక్షుడు పైడపునాయుడు, సమాజ సేవకులు విశ్వనాథశాస్త్రి, పాల్గొన్నారు.

## బీసీలకు ఎక్కడ చంద్రబాబు న్యాయం చేసారు

బొబ్బిలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



జయహో బీసీ అన్న చంద్రబాబు సీట్ల పంపిణీలో ఎక్కడన్యాయం చేశారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. ఆదివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ టీడీపీ,జనసేన కూటమి మొదటి జాబితా హడావుడిగా ప్రకటించారే గాని సరైన అజెండా లేదన్నారు. టీడీపీ,జనసేన పార్టీల అభ్యర్దులను ప్రకటించగానే రాష్ట్ర రాజకీయాల్లో వాతావరణ వేడెక్కిందన్నారు.జనసేన పార్టీ నాయకులలో నిరసన సెగ మొదలయ్యాయన్నారు. గజపతినగరం నియోజకవర్గం నుంచి ఇరు పార్టీనాయకులలో నిరసనలు వెల్లివెత్తాయన్నారు. సీనియర్లను పక్కన పెట్టడం చంద్రబాబుకు ఆలవాటేనన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ప్రజలు పరిశీలిస్తున్నారన్నారు. ఎంపిటిసి సబ్బాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు నూతన రైల్వేష్టేషన్‌కు ప్రధాని భూమిపూజ

బొబ్బిలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



నేడు భారత దేశ ప్రధానిమంత్రి నరేంద్రమోడీ చేతులు మీదుగా కొత్త రైల్వేష్టేషన్‌కు భూమిపూజ జరుగునుంది. దేశంలో అమృత్ భారత్ స్కీమ్‌ద్వారా దేశంలో రైల్వేష్టేన్లు ఆధునీకరణ లోభాగంగా 554రైల్వేష్టేషన్లు, 1500వంద రైల్వే అండర్ బ్రిడ్జీలు, ఫైవంతెనలను ప్రారంభిస్తారు. ఈవిషయం డిఆర్‌ఎం ఆర్‌ఎస్‌వి తెలియ జేసారు.

## ఘనంగా ముగిసిన శ్రీ విజయ దుర్గాంబిక ప్రతిష్ట మహోత్సవాలు

మెరకముడిదాం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండలంలోని భైరిపురం కొత్తవీధిలో శ్రీ విజయ గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సహిత శ్రీ విజయ దుర్గాంబికా దేవాలయ ప్రతిష్ట మహోత్స వాలు ఘనంగా ముగిశాయి. రేగిడి మండలం ఖండ్యాం గ్రామానికి చెందిన శారదా పీఠం వ్యవస్థాపకులు, సహస్ర చండీ మహాయజ్ఞ బిరుదాంకితులు అంపోలు రుద్ర కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అరవెల్లి శ్రీరామ మూర్తి శర్మ, మురారి శర్మల బ్రహ్మత్వంలో ఆలయ ధర్మకర్త వెంకటరమణ, మంగ దంపతుల పర్యవేక్షణలో ప్రారంభమైన ప్రతిష్ట మహోత్సవాలు మహా పూర్ణాహుతి కార్యక్రమంతో ఘనంగా ముగిశాయి. ఈ ప్రతిష్ట కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యమ్రంలో పాల్గొన్నారు. భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మకర కుండల బిరుదాంకితులు అంపోలు రామ ప్రసాద్‌శర్మ, శ్రీ విద్య ఉపాసకులు గౌరీ ప్రశాంత్‌శర్మ,రుత్విక్‌లు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గోల్డ్‌స్టార్ శ్రీషిరిడీ సాయిఆలయ వార్షికోత్సవం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండలంలోని జమ్మాదేవిపేట పంచాయతీ గోల్డ్‌స్టార్ జంక్షన్‌లో గల శ్రీ షిరిడీ సాయి ఆలయ 20వ వార్షికోత్సవం ఆదివారం ఆలయ దర్మకర్తలు బెహరా కిరణ్, బెహరా వరహాల బాబు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గేదెల శ్రీనివాసరావు పాల్గొని సాయినా దునికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పాల్గొని ప్రసాదాన్ని భక్తులకు వడ్డించారు. అనంతరం సాయంత్రం జరిగిన తీర్థంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బోజంకి ఎర్రినాయుడు, పెదిరెడ్ల వెంకటేష్, మొయ్యి దేముడు, తామరాపల్లి చెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పది లక్షల నగదు, పది తులాల బంగారం చోరీ

గజపతినగరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల పురిటిపంట మండల వారీ కాలనీలో శనివారం రాత్రి భారీ దొంగతనం జరిగింది. ఈ చోరీలో పది లక్షలు నగదు, పది తులాల బంగారం దొంగలు దోచుకుపోయారు. ఇంటి యజమాని అప్పలనాయుడు అందించిన వివరాలు ప్రకారం ఇంటికి తాళాలు వేసి అప్పలనాయుడు తన భార్య అనురాధ కలిసి శనివారం సాయంత్రం ఓ వివాహ కార్యక్రమానికి వెళ్ళారు. ఆదివారం ఉదయం ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపులు తెరచి ఉండటంతో ఆందోళన గురయ్యారు. ఇంటిలోపలకి వెళ్ళి గదులన్నీ చూసేసరికి బీరువా తలుపులు తెరచి ఉన్నాయి. అందులో తాము దాచుకున్నా పది లక్షలు నగదు, పది తులాల బంగారం కనిపించకపోవడంతో లబోదిబోమంటూ సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు. దీంతో ఎస్.ఐ యు మహేష్, సిఐ ప్రభాకరరావు సంఘటన స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విజయనగరం నుంచి క్లూస్ టీమం రప్పించి దొంగతనం జరిగిన తీరును అద్యయనం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా సదానందీశ్వర విజయకేశవ స్వామి తీర్థం

లక్కవరపుకోట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మండలంలోని కళ్లేపల్లి గ్రామంలో వెలసిన సదానందీశ్వర విజయకేశవ అభయాంజనేయుల తీర్థాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎడ్ల పందాలను చూసేందుకు ప్రజల తరలి వచ్చారు. ఈ పందాలలో మొదటి బహుమతి బంగారమ్మ తల్లి ఎద్దులు బండి, తుమ్మికాపల్లి రెండ బహుమతి, ముమ్మన శివతేజ నర్సయ్య పేటలు గెలుచుకోగా మిగిలిన బండ్లు మూడు నాలుగైదు బహుమతులు గెలుచుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## టీడీపీ నేతల రహస్య సమావేశం

మక్కువ, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



మక్కువ టీడీపీ మాజీ అధ్యక్షుడు పెంట తిరుపతిరావు ఆధ్వర్యంలో 21 పంచాయతీలకు చెందిన ముఖ్య నాయకులతో రహస్య సమావేశం నిర్వహించారు. పోలిట్‌బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంద్యారాణికి దూరంగా ంటూనే పార్టీ కార్యకలాపాలు వేరుగా నిర్వహిస్తున్నారు. టీడీపీ అభ్యర్థిగా సంద్యారాణి పేరు ప్రకటించడంతో ఈ రహస్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. త్వరలో భారీగా బహిరంగ సభ నిర్వహించి భవిష్యత్ కార్యచరణపై ప్రకటన చేయనున్నట్లు తెలుస్తుంది. కార్యక్రమంలో శంబర ఎంపిటిసి తీళ్ల పోలినాయుడు, సర్పంచ్ ప్రతినిధులు, ఎంపిటిసి ప్రతినిధులు, మాజీ సర్పంచ్, ఎంపిటిసి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అథితిగజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేత రవిశేఖర్

నెల్లిమర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



విజయనగరం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఎంపికయిన టిడిపి మహిళా నేత, కేంద్ర మాజీమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు కుమార్తె అధితి గజపతిరాజును విజయనగరంలోని ఆమె బంగ్లాలో టిడిపి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పలువురు నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవిశేఖర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అధితి గజపతిరాజు అత్యధిక మెజార్టీతో ఎంఎల్ఎ గా విజయం సాధిస్తారని జోస్యం చెప్పారు. ఇందుకు పార్టీ శ్రేణులు కష్టించి పనిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సువ్వాడ రవిశేఖర్‌తో పాటు పార్టీ నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్,జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, ఎస్ సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న,పార్టీ నెల్లిమర్ల నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి), నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ,పార్టీ నాయకులు దన్నాన రామ్మూర్తి, గురాన రామారావు తదితరులు పాల్గొన్నారు

## నెల్లిమర్ల అభ్యర్థి ఎంపికపై పునరాలోచన చేయాలి

### టిడిపి నాయకుల డిమాండ్

నెల్లిమర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



నెల్లిమర్ల అసెంబ్లీ నియోజక వర్గం టిడిపి అభ్యర్థి ఎంపిక విషయంలో పార్టీ అధిష్టానం పునరాలోచన చేయాలని ఆ పార్టీ నెల్లిమర్ల మండల నాయకులు సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్‌తో పాటు మండల కమిటి అధ్య క్షుడు కడగల ఆనంద్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు తదితరులు మాట్లాడారు. నియోజక వర్గంలో టిడిపి కి తిరుగులేని బలం ఉందని, రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా కర్రోతు బంగార్రాజు రంగంలోనికి దిగితే విజయం ఖాయమని అన్నారు. ఈ పరిస్థితుల్లో కనీసం 5 శాతం కూడా ఓటర్లు లేని జనసేన కు టిక్కెట్ కేటాయించడం పై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నెల్లిమర్ల నియోజక వర్గంలో టిడిపి అభ్యర్థి విషయంలో అధిష్టానం పునరాలోచన చేయకపోతే తామంతా పార్టీ పదవులకు రాజీనామా చేసి పార్టీలో సాధారణ కార్యకర్తల్లా కొనసాగుతామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి, ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్(బుజ్జి), ఎస్ సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, పార్టీ నాయకులు దన్నాన రామ్మూర్తి,గురాన రామారావు,చందక శంకరరావు,రెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా శ్రీరామ పట్టాభిషేకం

నెల్లిమర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో శ్రీరామ చంద్రస్వామి వారి పట్టాభిషేక మహోత్సవాన్ని అర్చకులు ఆదివారం ఘనంగా జరిపించారు. దేవస్థానంలో ఈ నెల 20వ తేదీన సీతారాముల తిరుక్కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత నాలుగో రోజున నూతన వధూవరులను రథంపై ఊరేగింపు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవంలో భాగంగా చివరి ప్రక్రియ అయిన పట్టాభిషేక మహోత్సవాన్ని ఆదివారం నిర వ్వహించారు. ఆదివారం ఉదయం బాలభోగం యాగశాలలో సుందరకాండ హవనం నిర్వహించారు. సాయంత్రం ఆరు గంటలకు వివిధ పుష్పాలతో పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామచంద్రస్వామి వారికి ద్వాదశ ఆరాధన సప్తా ఆవరణ సేవ, పవళింపు సేవ నిర్వహించారు. దేవస్థానం ఇఓ వై.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమాలను అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, ఖండవిల్లి కిరణ్‌కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పాణంగిపల్లి ప్రసాద్, సుదర్శనం పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## పార్టీ కోసం ఆస్థులు అమ్ముకున్నా !

గజపతినగరం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



గజపతినగరంలో టిడిపి పటిష్టం కోసం, కార్యక్రమాల నిర్వహణ కోసం తన ఆస్థులను సైతం అమ్ముకున్నానని పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆవేదన చెందారు. టిడిపి టిక్కెట్ కోసం చివరి వరకు ప్రయతి ్నంచి టికె ్కట ్ రాకపోవడంతో తీవ్ర నిరాశ, నిర్వేదంలో ఉన్న శివరామకృష్ణకు మద్దతుగా ఆదివారం ఆయన అనుచరులు పెద్ద ఎత్తున గజపతినగరంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పార్టీ పదవులకుతనతో పాటు నాయకులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఇన్నేళ్ల సేవలకు అధిష్టానం మంచి బహుమతి ఇచ్చిందని, భవిష్యత్తు కార్యాచరణను త్వరలో ప్రకటించనున న్నట్లు ఆయన వివరించారు. ప్రజా సేవకే నిరంతరం శ్రమిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశిష్ వివాహ వేడుకలో విజయ్ దేవరకొండ సందడి

స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు సోదరుని కుమారుడు ఆశిష్‌రెడ్డి,అద్వితరెడ్డి వివాహ రిసెప్షన్‌లో టాప్ టాలీవుడ్ సెలబ్రిటీలు సందడి చేశారు.. దీనికి సంబంధించినఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ వేడుకలో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ప్రత్యేక అతిథిగా పాల్గొనగా,



విజయ్, రష్మిత తదితరులు స్పెషల్ అప్పియరెన్స్‌లు వెబ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి.. కాగా అగ్రహీరోలు నాగార్జున అక్కినేని, నాగచైతన్య, రామ్ పోతినేని సహా చాలా పాల్గొన్నారు. అయితే 'గీతగోవిందం' పెయిర్ విజయ్ దేవరకొండ, రష్మికలు పెద్ద సందడే చేశారు.

# రోజురోజుకీ పెరుగుతున్న 'కన్నప్ప' క్రేజ్

మంచు విష్ణు టైటిల్ రోల్‌లో భారీ బడ్జెట్‌తో పాన్‌ఇండియస్థాయిలో రూపుదిద్దు కుంటున్న చిత్రం 'కన్నప్ప'.. మంచు మోహన్‌బాబు సమర్పణలో మంచు విష్ణు స్వయంగా నిర్మిస్తున్నారు. ఇది తన డ్రీం ప్రాజెక్టు అని ఆయన పలు సందర్భాల్లో ప్రస్తావించారు కూడా.



ఈసినిమా ముఖేష్ కుమార్‌సింగ్ దర్శక త్వంలో ఈ మూవీ సిద్ధమవుతోంది.. ఇప్పటికే అధిగ భాగం షూటింగ్ జరుపుకుంది.. కాగా, కన్నప్ప క్యారెక్టర్‌కు సంబంధించి పోస్టర్‌ను రిలీజ్ చేసి సినిమాపై హైప్‌క్రియేట్ చేశారు.. ఈమూవీలో మహాశివుడిగా డార్లింగ్ ప్రభాస్ కన్పించబోతునానరు. ఆయన పక్కన పార్వతిగా కంగనా రనౌత్ ఉంటుందనే టాక్ విన్పిస్తోంది. అంతేకాదు మలయాళీస్టార్ మోహన్‌లాల్ కీలకపాత్రలో నటిస్తు న్నారు. ఇలా పెద్ద స్టార్స్ అందరూ ఈచిత్రం కోసం పనిచేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఈచిత్రంలో శివుడి పాత్రకు సంబంధించి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రెడీ చేశారని తెలిసింది.. .మహాశివ రాత్రి కానుకగా ప్రేక్షకులకు ఈ పోస్టర్‌ను అందంచనున్నట్లు తెలుస్తోంది. పాన్‌ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ప్రాజెక్టు కావటంతో ప్రతి అప్‌డేట్ ఆసక్తికరంగా మారింది.. ఈ ఏడాదిలోనే ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# 'క్వీన్' సీక్వెల్ గ్యారెంటీ..!

బాలీవుడ్ స్టార్ నటి కంగనా రనౌత్ లీడ్‌రోల్‌లో నటించిన చిత్రం 'క్వీన్'.ఈచిత్రానికి వికాస్ బహ్లా దర్శకత్వం వహించారు.. ఈ చిత్రం ఎలాంటి సంచలనాలు సృష్టి చిందో తెలిసిందే. పదేళ్ల క్రితం రూ.23 కోట్ల బడ్జెట్‌తో దీన్ని నిర్మించారు.. అంతేకాదు ఈచిత్రం బాక్సాఫీసు వద్ద రూ. 100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టుకుంది.. కంగన కెరీర్‌లోనే ఒక గొప్ప చిత్రంగా రికార్డుల కెక్కింది. ఈవిజయంతో కంగన పేరు 'క్వీన్' కంగనా..గామారిందనే సంగతి విదితమే.. అంతేకాదు ఆమె మార్కెట్‌ను భారీగా రెట్టింపు చేసిందీ చిత్రం..ఈ సినిమాకు సీక్వెల్‌గా క్వీన్2 కూడ ఉంటుం దనే ప్రచారం ఇపుడు మొద లైంది.. అయితే ఈ విషయాన్ని కంగన కొట్టిపారయేకుండా అంతే బజ్ క్రియేట్ చేసింది.. అయితే ఇప్పటిదాకా ఈ సీక్వెల్ ప్రాజెక్టు గురించి అధికారిక ప్రకటన రాలేదు.. అయితే ఓ ఇంటర్వ్యూలో 'క్వీన్'కు సీక్వెల్ ఉంటుందని దర్శకుడు వికాస్ రివీల్ చేశారు.. దీనిపై అభిమానులు స్పందిస్తూ ఈ ప్రాజెక్టు వీలైనంత త్వరగా ప్రారంభంకావాలని కోరుకుంటున్నారు.



## బాలీవుడ్ భామలకు ఏమాత్రం తీసిపోని ...

# 'ఆంధ్రాప్యారిస్' తెనాలి అందం!

తెలుగందం శోభితా ధూళిపాళ్ల .. .పుట్టింది, పెరిగింది ఆంధ్రా ప్యారిస్ తెనాలిలో .. ఎంత మంది తెలుగు హీరోయిన్లు ఉన్నా, శోభిత మాత్రం టాలీవుడ్ నుంచి బాలీవుడ్‌కు దూసు కెళ్లింది.. ఎప్పటికపుడు ట్రెండ్‌కు తగ్గట్టుగా తనను తాను మలచుకుంటూ నార్త్ బ్యూటీలకు ఏమాత్రం తీసిపోని విధంగా తన కెరీర్‌ను కొనసాగిస్తోంది. ఆమె రేంజ్‌కు తగ్గట్టుగానే మంచి ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది.. మోడ్రన్ కల్చర్‌తో నిరంతరం హైలెట్ అవుతూనే ఉంది.. ఆమె ఫ్యాషన్, పాత్రల ఎంపికలు ఆమె మరింత ఇంకాస్త ముందుకు తీసుకెళ్తున్నాయని అంటున్నారు. తాజాగా ఈ భామ కొత్త డిజైన్‌లో ఇన్‌స్టాలోకి వచ్చేసింది. షోల్డర్‌లెస్ డిజైనర్‌లో మెరిసి పోయింది. కుర్చీలో కూర్చొని ఫొటోలకు ఫోజు లిచ్చింది.. అంతే కాదు టాప్ బ్లాక్ పీస్ ధరించి కుర్రాలను మైకంలో పడేసిందనే కామెంట్లు విన్పిస్తున్నాయి..



# 'గీతాంజలి మళ్లీ వచ్చింది' పెద్ద హిట్ అవ్వాలి..



అందాల నటి అంజలి టైటిల్ పాత్రలోనటిస్తున్న హారర్ ఎంటర్‌టైనర్ గీతాంజలి మళ్లీ వచ్చింది.. 2014లో తక్కువ బడ్జెట్‌తో రూపొంది బ్లాక్ బస్టర్ విజయం అందుకున్న 'గీతాంజలి' చిత్రానికి ఇది సీక్వెల్‌గా రాబోతోంది.. కోన ఫిల్మ్ కార్పొరేషన్,ఎంవివి సినిమాస్ బ్యానర్లపై కోన వెంకట్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. శివ తుర్లపాటి ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం మార్చి 22న విడుదల కానుంది.. ఈనేపథ్యంలో టీజర్‌ను విడుదల చేశారు. వేడుకలో దర్శకుడు బుచ్చిబాబు, బాబీ, గోపీచంద్‌మలినేని, హీరో శ్రీ విష్ణు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ, కోన వెంకట్‌గారితో గత ఏడాది నుంచి పనిచేస్తున్నానని అన్నారు. త్వరలో ఆయనతో ఓ చిత్రాన్ని చేస్తున్నట్టు తెలిపారు.. కాగా గీతాంజలి మళ్లీ వచ్చింది.. చిత్రం పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంజలిగారు యాభై సినిమాలు చేయటం అంటే మామూలు విషయం కాదన్నారు. ఓ తెలుగు గమ్మాయి ఇన్ని సినిమాలు చేస్తూ సక్సెస్ సాధించటం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ అంజలి మాట్లాడుతూ, ఈచిత్రం తనకు చాలా ప్రత్యేకమన్నారు. ఇది నాకు 50వ సినిమా అని తెలిపారు. నా కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుంది అని అన్నారు. ఈచిత్రం మరింత ఎక్కువగా నవ్విస్తుందని, భయపెడుతుందన్నారు.. ప్రేక్షకులు థియేటర్లలో మంచి అనుభూతి పొందుతారని తెలిపారు. దర్శకుడు శివకు మంచి భవిష్యత్ ఉందన్నారు.. కార్యక్రమంలో కోన వెంకట్, దర్శకుడు శివ తుర్లపాటి, బుచ్చిబాబు, దర్శకుడు బాబీ, గోపీచంద్ మలినేని, సత్యం రాజేష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు మాట్లాడారు.





# నిర్మాతగా సక్సెస్ ఆనందంలో బాలీవుడ్ బ్యూటీ

బాలీవుడ్ బ్యూటీ ఆలియాభట్ నిర్మాతగా రాణిస్తున్న సంగతి విదితమే.. గత ఏడాది డార్లింగ్స్‌తో నిర్మాతగా పరిచయమైంది.. ఆలియా తొలి ప్రయత్నంతోనే సక్సెస్ అందుకుంది.. నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ అయిన చిత్రానికి మంచి స్పందన వచ్చింది.. తాజాగా వెబ్‌సిరీస్ నిర్మాణంలో ఆలియా సక్సెస్‌ను సొంతం చేసుకుంది.. అమెజాన్‌తో కలిసి అమ్మడు పోచర్ అనే వెబ్‌సిరీస్ నిర్మించింది.. గత ఫిబ్రవరి 23న ఈసిరీస్ అన్నిభాషల్లోనూ అమెజాన్‌లో అందు బాటులోకి వచ్చింది.. మంచి ఆదరణ పొందింది.. అంతేకాదు రిలీజ్ రోజునే ఇండియాలోనే అత్యధికంగా వీక్షించిన సిరీస్‌గా రికార్డు క్రియేట్ చేసింది.. ఈసందర్భంగా ఆలియాభట్ సోషల్ మీడియా వేదికగా సంతోషం వ్యక్తం చేసింది.. మంచి స్పందన ఎంతో ఆనందాన్నిస్తోందని చెప్పింది.. ఇది చూడరు వారు తప్పకుండా చూడాలని కోరింది.. మంచి కంటెంట్‌ను ఎపుడూ ప్రేక్షకులు ఆదరిస్తారు అనే విషయం మరోసారి నా విషయంలోనూ రుజువైందని తెలిపింది.. 2015 బ్యాక్‌డ్రాప్‌లో సాగే వెబ్‌సిరీస్ అని,,తండ్రి చేసినపాపాలకు పరిహారంగా అడవిలోని వన్యమృగాల్ని రక్షించాలనుకునే పాత్ర ఆకట్టుకుందని తెలిపింది. ఏనుగు దంతాల కోసం 18 ఏనుగుల్ని చంపేశారు..అన్న వార్త బయటకు రావటంతో మాల షాక్ అవుతుందని, ఇది మూల కథ అని, అక్కడ నుంచి కథ ఎలా సాగింది అన్నది ఆసక్తికరంగా ఉంటుందని చెప్పింది..



# కవర్‌పేజీ కెక్కిన 'ఆపరేషన్ వాలెంటైన్' జోడీ

మెగాప్రిన్స్ వరుణ్‌తేజ్.,. తాజా పాన్ ఇండియా మూవీ 'ఆపరేషన్ వాలెంటైన్' త్వరలో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో తెరకెక్కిన ఈచిత్రం మార్చి1న ప్రేక్షకులను అలరించనుందని మేకర్స్ తెలిపారు.. ఈచిత్రంలో బాలీవుడ్ బ్యూటీ మానుషీ చిల్లర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇదిలా ఉండగా, ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్ లో వరుణ్‌తేజ్ బిజీగా ఉన్నారు.








ఎన్నడూలేని విధంగా ఈసినిమాను ఆయన ప్రమోట్ చేస్తున్నారు. ఇటీవల ముంబయిలో పలు ఇంటర్వ్యూలు కూడ ఇచ్చారాయన.. అంతేకాదు పుల్వామా ప్రాంతానికి వెళ్లి అమరులైన సిఆర్పీఎఫ్ జవాన్లకు వరుణ్ నివాళులర్పించారు.. ఇక ఇపుడు తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా, తాజాగా వరుణ్‌తేజ్, మానుషిలు జోడీగా ప్రముఖ మ్యాగజైన్ కవర్‌పేజీపై దర్శనమివ్వటం అభిమానుల్లో ఎంతో ఉత్సాహం నింపింది.. . ఆయా కవర్‌పేజీల ఫొటోలను మేకర్స్ సోషల్ మీడియాలో పోస్ట్‌చేశారు. కవర్‌పేజీపై 'ఆపరేషన్ వాలెంటైన్' జోడీ మంత్రముగ్ధులను చేస్తోందంటూ ఫ్యాన్స్ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఈమూవీతో మానుషీ చిల్లర్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతుండగా, వరుణ్‌తేజ్ బాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నారు. పవర్ ఫుల్ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారి రుద్ర పాత్రలో వరుణ్ నటిస్తుండా, రాడార్ ఆఫీసర్ పాత్రలో మానుషి కనువిందు చేయనుంది. దర్శకుడు శక్తిప్రతాప్ సింగ్ హుడా తెరకెక్కించారు.. తెలుగుతోపాటు హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో రిలీజ్ కానుంది..

# 'క్రూ' టీజర్ రిలీజ్

విమానం హైజాగ్ కథతో ఎన్నో సినిమాలు వచ్చాయనే సంగతి తెలిసిందే.. వైమానిక సిబ్బంది ఇక్కట్లు, అల్లరి నేపథ్యంలో పూర్తిగా భిన్నంగా ఉండే సినిమా ఒకటి రాబోతోంది.. విమానంలో ప్రయాణికులతో కమ్యూనికేట్ చేస్తూ కీలకపాత్ర పోషించే ఓ అందగత్తె అయిన ఎయిర్‌హోస్టెస్‌ల కథ ఇది.. 'ది క్రూ' అనే టైటిల్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది.. టబు, కరీనాకపూర్ ఖాన్, కృతిసనన్ ఇందులో ఎయిర్ హోస్టెస్‌లుగా కన్పించనున్నారు. కథలోకి వెళితే ముంబయికి చెందిన ముగ్గురు సాధారణ ఎయిర్‌హోస్టెస్‌లు తమ కలలను నిజం చేసుకోవటానికి ప్రయాణం మొదలెట్టాక ఏం జరిగింది? అనేది సినిమా.. ఊహించని దురదృష్టం వారిని వెంటాడినతర్వాత ఎలాంటి మలుపులు తిరిగిందో అనే విషయం ఈచిత్రం తెలియజేస్తుంది.. రాజేష్ కృష్ణన్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం మార్చి 29న విడుదల కాబోతోంది.. మేకర్స్ తాజాగా టీజర్‌ను విడుదల చేశారు.. ఇది ఎంతో ఆకట్టుకుంటోంది. క్రూ చిత్రం పూర్తి వినోదాత్మకంగా ఉంటుందని తెలిపారు..



ఎయిర్ హోస్టెస్‌లుగా ఉన్న ముగ్గురు అందగత్తెలు ఎలాంటి అల్లరి చేశారని తెరపై అందంగా కన్పిస్తుందన్నారు. కేవలం టైటిల్‌తోనే ఈచిత్రంపై అంచనాలు పెంచేశారు.. టీజర్ మొత్తం నాన్ స్టాప్ కామెడీ అందిస్తోందని అన్నారు.అసంతృప్తిగా ఉన్న ముగ్గురు ఎయిర్ హోస్టెస్‌లుతమ జీవితాల్లో కొత్త ఎత్తులకు ఎదగాలను కుంటారు.. ఈ ముగ్గురులో యుక్తవయస్కురాలి పాత్రలో కృతి ఆడంబరాలకు వెళ్తుంది.. టబు ముగ్గురిలో పెద్ద అమ్మాయి.. చాలా తెలివైనది... పైగా ప్రశాంతంగా ఉంటుంది... కాగా కరీనా డ్రమిటిక్ గాళ్‌గా కన్పింస్తుంది. ఈ ముగ్గురూ విమాన సంస్థల నుంచి వస్తువులు దొంగిలిస్తుంటారు. ఈ చోరీలు బోలెడంత హాస్యాన్ని క్రియేట్ చేయనున్నాయి.. వీరి సరదా, గందరగోళం నుంచి హాస్యం పుట్టిస్తుంది.. అయితే అందంలో మాత్రం ఒకరికిఒకరు పోటీ పడుతుంటారు.. వీరి నటన గురించి చెప్పాలంటే ఏముంటుంది. ఈ ముగ్గురూ జాతీయ అవార్డులు పొందినవారే.. ప్రముఖ హాస్యనటుడు కపిల్‌శర్మ ప్రత్యేక పాత్రలో కనువిందు చేయనున్నారు. బాలాజీ మోషన్ పిక్చర్స్, టిప్స్ అఫీషియల్, ఎఫ్‌కెసిఎన్ బ్యానర్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఇది పూర్తి వినోదాత్మకంగా ఉంటుందని థియేటర్లలో ప్రేక్షకులు హాయిగా నవ్వుకునేలా ఉంటుందని మేకర్స్ తెలిపారు.

# ఎస్‌ఎస్‌ఎంబీ 29...ప్రత్యేకాలు!

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తొలిపాన్ ఇండియా మూవీ కోసం కొన్ని నెలలుగా సన్నద్ధం అవుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల జర్మనీలో ఇందుకు అవసరమైన ట్రైనింగ్‌ను కూడ పూర్తిచే శారట... త్వరలో సినిమాకు సంబంధించిన వర్క్ షాప్స్ కూడ స్టార్ట్ కానున్నాయని సమాచారం. ఈమేరకు ప్రముఖ దర్శ కుడు ఎస్ఎస్ రాజమౌళి సిద్ధం అవుతున్నారని తెలిసింది. నాలుగైదు నెలలుపాటు సాగే ఈ వర్క్‌షాప్‌లో మహేష్‌తో పాటు ఆయన కూతురు సితార కూడ పాల్గొనుందని విశ్వసనీయ సమాచారం.. దీంతో సినిమాలో సితార కూడ నటిస్తుందా? అన్న హింట్ లీకైందని తెలుస్తోంది.. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగేలా రాజమౌళి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దబోతున్నారని టాక్ ఉంది.. అడ్వంచర్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ఉంటుందని అంటున్నారు. గ్లోబ్ ట్రాటింగ్ జానర్‌లో, పాన్ ఇండియాను దాటి పాన్ వరల్డ్‌నే షేక్ చేసేలా బిహైండ్ ఐడియాతో రంగంలోకి యూనిట్ దిగబోతోందని సమాచారం.. ఇదిలా ఉంటే సితార లాంచింగ్‌కు ఇదే మంచి సమయమని అభిమానులు ఒకింత భావిస్తున్నారు. సితార ఎంటీ విషయంపై పూర్తి క్లారిటీ కోసం వీరంతా వెయిట్ చేస్తున్నారు.



# నాని, సుజీత్ మూవీ అనౌన్స్‌మెంట్

వరుస హిట్స్‌తో దూసుకెళ్తున్న నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం డివివి ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న 'సరిపో దా శనివారం' చిత్రంలో నటిస్తున్నారు. నాని బర్త్‌డే స్పెషల్‌గా టీజర్‌ను విడుదలచేసిన ప్రొడక్షన్ హౌస్ మరో సర్‌ప్రైజ్ అందించింది.. నానిపుట్టినరోజున డబుల్ ట్రీట్‌ను అందిస్తూ బ్యానర్‌లో నాని 32ని ప్రకటించారు.. డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మించనున్న కొత్త చిత్రానికి దర్శకుడు సుజీత్ దర్శకత్వం వహించ నున్నారు.. సరిపోదా శనివారం షూటింగ్ పూర్తయిన తర్వాత ఇది ఫ్లోర్స్‌పైకి వెళ్లనుంది... ఇది సుజీత్ సినిమా. పవర్ తర్వాత లవర్ వస్తాడు.. నాని32అని నాని ట్వీట్ చేశారు.. అద్భుతమైన యాక్షన్ రైడ్‌గా రూపొందించబడిన ఈ చిత్రం కాన్సెప్ట్ వీడియో ద్వారా అనౌన్స్‌చేశారు. ఒక హింసాత్మక వ్యక్తి అహింసాత్మకంగా మారినపుడు అతని ప్రపంచం తలక్రిందులుగా మారుతుంది.. ఇది సినిమా బేసిక్ లైన్ స్టోరీ, ఇది యూనిక్ , ఇంట్రెస్టింగా ఉంటుందని తెలిపారు. ఈచిత్రం 2025లో విడుదల కానుంది. మరిన్ని వివరాలను త్వరలో మేకర్స్ తెలియజేయనున్నారు.



## మూడోసారి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలవాలి

కంచిలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల ఎంపికలో భాగంగా ఇచ్ఛాపురం అసెంబ్లీ అభ్యర్థిగా డాక్టర్ బెందాళం అశోక్‌ను ఎన్నుకోవడం జరిగిన సందర్భంగా ఆదివారం కంచిలి మండలం కొల్లూరు పంచాయతీ నుంచి తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిచి మంత్రిగా రావాలని ఆ భగవంతుడిని కోరుతున్నట్లు మండల ఐటీడీపీ అధ్యక్షులు వాసాల రమేష్ తెలిపారు.

## 500 కుటుంబాలు టీడీపీలో చేరిక



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త

స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో ఆదివారం టెక్కలి శాసనస భ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో మేజర్‌పంచాయతీ టెక్కలిలోని 12 వీధుల నుంచి సుమారు 500 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. టెక్కలి అభివృద్ధి అచ్చెన్నాయుడు హయాంలోనే జరిగిందని వైసీపీలో అభివృద్ధి శూన్యమని టీడీపీలో చేరిన వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యువనాయకులు, ఐటీడీపీ తెలుగు మహిళ కార్యకర్తలు ఉన్నారు. అలాగే సంతబొమ్మాళి మండలం మూలపేట పంచాయతీ సంధిపేట గ్రామం నుంచి వైసీపీ నుంచి టీడీపీలో పలువురు చేరారు. వీరిలో బి.సంతోష్, జీరు శ్రీను, బి.లక్ష్మణ్, బొంగు జీవన్, బి.రాము, రోహిత్, శివాకర్, బొంగు శంకర్, త్రినాథ్, చంద్రశేఖర్ (నాయుడు) బొంగు నవీన్, లక్ష్మణరావు, చంద్ర, బొంగు జోగారావుతోపాటు సుమారు 20 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. అదే మండలం ఉమిలాడ పంచాయతీ కారిపేట గ్రామం నుంచి డి.దుర్గారావు, డి.చిన్నారావు, కె.జంగమయ్య, ఎల్.నూకరాజు, ఎ.లక్ష్మణరావు, తదితరులు చేరారు. వీరందరినీ అచ్చెన్నాయుడు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడులు పార్టీ కండువాలు వేసి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీరు భీమారావు, ముఖ్య నాయకులు ఉన్నారు.

## అత్యధిక మెజార్టీతో గెలుపొందాలి

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



టెక్కలి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా కింజరాపు అచ్చెన్నాయుడును అధిష్ఠానం ప్రకటించడం పట్ల పలువురు టీడీపీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. 6వ సారి శాసనసభ్యునిగా పోటీ చేస్తున్న నేపథ్యంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని వారంతా ఆకాంక్షించారు. పూల దండలతో ముంచెత్తారు. కేకును కోసి అందరికీ పంచిపెట్టారు. దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, తర్ర రామకృష్ణ, టెక్కలి నియోజకవర్గం తెలుగుమహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మండలపార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, వేదాది సింహాద్రి, బాబాన రమణమ్మ, టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, నాళ్ల ఆదినారాయణ (చిన్ని), పాగోటి ముత్యాలు, తదితరులు ఉన్నారు.

## కొత్తమ్మతల్లిని దర్శించుకున్న సహాయ కమిషనర్

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



కోటబొమ్మాళిలో వేంచేసియున్న కొత్తమ్మ తల్లిని దేవాదాయ, ధర్మాదాయ శాఖ శ్రీకాకుళం సహాయ కమిషనర్ బి.ఆర్.వి.వి.ప్రసాద్ పట్నాయక్ ఆదివారం కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం ఈఓ వాకచర్ల రాధాకృష్ణ, దుశ్శాలువతో సత్కరించి అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

## కల నెరవేరింది

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



గత కొన్ని సంవత్సరాలుగా కలగా మిగిలిపోయిన సమస్య నేడు నెరవేరింది. మండలం యలమంచిలి పంచాయతీ పరిధి రాయిపాడు గ్రామానికి కొన్ని సంవత్సరాలుగా తారు రోడ్డు లేక వారి ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉండేవి. ఈ మధ్య కాలంలో తారు రోడ్డు నిర్మాణం పూర్తి కావడంతో గ్రామస్థులంతా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజుకు ఆ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కవిటి రామరాజుకు గ్రామస్థులంతా కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేగా మళ్లీ ఆశీర్వదించండి : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఎమ్మెల్యేగా మీ ఆడబిడ్డను మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి కోరారు. పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి హిరమండలంలోని అంబావల్లి పంచాయతీ లోని ప్రజలు గడపగడపకు బ్రహ్మరథం పడుతూ పూలవర్షం కురిపించారు. ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం వైఎస్సార్‌సీపీ నాయకులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి గడపగడపకు వెళ్లి మీ ఆడపడుచును రెండోసారి ఆశీర్వదించి మళ్లీ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాజకీయపార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్ర అభివృద్ధి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని నిరూపించారని శ్రీరామరాజ్య పాలన కొనసాగిస్తున్నారని, మళ్లీ సీఎం జగన్మోహన్‌రెడ్డిని చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నెరవేర్చారని ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలే ఎక్కువగా జగనన్న పాలనలో లబ్ధి పొందారని, ప్రతిపక్ష పార్టీలు గుర్తించుకోవాలని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో 175/175 అసెంబ్లీ సీట్లు వైఎస్సార్ సీపీ కైవసం చేసుకోవడం ఖాయమని తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఆమె కుమారులు రెడ్డి శ్రావణ్‌కుమార్, రెడ్డి ఓంశ్రీకృష్ణ, జెసిఎస్ మండల కన్వీనర్ ఏవీ సురేష్, వైసీపీ కన్వీనర్ మీసాల రామకృష్ణ, ఎంపీటీసీ ప్రతినిధి లుకలాపు ప్రసాద్, సర్పంచ్‌లు వి.చిరంజీవి, బూడి అప్పన్న, చక్క బాలకృష్ణ, శిమ్మ తేజ, శిమ్మ పాపయ్య, పొట్నూరు సింహాచలం, వి.బాలరాజు, అల్లు కృష్ణారావు, మీసాల రామారావు, మీసాల శంకర్, జోగి శ్రీను, సచివాలయ కన్వీనర్‌లు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



స్థానిక రత్తకన్న ఎల్‌సి గేటు వద్ద అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు కాశీబుగ్గ డిఎస్పీ నాగేశ్వరరెడ్డి చెప్పారు. 12.740 కిలోల గంజాయిని తరలిస్తుండగా ఒడిశా డెంగపడార్‌నకు చెందిన సమీరబిసాయి, కొమరాడకు చెందిన జితేందర్ ప్రధాన్, చీకటి జగమోహన్‌పూర్‌కు చెందిన కొత్తకోట చందన్ సుబుద్ధిలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. వీరి వద్ద నుంచి గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లు, ఒక కారును స్వాధీనపర్చుకున్నట్లు చెప్పారు. వీరంతా ఒడిశాలో గంజాయి కొనుగోలు చేసి ఇచ్ఛాపురంలో రైలు ఎక్కేందుకు వెళ్తుండగా అనుమానంతో తనిఖీలు చేయగా పట్టుబడినట్లు చెప్పారు. ఈ సమావేశంలో సిఐ ఇమ్మాన్యుయేల్ రాజు, టౌన్, రూరల్, కవిటి ఎస్సైలు సత్యన్నారాయణ, లక్ష్మణరావు, రాములు పాల్గొన్నారు.

## ఉచ్ఛరణ, వ్యాఖ్యానం మెరుగుపర్చుకోవాలి

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



బహిరంగ ప్రదేశాల్లో, వేదికలపైన మాట్లాడే టప్పుడు ఉచ్ఛరణ మరియు వ్యాఖ్యానం మెరుగు పర్చుకోవాలని జెసిఐ జోన్ ట్రైనర్ రాజేష్ ఉట్టి అన్నారు. స్థానిక విజె గ్రాండ్ హోటల్‌లో ఎఫెక్టివ్ పబ్లిక్ స్పీకింగ్ (సమర్ధవంతమైన బహిరంగ ప్రచారం) అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్టేజ్ భయం పోవాలంటే ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని, అప్పుడే నాయకత్వ లక్షణాలు వస్తాయని, కాబోయే నాయకులకు, ఉపాధ్యాయులకు ఇది అవసరమని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న 30మందికి సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలోజెసిఐ అధ్యక్షులు షన్ముఖరావు, జి.ఢిల్లేష్, స్వరూప్‌కుమార్, ప్రేమ్‌సాయి, వెచ్చా సంతోష్, రేవన్, గౌరీశంకర్, కాళ్ల జయదేవ్, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరికలు..

సీతంపేట,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



వైకాపా ప్రభుత్వ అసమర్ధ పాలన పై విసిగివేసారి మన్యం ప్రాంతంలోని గిరిజనులు తెదేపా పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు .ఆదివారం మండలంలోని పిజె ఈతమానుగూడ గ్రామానికి చెందిన 70వైసిపి కుటుంబాలు తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో తెదేపాలో చేరారు.వీరికి ఇన్‌చార్జ్ జయక్రిష్ణ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా జయక్రిష్ణ మాట్లాడుతు వైసిపి పాలన పై విసిగివేసారిపోయిన గిరిజన కుటుంబాలు స్వచ్ఛందంగా తెదేపా పార్టీలో చేరేందుకు ఆసక్తిచూపుతున్నారన్నారు.వైసిపి పతనం మొదలైందని,రానున్న ఎన్నికలే ఆ పార్టీకి చివరి ఎన్నికలని అన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే విజనరీ లీడర్ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని పేర్కొన్నారు.గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు.తెదేపా అధికారంలోకి వస్తేనే గిరిజన ప్రాంతాల్లో రహదారులు,మంచినీరు,విద్యుత్ వంటి కనీససౌకర్యాలతో పాటు పర్యాటక ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.వైకాపా ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం,తెదేపా సీనియర్ నాయకులు ఎన్ నాగేశ్వరరావు,పాలక ఆదినారాయణ,ఐటిడిపి కో ఆర్డినేటర్ పవన్,తెలుగు యువత అధ్యక్షులు సవరసంతోష్,క్లస్టర్ ఇంచార్జ్ ఎన్ చంద్రశేఖర్,సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా చదవాలి

సీతంపేట,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఒత్తిడికి గురికాకుండా ఉండాలని ఏపి రాష్ట్ర బాలలహక్కుల పరిరక్షణా చైర్మన్ కె అప్పారావు సూచించారు.ఆదివారం స్థానిక కేజిబివి ,గిరిజనసంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో పదవ ,ఇంటర్మీడియట్ పరీక్షలను రాసేందుకు సిద్ధం అవుతున్న విద్యార్థులతో కలిసి మాట్లాడారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆరోగ్య సూత్రాలు పాటిస్తు విద్యార్థుల అనారోగ్యానికి గురికాకుండా సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు.నిరంతరం సీసి కెమెరాల ద్వారా భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ పరిశీలనలో ఆయనతో పాటు కేజిబివి ఇంచార్జ్ రూప,ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

## జగనన్న పరిపాలనను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఒక్క రూపాయి అవినీతి లేకుండా సంక్షేమాలను అందజేస్తున్న జగనన్న పరిపాలనను ప్రజలకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి వివరించారు. మెళియాపుట్టి మండలంలోని కరజాడ పంచాయతీలో నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యేతో పాటు యువనాయకులు వారి కుమారులు రెడ్డి శ్రావణ్, రెడ్డి వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రజస్వల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సిరిపురం

పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



పాతపట్నం మండలానికి చెందిన వట్టి కన్నారావు లలిత దంపతుల కుమార్తె మేఘనశ్రీ రజస్వల మహోత్సవ కార్యక్రమానికి నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, పైల భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇండస్ ప్రతిభా పరీక్ష

పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



స్థానిక రొంపివలస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమారస్వామి, గణిత ఉపాధ్యాయులు మధుసూధన రావు, ఆంగ్లఉపాధ్యాయులు బి.వి. రమణ ఆధ్వర్యంలో 9వ తరగతి చదువుతున్న వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇండస్ ప్రతిభా పరీక్ష జరిగింది. ఈ పరీక్షలో 120 మంది విద్యార్థులు పాల్గొనగా రొంపివలస ఉన్నత పాఠశాల విద్యార్థి మనోహర్‌కు మొదటిస్థానం లభించింది. కాగా ధనుష్ (రొంపివలస), ప్రత్యూష (కొరసవాడ)లకు ద్వితీయస్థానం, జయంత్‌కుమార్ (గులుమూరు), సయ్యద్ సల్మా (పాతపట్నం)లకు తృతీయ స్థానం లభించింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడమే తమ లక్ష్యమని సంస్థ నిర్వాహకులు హేమసుందర్, రమణ, ఈశ్వరరావు తెలిపారు.

## నేడు నూతన రైల్వేష్టేషన్‌కు ప్రధాని భూమిపూజ

బొబ్బిలి:డిసెంబర్ 25ప్రభాతవార్త

నేడు భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోది చేతులు మీదుగా కొత్త రైల్వేష్టేషన్‌కు భూమిపూజ జరుగునుంది.దేశంలో అమృత్ భారత్ స్కీమ్‌ద్వారా దేశంలో రైల్వేష్టేన్లు ఆధునీకరణ లోభాగంగా 554రైల్వేష్టేషన్లు, 1500వంద రైల్వే అండర్ బ్రిడ్జీలు, ఫైవంతెనలను ప్రారంభిస్తారు.ఈవిషయం డిఆర్ఎం ఆర్ఎస్‌వి తెలియ జేసారు.



# శ్రీకాకుళం వార్త

## రానున్న రోజుల్లో పారిశ్రామికవాడగా టెక్కలి

### మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



రానున్న రోజుల్లో టెక్కలి ప్రాంతం పారిశ్రామికంగా మారి మెగా సిటీగా మారబోతుందని మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి అన్నారు. టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో కలిసిన విలేకరుల సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడారు. ఉత్తరాంధ్ర జిల్లాలో విశాఖపట్నంను తలదన్నే విధంగా శ్రీకాకుళం జిల్లా మారనుందన్నారు. మూలపేట పోర్టుకు సంబంధించిన దాదాపు 50వేల కోట్లతో అనుబంధ పరిశ్రమలు ఈ ప్రాంతంలో రానున్నాయని వెంకటరెడ్డి చెప్పారు. మరో పదేళ్లలో ఈ ప్రాంతం నుంచి వలసలు పోకుండా ఇక్కడకు వలస వచ్చే విధంగా తయారు కాబోతుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ప్రజారంజక పాలన అందిస్తున్నారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా అందరినీ సమాన దృష్టితో చూస్తున్నారు. మళ్లీ సీఎంగా మనకు రావడానికి మీడియా మిత్రులు సహకారం కూడా కావాలని ఆయన కోరారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో గత 40 ఏళ్లుగా ఒకే కుటుంబం పాలన జరుగుతుంది కాని ఈ ప్రాంతం అప్పటికి ఇప్పటికీ ఎటువంటి మార్పు రాలేదు. కాని సిఎం జగన్మోహన్‌రెడ్డి టెక్కలి అభివృద్ధికే కాకుండా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి కంకణం కట్టుకుని పని చేస్తున్నారు. అలాగే టెక్కలి నియోజకవర్గంలో ఎన్నో అవంతరాలు వచ్చినప్పటికి దువ్వాడపై పూర్తి విశ్వాసంతో నిలబెట్టారు. ఈయన గెలుపు కోసం మీడియా మిత్రులు చాలా మంది పలు సమస్యలు దువ్వాడ శ్రీనివాస్ దృష్టిలో పెట్టారు. వాటిని పరిష్కరించేందుకు ఆయన కూడా దృష్టి పెడతారని హామీ ఇస్తున్నట్లు వెంకటరెడ్డి పేర్కొన్నారు. గడచిన ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో తాను ఓడిపోవడం జరిగింది. నాలో ఎటువంటి లోపాలు ఉన్నా తన దృష్టికి తేవాలని దువ్వాడ ఈ సందర్భంగా మీడియా మిత్రులను కోరారు. అదే విధంగా ముక్కుసూటిగా మాట్లాడే నాకు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. అయినా ఉన్నది ఉన్నట్లు మాట్లాడడం నా సహజ స్వభావం అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తులసీరావు, పాత్రికేయులు పాల్గొన్నారు.

## తులసిబాబుకు టిక్కెట్ ఇస్తే హ్యాట్రిక్ సాధిస్తాం

### రెడ్డి శాంతికి మద్ధతు ఇవ్వబోమని తేల్చి చెప్పిన వైరి వర్గం సుబ్బారెడ్డికి స్పష్టం చేసిన నేతలు, కార్యకర్తలు భారీ ర్యాలీగా వెళ్లిన పాతపట్నం వైసీపీ కేడర్

పాతపట్నం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డికి పాతపట్నం నియోజకవర్గ వైసీపీ నేతలు, కార్యకర్తలు విశాఖలో ఆయనను కలిసారు. తమపై కేసులు పెట్టి రెడ్డి శాంతి కేడర్‌కు అన్యాయం చేశారని వెల్లడించారు. సొంత కుమారుడిని హిరమండలం జెడ్పీటీసీగా గెలిపించుకోలేని సిటింగ్ ఎమ్మెల్యే ఇప్పటి వరకు పార్టీని సమన్వయం చేయలేకపోయారని వాపోయారు. ప్రజలను కార్యకర్తలను పట్టించుకోపోవడం వల్ల నియోజకవర్గంలో 32 గ్రామాల్లో ఎమ్మెల్యేని అడ్డుకున్నారనే విషయాన్ని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తి మళ్లీ పోటీ చేస్తే వైసీపీకి వెన్నుపోటు పొడిచిన మాజీ ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి కలమట వెంకటరమణ విజయం సునాయాసం అవుతుందని హెచ్చరించారు. అందుకే సిటింగ్ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి తాము మద్ధతు ఇవ్వబోమని తేల్చి చెప్పారు. గడచిన నాలుగున్నర ఏళ్లుగా ప్రజా వ్యతిరేకత కలిగిన రెడ్డి శాంతికి వ్యతిరేకంగా ప్రతి పంచాయతీ నుంచి కేడర్ విభేదిస్తున్న విషయంపై వినతిపత్రం సమర్పించారు. స్థానిక అభ్యర్థిని రంగంలోకి దింపితే భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించే అవకాశం ఉందని తేల్చి చెప్పారు. తొలుత సుబ్బారెడ్డి ఎన్ఆర్ఐ, మాజీ జెడ్పీటీసీ బుయ్యాల చిట్టిబాబు గతంలో శాసన సభ్యులుగా పోటీ చేసిన కామాక్షి ప్రసాద్ బ్రహ్మ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లోహితాక్షుడు, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు తాతబాబుతో సుబ్బారెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ జిల్లా కోశాధికారి లోతుగెడ్డ తులసివరప్రసాదరావుతో వైవి సుబ్బారెడ్డి ప్రత్యేకంగా చర్చించారు. ఐదు మండలాల నుంచి పెద్దఎత్తున వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలకు సుబ్బారెడ్డి సముదాయించారు. ముఖ్యమంత్రి దృష్టికి పాతపట్నం అంశం తీసుకు వెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని సుబ్బారెడ్డి హామీ ఇవ్వడంతో అంతా జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ వెనుదిరిగారు. పాతపట్నం, కొత్తూరు, ఎల్.ఎన్.పేట, హిరమండలం, మెళియాపుట్టి మండలాలకు చెందిన జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలతో పాటు పాడి అప్పారావు, మెండ సుదర్శనరావు, బమ్మిడి జగన్నాథం, ఎంపీపీ సావిత్రి రమేష్, జెడ్పీటీసీ లింగాల ఉషారాణి, రాష్ట్ర వెలమ సంఘం డైరెక్టర్ గంగు వాసుదేవరావు, సిహెచ్‌సి డైరెక్టర్ కనకాల కర్రెన్న, పోలా నరేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో పాటు సీనియర్ నేతలు, కార్యకర్తలు సుబ్బారెడ్డిను కలిసిన వారిలో ఉన్నారు. తామంతా తులసిబాబుకు మద్ధతు ఇస్తున్నట్లు ప్రకటించారు.

## బిసీలకు ఎక్కడ చంద్రబాబు న్యాయం చేసారు

బొబ్బిలి:పిబ్రవరి 25ప్రభాతవార్తా



జయహోబిసీలు అన్న చంద్రబాబు సీట్లు పంపిణీలు లో ఎక్కడన్యాయం చేసారని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు.ఆదివారం స్థానిక క్యాంపుకార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లా డుతూ తెలుగుదేశం జనసేన కూటమి మొదటిలిస్టు హడావిడిగా ప్రకటించారే కాని సరైన యజండాలేదని అన్నారు. తెలుగుదేశం జనసేన పార్టీలు అబ్యర్థులను ప్రకటించగానే రాష్ట్ర రాజకీయాలో వాతావరణ వేడిక్కిందని అన్నారు.జనసేన పార్టీనాయకులలో నిరసన సెగలు మొదలైయ్యాయని అన్నారు. గజపతినగరం నియోజకవర్గం నుంచి ఇరు పార్టీనాయకులలో నిరసన సెగలు మొదలయ్యాయని అన్నారు.సీనియర్లను పక్కన పెట్టడం చంద్రబాబుకు అలవాటే చంద్రబాబునుంచి పార్టీను తీసుకొన్నతరువాత ఏదోఒక పార్టీతో పొత్తుపెట్టుకొవడం అలవాటుగా ఉందని అన్నారు.రాష్ట్రంలో జరుగు తున్న పరినామాలు ప్రజలు పరిశీలిస్తున్నారని అన్నారు.ఎంపిటిసి సబ్బాన రామారావు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

### ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆముదాలవలస (సరుబుజ్జిలి), ఫిబ్రవరి 25 ప్రభాతవార్త



అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని నిరుపేదల గౌరవాన్ని పెంచేలా జగన్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆదివారం సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం పంచాయతీ పరిధిలో గల సీతారామ కాలనీ అలమాజీపేట ఫకీరు సాహెబ్‌పేట గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల లబ్ధి ఏ మేరకు చేకూరుతుందో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి ఆలోచన, ఆశయానికి ప్రతిరూపంగా ఉన్న గడపగడపకు మన ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశాన్ని ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంపీపీ కెవిజి సత్యన్నారాయణ, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు బెవర మల్లేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, జిల్లా బిసి సెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ, స్థానిక నాయకులు గున్ను నరసింహమూర్తి, ఉపసర్పంచ్ పైడి నరసింహప్పారావు, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (5) & (6) నిబంధనల అనుసరించి జారీ చేయుచున్నది.

26-2pg10.qxd:26-2pg10.qxd 1/1/02 5:46 AM Page 1




వస్త్ర మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

Bharat tex 2024
Global Textile Expo
New Delhi | Feb 26-29

TEXTILES
FASHION
SUSTAINABILITY



భారత్‌దేశంలోని ప్రపంచస్థాయి అతి పెద్దదైన
మహా వస్త్ర పరిశ్రమ వేడుక

శుభ ప్రారంభోత్సవం

## భారత్ టెక్స్ 2024

## శ్రీ నరేంద్ర మోదీ గారిచే
గౌ॥ భారత ప్రధాని

26వ ఫిబ్రవరి, 2024 ఉ॥ 10: 30 గం॥

భారత్ మండపం, న్యూఢిల్లీ

**10,000+** జౌళి పరిశ్రమ ఉత్పత్తులు

**3,000+** విదేశీ కొనుగోలుదారులు

**50+** సభా సమావేశాలు & చర్చా వేదికలు

**3,500+** బ్రాండ్‌ల ప్రదర్శనల

భారత ప్రధాని దార్శనిక నాయకత్వంలో
పరివర్తనా పరిణామాలకు కొత్తచొరవలు

- PM మిత్రా పార్క్ పథకం క్రింద మౌళిక సదుపాయాల పటిష్టతతో రూ. 70,000 కోట్ల పెటుబడి ఆకర్షించి 20 లక్షల అదనపు ఉద్యోగాల కల్పన
- సమర్ధ పథకం క్రింద 87% మహిళా లబ్ధిదారులకు నైపుణ్యాభివృద్ధి మరియు ఉద్యోగ అవకాశాలు
- జాతీయ సాంకేతిక జౌళి పరిశ్రమ మిషన్- భారత దేశంలో వస్త్రపరిశ్రమ సాంకేతిక పటిష్టతకు రూ. 1,480 కోట్ల అంచనా వ్యయం
- నేతపనివారికి మరియు వృత్తి కళాకారులకు 65 లక్షల ఆధార్ ఆధారిత గుర్తింపు కార్డులు
- రాష్ట్ర మరియు కేంద్ర పన్నులు & లెవీలు రిబేటును (RoSCTL) మార్చి 2026 వరకు పొడిగింపు
- 2.5 లక్షల కొత్త ఉద్యోగాల కల్పనకు రూ. 25,000 కోట్లు పెట్టుబడి ఆకర్షించి M&MF మరియు టెక్నికల్ టెక్స్టైల్స్ పురోగతికి ఉత్పత్తి సంధాన ప్రోత్సాహక పథకం (PLI)

DD న్యూస్ పై ప్రత్యక్ష ప్రసారం

జౌళి ఉత్పత్తుల ఎగుమతి పురోభివృద్ధి మండలి యొక్క సమాఖ్య (EPCs)

ఉచిత రిజిస్ట్రేషన్ కొరకు
QR స్కాన్ చేయండి

cbc 05125/15/0029/2324


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.